fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 16 | Issue 5 | మే 2026

# దేశాన్ని ప్రేమించడానికి పిలుపు

అది నీ దేవుడైన
యెహోవా లక్ష్యపెట్టు
దేశము. నీ దేవుడైన
యెహోవా కన్నులు
సంవత్సరాది
మొదలుకొని
సంవత్సరాంతము
వరకు ఎల్లప్పుడు
దానిమీద ఉండును.
ద్వితీ 11:12





# పత్రము పంక్తి

## మనం నిజంగా మన దేశాన్ని ప్రేమిస్తున్నామా?

తరచుగా మనం, "ఐ లవ్ ఇండియా" అని అంటూ ఉంటాం. కానీ ఎప్పుడైనా మన భారత క్రికెట్ టీం ఒక ఆటను ఓడిపోతే అప్పుడు అభిమానులు- చెప్పులను, రాళ్ళను విసురుతూ, ఆస్తిను ధ్వంసం చేస్తారు. ఇది అంతా ప్రేమ పేరుతోనే జరుగుతూ ఉంటుంది. నిజమైన ప్రేమ అంటే ఇదేనా?

ఒకసారి విలియం కేరి గారి జీవితాన్ని గమనిద్దాం- ఆయన భారతదేశాన్ని దోచుకునే ప్రదేశంగా చూడక, పరలోక తండ్రి యొక్క దేశంగా భావించి దాన్ని ప్రేమించారు, దాని రూపాంతరీకరణకై ఎంతో కృషి చేశారు. ఆయన విద్యావ్యవస్థ పై పెట్టుబడి పెట్టారు - వృక్షశాస్త్ర అభివృద్ధికి తోడ్పాటు అందించారు- సాంఘిక దురాచారమైన 'సతీ' ని తీవ్రంగా వ్యతిరేకించారు- సామాజిక దిద్దుబాటుకై విశేష కృషి చేశారు - భారతదేశంపై ఎంతో ఆచరణీయ ప్రేమను వ్యక్తపరిచారు.

దేవుడు, దేశాన్ని లక్ష్యపెడతారని, ఆయన కన్నులు దాని మీద ఉంటాయని ద్వితీ 11:12 మనకు గుర్తుచేస్తుంది. దేశాన్ని ప్రేమించడమంటే, దేవుడు దాన్ని లక్ష్యపెట్టినట్లు - అనగా దానిపై శ్రద్ధను, నిబద్ధతను కలిగి ఉండి దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడం.

నిజమైన ప్రేమను కలిగి ఉండటమంటే, కేవలం చర్చించడమో లేక విమర్శించడమో కాదు. మన దేశ రక్షణ కోసం సమయాన్ని వెచ్చించాలి, త్యాగాలు చేయాలి, వేడుకోవాలి. మన దేశ రక్షణ కై రూపొందించే ప్రణాళికలలో వాదోపవాదాలు చేయటం కంటే, పడిపోయిన తన దేశాన్ని చూసిన నెహెమ్యా మాదిరిగా- దేశం కోసం ఉపవసించాలి, ఏడ్వాలి, ప్రార్థించాలి (నెహెమ్యా 1:3-4). ఇదే నేపథ్యంలో జాన్ పైపర్ గారు- "ఈ ప్రపంచానికి సువార్త అందించి దాన్ని మార్చే పని మోకాళ్ళ పై నుండి ప్రారంభమౌతుంది" అని అన్నారు.

అలా చేసే ప్రార్థన క్రియారూపకతలోకి మనల్ని తప్పక నడిపించాలి. 1 యోహాను 3:18- మన ప్రేమ, కేవలం మాటలతోకాక క్రియలలో కనపడాలని తెలియజేస్తుంది. దేవుడైతే ఈ ప్రపంచం కొరకు తన కుమారుని పంపడం ద్వారా తన ప్రేమను బయల్పరిచారు.

మనం గనుక నిజంగా మన భారతదేశాన్ని ప్రేమిస్తున్నట్లైతే, మనం ఈ ప్రజల కోసం సమయాన్ని వెచ్చిస్తాం - వారి రూపాంతరత, క్షేమాల కొరకు పాటుపడతాం. నెహెమ్యా వలె మనం కూడా ప్రార్థన నుండి క్రియల్లోకి తప్పక వెళ్లాలి. ప్రజల అవసరాలను అర్థం చేసుకోవాలి, ప్రజలను ఐక్యపరచాలి, మార్పుకు శ్రీకారం చుట్టాలి.

నేడు సైతం, తమ దేశం కోసం త్యాగభరిత ప్రేమను ప్రదర్శించే అనేకులను మనం చూడగలం- దేశ అవసరాల కోసం తమ బంగారాన్నంతా ఇచ్చివేసిన స్త్రీలున్నారు, దేశ భద్రత కోసం తమ పిల్లల్ని సైన్యానికి ఇచ్చే కుటుంబాలున్నాయి, దేశం కోసం తమ జీవితాలను అర్పించే వ్యక్తులున్నారు. దేశ భౌతిక భద్రత కోసం ఇంతగా త్యాగం చేసే వారు ఉంటుండగా, దేవుని బిడ్డల మైన మనం మన దేశ ప్రజల ఆత్మీయ భద్రత - రక్షణ కోసం ఇంకెంత చేయవలసి ఉంది?

మిషను ఫీల్డ్‌లలో ముందు వరుసలో ఉండి పరిచర్య చేస్తున్న పరిచారకులు, మొబిలైజేషన్ మరియు కేంద్ర కార్యాలయ సిబ్బంది- తమ సౌఖ్యాలను, విద్యాభివృద్ధితో సాధించగల గొప్ప ఉద్యోగాలను, కుటుంబాలకు దగ్గరగా ఉండే అవకాశాల ను త్యాగం చేసి తమ ప్రేమను బయలుపరుస్తున్నారు. అలాగే, వీరు నశించిపోతున్న ఆత్మల కోసం దేవుని సేవిస్తూ అనేక వ్యతిరేకతలు, అనారోగ్యాలు, భయాలు, కనీస సౌకర్యాలను వీడి తమ ప్రేమను బయలుపరుస్తున్నారు. మరికొంతమంది అవిశ్రాంతికరంగా మందిరాలు, ప్రాంతాలను సందర్శిస్తూ పరిచర్య కొరకు ప్రార్థన సహాయ సహకారాలను ప్రేరేపిస్తున్నారు.

ఇప్పుడు కూడా ఒక ప్రశ్న ఇంకా నిలిచే ఉంది: నీవు నిజంగా భారతదేశాన్ని ప్రేమిస్తున్నావా? ఒకవేళ ప్రేమిస్తున్నట్లయితే, దేశం కోసం నీవు చివరిగా చేసిన పని ఏమిటి? కేవలం ప్రేమిస్తున్నాను అని చెప్పవద్దు- భారతదేశ ప్రజల రక్షణ, పునరుద్ధరణ మరి యు భరతజాతి విమోచన కొరకు - 'ఐ లవ్ ఇండియా' అనే మాటకు కట్టుబడి జీవించు!

- **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

నా పేరు పెట్టబడిన నా జనులు
తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి
నన్ను వెదకి తమ చెడుమార్గముల
ను విడిచినయెడల, ఆకాశము నుండి
నేను వారి ప్రార్థనను విని, వారి
పాపమును క్షమించి, వారి దేశమును
స్వస్థపరచుదును. 2 దిన 7:14

నిజమైన దేశభక్తి, దేశ ప్రజలందరూ
ప్రతీ ప్రదేశంలో మానవాళి కొరకైన
దేవుని ప్రేమను స్పష్టంగా, చాలినంతగా
చూసేలా చేస్తుంది.
– క్రిస్టియన్ రే స్టాంటన్

యెహోవా తమకు దేవుడుగా గల జనులు
ధన్యులు. ఆయన తనకు స్వాస్థ్యముగా
ఏర్పరచుకొను జనులు ధన్యులు.
కీర్తన ౩౩:12

ఈ దేశ ప్రజల హృదయాలను శాంతి
సమాధానాలతో నింపుము దేవా! తద్వారా
నీ మంచితనం, సువార్తలను ఇతరులకు
పంచే నిదర్శనా సొత్తుగా వారుందురు
గాక! –టి కె చాపిన్

# FRIENDS FOCUS

## Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

## Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**Vijay Prasanna Isaac**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

*Layout and Preparation:*
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



ప్రియ ప్రార్థనా భాగస్వాములారా,

"అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలు కొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దాని మీద ఉండును" (ద్వితీ 11:12)

ఈ వచనం దేవుని హృదయ వాకిటిగా ఉంటోంది. దేవుడు, ఈ దేశం పట్ల మాత్రమే కాక ఆ దేశ ప్రజల పట్ల సైతం తననుతాను వశం చేసుకున్నాడు. ఇది లోతైన వేదాంతసహిత విషయమైనప్పటికీ, గంభీర ఆచరణీయ అంశం కూడా. ఇది దేవుని- దైవిక జాగరూకతను, వాగ్దాన భద్రతను, మానవాళి పట్ల దేవునికున్న బాధ్యతనూ తెలియజేస్తుంది.

## 1) వాగ్దానమిచ్చిన దేవుని వ్యక్తిగత శ్రద్ధ

"నీ దేవుడైన యెహోవా" అనే పదం ఎక్కడో దూరాన ఉండి చూసే దేవుడి గురించి కాక, నిబంధనను నెరవేర్చే దేవుని గురించీ, దేశమూ, దాని ప్రజల క్షేమం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకునే దేవుని గురించీ మనకు తెలియజేస్తుంది. మరియు ఆయన తీసుకునే జాగ్రత్త అప్పుడప్పుడు మాత్రమే ఉండేది కాదనీ, అది ఉద్దేశ్యపూర్వకమైనది మరియు సంబంధసహితమైనదని కూడా వివరిస్తుంది.

వాగ్దాన దేశంలో ప్రవేశించబోతున్న ఇశ్రాయేలీయులకు ఇవ్వబడిన నేపథ్యంలోనిదీ లేఖన భాగం. ఐగుప్తీయులైతే- వ్యవసాయం, వర్షం, మానవ వ్యవస్థ వంటి వాటిపై ఆధారపడే ప్రజలు; మరి ఇక ఇశ్రాయేలీయులైతే దేవుని పోషణ, పరలోక వర్షం, ఆయన హస్తంచే ఆజ్ఞాపించబడే వాతావరణాల కోసమై ఆయనపై ఆధారపడవలసి ఉంది. ఇది మనకు ఒక గొప్ప సత్యాన్ని బోధిస్తుంది. ఏ దేశమూ మానవ ప్రయత్నాల కారణంగా ఫలించదు, అది దేవుని అనుగ్రహం వలన మాత్రమే ఫలభరితమౌవుతుంది.

మనమున్న నేపథ్యంలో, మన దేశం విధివిధానాల వలన మాత్రం ముందుకు నడవడం లేదు. అది మనం చూడలేని దేవుని అనుగ్రహం, కృప వలన మాత్రమే ముందుకు నడుస్తూ ఉంది. దేశాన్ని ప్రేమించడమంటే ఈ ఆధారసహితతను గుర్తించి, ఆయన నిరంతర కృపకై వేడుకోవడమే.

## 2) ఎడతెగక నిలిచి ఉండే దేవుని దృష్టి.

"యెహోవా కన్నులు.. ఎల్లప్పుడూ దాని మీద ఉండును" అంటే- వాతావరణ, స్థితిగతులు, పరిస్థితులను బట్టి లేక ప్రశాంతంగా ఉన్న సమయంలో రెప్పవాల్చే, దృష్టిమరల్చే దేవుడు కాదీయన. దేవుని దృష్టి అంటే- నిరంతరం, ప్రతీ క్షణం జాగరుకతతో, దృష్టి మరల్చని తదేకస్థితి అని మనం అర్థం చేసుకోవాలి. ఈ దేశంపై ఆయన కన్నులు ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయి అని తెలియజేస్తూ, "యెహోవా కన్నులు ప్రతి స్థలముమీద నుండును" (సామెతలు 15:3) అనే వాక్యాలను మనకు గుర్తుకు తెస్తాయి. ఈ దైవిక జాగరుకుత- లోతైన భయభక్తులతో కూడిన జవాబుదారీతనాన్నీ తీసుకువస్తుంది. ప్రశాంతత ఎందుకంటే- ఆయన దృష్టికి రాని ఏ అన్యాయం- ఏ వ్యవస్థా లేదు, ఏ హింసా నిశ్శబ్దంగా కప్పిపెట్టబడదు, ఏ రోదన-వేదనా ఆయన చెవిన పడకుండా ఉండదు. జవాబుదారీతనమంటే- దేవుని దృష్టిలో ఉండే దేశం ఆయనకు జవాబుదారీతనాన్ని కలిగి ఉంటుంది. ఎలాగంటే, రాజులైనప్పటికీ సామాన్య ప్రజలైనప్పటికీ తాము చేసిన క్రియలకు మూల్యాన్ని చెల్లించుకున్న

సంఘటనలెన్నింటినో మనం లేఖనాల్లో చూడగలం. సత్యం, నీతి-న్యాయాలతో తీర్పు తీర్చే దేవుని ముందు-నాయకత్వం తీసుకున్న ప్రతీ నిర్ణయం, ప్రతీ న్యాయం-అన్యాయం, సమాజంలోని ప్రతీ నైతిక-అనైతిక పరిస్థితులూ ఆయనముందు బయటపడవల్సిందే. ఇటువంటి వెలిగింపు, దేవుడు తానే ఈ దేశాన్ని దృష్టిస్తున్నాడు అనే పరిశుద్ధమైన మేల్కొల్పులో జీవించడానికి మనకు సహాయం చేస్తుంది. అయితే ఈ స్పృహ- మనలను ఆస్థిరులను చేయక, ఆయన మిషన్‌లో మనం ప్రేరేపిత, ప్రేషిత పాత్రలను కలిగియుండుటకు సహకరించేదిగా ఉండాలి. దేవుడు దృష్టిస్తూ ఉండగా, ఆయన ప్రజలు పంపబడుతూ ఉండగా అన్యాయ ప్రదేశాలలో- మనం మూర్తీభవించిన న్యాయంగా ఉండాలి. శ్రమల్లో ఉన్నవారికి- ఆదరణను మోసుకు వెళ్ళాలి. నిరంతరం మారిపోయే విలువలతో నిండిన ఈ ప్రపంచానికి మనం సత్యసాక్షులమై నిలబడాలి. ఆయన దృష్టి- మనకు ఆజ్ఞగా మారి, ఆయన విమోచనా ఉద్దేశాల్లో పాల్గొనే పిలుపుగా మారి, విశ్వసనీయతతో, దేశమంతా సత్యమార్గంలోకి వెళ్తూ ఆయన్ను మహిమపరిచేందుకు సహాయకరంగా ఉండాలి.

## 3) ఆది నుండి అంతం వరకు చాలిన దేవుడు

"సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు". ఈ పదం, అన్ని కాలాలకు చాలిన విశ్వాస్యతగల దేవుడని ఆయనను గురించి నొక్కి వక్కాణిస్తుంది. ఆయన ప్రతీ తరుణంలోనూ, అంటే- రాజకీయ అధికార బదాయింపులలో, ఆర్థిక వృద్ధిమాంద్యాలలో, సామాజిక అనిశ్చితి మరియు శాంతికరమైన సమయాలలో కూడా తన దృష్టి సారిస్తూనే ఉంటారు.

దేశానికి సంబంధించిన కొన్ని "ప్రారంభ" సమయాలు ఉంటాయి- క్రొత్త ప్రభుత్వాలు ఏర్పడటం, క్రొత్త విధానాలు, సరికొత్త ఆశలు వంటివి. అలాగే "అంతాలు" కూడా ఉంటాయి- ప్రభుత్వాలు పడిపోవడం, అనిశ్చితి లేక పతనావస్థ వంటివి. దేవుని దృష్టైతే నిరంతరం, ప్రతీ తరుణంలోనూ నిలిచి ఉంటుంది.

ఈ సత్యం, సంతోషానందాల తరుణాల్లోనే కాక, బాధాకర పరిస్థితుల్లో కూడా దేవునిపై నమ్మకం ఉంచాలనే సత్యాన్ని మనకు తెలియజేస్తుంది. ఈ సత్యం, మన దేశ గాథలోని ఏ అధ్యాయమూ ఆయన సార్వభౌమాధికార జాగరుకత నుండి బయటలేదనే విషయాన్ని మనకు నిశ్చయంగా తెలియజేస్తుంది.

## 4) ఆత్మీయ బాధ్యతకై పిలుపు

దేవుడే దేశంపై ఇంతటి సునిశిత దృష్టిని కలిగి ఉన్నప్పుడు, ఆయన బిడ్డలమైన మనమూ, ఆ దైవిక జాగరుకత, ఉద్దేశ్యపూర్వక మానవీయ ప్రతిస్పందన నుండి వేరుపడే సాహసం చేయకూడదు. కనురెప్ప వెయ్యని దేవుని దృష్టి కింద జీవించే మనం, ఏవిధంగానైతే ఇస్సాఖారు కుమారులు సమయోచిత జ్ఞానంతో ఇశ్రాయేలీయులకు చేయదగిన వాటిని చేశారో, మనం కూడా రాజకీయ పరిశీలనలను మించిన ఆత్మీయ భారాన్ని కలిగి ఉండాలి. ఈ భారం కేవలం చర్చలతోనే ముగియక, ఖాళీలలో నిలబడుతూ, దేవుని కృపకై, ఆయన నీతిన్యాయాలకై, ఆయన ద్వారా నూతనీకరించబడిన దేశంగా మన దేశం మారుటకై మనం వేడుకోవాలి. తద్వారా- మన వ్యక్తిగత, సంఘ జీవితాలలో దేవుని గుణలక్షణాలు ప్రతిబింబించబడతాయి. ఆయన నీతి- న్యాయాలు, దయాళుత్వం, సత్యాలు మన జీవితంలోని ప్రతీ కోణంలోనూ బయల్పడతాయి. తద్వారా మనమాయన రాజ్యానికి సజీవ సాక్షులమవుతాం. ఆవిధంగా ద్వితీ 11:12, మనల్ని నిశ్చేష్ట పౌరుల (ఊరక చూస్తూ ఉండే పౌరులు) స్థాయి నుండి వాగ్దాన బాధ్యతతో కూడిన దేశ వాసులుగా చేస్తూ, ఈ దేశ ఆత్మీయ గృహానికి గృహనిర్వాహకుల్ని చేస్తుంది. ఈ పిలుపు మనకు గంభీరమైన మిషన్ చోదక శక్తిని ఇస్తుంది: ఎలాగంటే, మనం దేవుని ప్రతినిధులుగా – లోటుపాట్లతో ఉన్న సమాజంలోనికి పంపబడ్డాం. ఆయన విమోచనా క్రియలో పాల్గొనడానికీ, దైవిక విలువలతో సంస్కృతీ సాంప్రదాయాలపై ప్రభావాన్ని చూపటానికీ, రూపాంతరీకరణ చేసే ఆయన కృపకు సాక్షులుగా నిలవడానికీ విశ్వాసంతో కూడిన విధేయతను, నమ్మికను బయల్పరచడానికీ తద్వారా ఈ దేశాన్ని నూతనీకరించడానికీ మనం పిలవబడ్డాం.

## 5) దైవ హృదయంతో దేశాన్ని ప్రేమిద్దాం.

చిట్టచివరిగా ద్వితీ 11:12, దేవుడు దేశాన్ని ప్రేమించినట్లుగానే మనం కూడా- లోతైన జాగరూకతతో, వాగ్దానసహిత విశ్వాస్యతతో, సడలని నిరీక్షణతో దేశాన్ని ప్రేమించుటకై ఆహ్వానించబడుతున్నాం అని మనకు బోధిస్తుంది. దేశంతో దేవునికున్నది వ్యవహార లావాదేవీలతో కూడిన సంబంధం కాదు, అది సంబంధబాంధవ్యాలతో కూడిన బంధం. దేశం తప్పు చేసినప్పుడు లేక తనతో బంధాన్ని కోల్పోయి దూరంగా వెళ్ళిపోతున్నప్పుడు సైతం ఆయన తన జాగరుకుతను వెనక్కి తీసుకోరు. ఆయన కళ్ళు, ఆయన దృష్టి స్థిరంగా దానిపైనే నిలిచి ఉంటుంది. ఆయన ఓర్పుతో, విమోచనా ప్రణాళికతో నిలిచి ఉండే ప్రేమతో దాన్ని దృష్టిస్తూ, దాన్ని విమోచిస్తారు. మన స్వీయ పిలుపుకు కూడా ఇదే విధమైన దైవిక బంధం ఉంటుంది. అన్యాయం, అనైతికల ఉక్కుపాదం కింద దేశం ఉన్నప్పటికీ, మనం ఎడతెగని విశ్వాస్యతతో దేశం కోసం గోజాడాలి, ఒకవేళ సమాధానం రావడానికి ఎంతో కాలం పట్టినా, నీతి కోసం ఎంతో శ్రమ పడాల్సి వచ్చినా- అందుకై ఎన్నో త్యాగాలు, వ్యక్తిగత మూల్యాల్ని చెల్లించుకోవలసి వచ్చినా, మనం ఆ పిలుపుకు లోబడి ఉండుటకే పిలువబడ్డాం.

ఇలాంటి ప్రేమ, నిశ్చేష్టతో భరించే ప్రేమ కాదు, అది స్పష్టమైన చోదక శక్తితో ముందుకు కొనసాగే మిషన్ ప్రేమ. ఇప్పటికే దేవుడు పనిచేస్తున్న మిషన్‌లో మనం ఉద్దేశపూర్వకంగా చేరటమే దేశంపై ఉన్న ప్రేమ అంటే. ఇది పతాక శీర్షికలకు, విధివిధానాలకు ఆత్మీయ సత్యాలకు, దూరంగా ఉన్న దేశాన్ని చూస్తూ దైవరాజ్య ప్రతినిధిల ుగా అవసరమైన ప్రతీ కోణంలో ప్రతిస్పందించేలా చేస్తుంది. అంటే, మారుమూల సమాజాలపై దయతో, అణచి వేయబడుతున్న వారి పక్కన నిలబడుతూ, విభజనతో కృంగిపోతున్న వారిని ఉద్ధరిస్తూ, దైవ వాక్యం క్రియలతో సువార్త పరిచర్య చేస్తూ, వారి ముందు దేవుని సాక్షులుగా నిలబడటం. దేశాన్ని ప్రేమించడమంటే: ఆయనచే రక్షించబడిన వ్యక్తులు, పరిశీలకులుగాకాక క్రియాపూర్వక చారిత్రాత్మక మిషన్‌లో సాధనాలుగా దేవునితో భాగస్వాములవ్వడం. అంతేకాదు, ఆయన హృదయాన్ని దేశ వాసులు యొద్దకు తీసుకువెళ్ళడం, ప్రజల పట్ల ఆయనకున్న భారాన్ని అనుభవించటం మరియు ఆయన నడిపింపుకు విధేయత చూపుతూ ముందుకు నడవడం, విశ్వాససహిత సాక్షాన్ని మరియు త్యాగసహిత సేవను నమ్ముతూ, స్వస్థతలు నిరీక్షణను పునరుద్ధరణలను చేస్తున్న దేవునితో కలిసి ఆయన మిషన్‌లో పాల్గొనడం.

ఈ గంభీరమైన ప్రకటన, దేశమెన్నడు ఆయన ప్రభావ పరిధి నుండి బయటకు వెళ్లలేదని మనకు గుర్తు చేస్తుంది. ఆయన దృష్టి- స్థిరమైనది, జాగరుకత, దయతో నిండినది. దేశం పైన మనకున్న ప్రేమా పిలుపును ఈ వర్తమానం ద్వారా ప్రతిబింబించుకుంటూ ఉండగా, దేవుని హృదయ సరళరేఖ పైకి మనల్ని మనం తీసుకొచ్చుకుందాం. మరి ముఖ్యంగా, మన దేశం అనిశ్చితి, అణచివేత, భారాలతో ఉన్నప్పుడు ఈ విషయాన్ని మనం మరింతగా తరచి చూసుకోవాల్సి ఉంది.

## కూడలిలో నిలచియున్న భరతజాతి

ప్రస్తుత నేపథ్యంలో భారతదేశం ఒక ప్రాముఖ్యమైన కూడలిలో నిలచి ఉంది. రానున్న రోజుల్లో నిర్వహించబడుతున్న ఎన్నికలు, కేవలం రాజకీయ సాధక బాధకాలు కాదు; అవి దేశాన్ని నైతిక, సామాజిక పథంలో రూపించబోతున్న తరుణాలు. దేశాన్ని ప్రేమించే వారు, నిశ్చేష్టతో నిలబడే తరణం కాదిది. వారు లోతైన ఆత్మీయ ప్రయాసలు కలిగి ఉండవలసిన తరుణమిది. దేశాన్ని ప్రేమించేవారు, ఈ తరుణంలో ప్రార్థిస్తూ, నీతిన్యాయాలతో నిండిన నాయకత్వం, ఐక్యతను నింపుతూ, దేశ ప్రజల పట్ల నికార్సైన జాగ్రత్త కలిగి ఉండటానికై ప్రార్థన, తగిన చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పాలన- అధికారాన్ని బట్టి కాక నీతి న్యాయాలు, జవాబుదారీతనాన్ని బట్టి జరగాలి. ఏ దేశ నాయకత్వమైతే సత్యంతో సేవ చేస్తుందో, అప్పుడు ఆ దేశం ఫలభరితమవుతుంది.

నీతి-న్యాయం, కృపా ప్రేమకై వేడుకుందాం.

దేశాన్ని ప్రేమించుటకై మనం పిలవబడిన వారమైతే, మనం- నీతి న్యాయ, కృప,ప్రేమలు దేశ పొడుగు

వెడల్పులంతా విస్తరించాలని ఆకాంక్షించాలి. ఇవేవో, సంక్షేపమైన విధివిధానాలు కావు. ఇవి ఆరోగ్యకరమైన సమాజానికి అవసరమైన పునాదులు. వీటితోనే నీతి న్యాయాలు నిలబడి ఉంటాయి, అణచి వేయబడిన వారు గౌరవాభిమానాలు పొందుతారు, వీటితోనే కృప నిలిచి ఉంటుంది, గాయాలుకు స్వస్థత కలుగుతుంది. ప్రేమాసంబంధం నియంత్రణలోనే సమస్తము ఉంటుంది. విభజనను ఐక్యత అణచివేస్తూ ఉంటుంది.

ఇటువంటి విలువలను మన రోజువారీ జీవితంలో చూపించటకు పిలవబడడ్డాం. అదేవిధంగా దేశాన్ని నడిపించేవారు తీసుకునే విధివిధానాలు ప్రాధాన్యాలు గురించి ప్రార్థించే వారిగా ఉండుటకూ పిలవబడ్డాం.

దేశ అంతరాత్మకు కాపరులం

అదే సమయంలో- లోతైన సూక్ష్మ పరిశీలన, ప్రార్థనాపూర్వక ప్రతిస్పందనకైన అవసరత పెరుగుతూ ఉంది. శాసనాలకు సంబంధించిన పురోగతి, విదేశీ విరాళాలకు సంబంధించిన చట్టాలు మరియు మత స్వేచ్ఛకు సంబంధించిన చట్టాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతూ ఉండగా, అంతర్గత స్వేచ్ఛ మరియు దేశ సాంఘిక నియమావళి గురించి కూడా ఆలోచించి ప్రార్థించవలసిన అవసరం ఉంది.

దేశాన్ని ప్రేమించడమంటే, ఇటువంటి ముఖ్యమైన అంశాలను నిర్లక్ష్యం చేయక వాటిలో బాధ్యతతో నిమగ్నమై – సత్యానికి, జ్ఞానానికి అణకువలతో నిబద్ధతను కలిగి ఉండటం. ఎప్పుడైతే స్వేచ్ఛ, మంచితనం, పరస్పర గౌరవాభిమానాలు సమాజంలో నిలబడి ఉంటాయో అప్పుడు దేశ ఐక్యతా అల్లిక బలపడుతుంది.

## సంఘర్షణ సమయంలో స్వస్థత

మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న జాతుల సంఘర్షణలు, మన దేశంలో ఇంకా లోతైన విభేదాలు కొనసాగుతున్నాయనే విషయాన్ని తెలియజేస్తుంది. ఇదెంతో బాధాకరం. హింస, వలసలు, అపనమ్మకం వంటి అంశాలు వలన కలిగిన గాయాలకు విధివిధానాలు ఏమాత్రం స్వస్థత కలిగించలేవు.

ఇక్కడి ప్రేమకైన పిలుపు- లోతైన, వ్యక్తిగత, తక్షణ ప్రేమకైన పిలుపు. ఈ పిలుపు- దేవుని వద్ద వేడుకోలుకు, శాంతి స్థాపన, క్రియాపూర్వక దయకు పిలుపునిస్తుంది. ఈ పిలుపు- బాధాతప్త హృదయాలకు సంఘీభావంతో నిలబడటానికి, తాత్కాలిక శాంతి ఒప్పందాలకు మించిన సఖ్యతకై ప్రార్థించమనీ కోరుతుంది.

## మధ్యవర్తిత్వ వేడుకోలు మరియు బాధ్యతాయుతలకైన పిలుపు

దేశంపై దేవుడు దృష్టి నిలుపుతూ ఉండగా, ఆయన ప్రజలమైన మనం నిశ్చేష్టతతో కాక, ఉద్దేశ్యపూర్వక ప్రార్థన, స్వీయ సద్వినియోగత, మిషన్ భాగస్వామ్యాలతో ప్రతిస్పందించడానికై పిలవబడ్డాం. దేశాన్ని ప్రేమించడమంటే –నాయకులు, సంస్థలు, సమాజాలలో వచ్చే మార్పులను, వెనక్కి లాగుతున్న పరిస్థితులను గమనించి ఆ ఖాళీలలో విశ్వాససహితంగా నిలబడటం. అంతమాత్రమే కాదు, సర్వసాధారణ జీవితాల్లో, ఇళ్ల వద్ద, వృత్తి ప్రదేశాల్లో మరియు సమాజాలలో సత్యానికి ప్రతినిధులుగా జీవించడం. అలా మనం చూపించే వ్యక్తిత్వ లక్షణాలు, దైవ రాజ్యానికి శక్తివంతమైన సాక్షాల ఁగా నిలుస్తాయి, తద్వారా విభేదాలున్న సమయాలలో ఐక్యత శాంతిని ప్రోత్సహించగలుగుతాం, బీటలువారి పోతున్న సమాజానికి వారధులమవుతాం. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో మూల్యాన్ని చెల్లించవలసి వచ్చినప్పటికీ కృపా ధైర్య సత్యాలతో మాట్లాడుదాం.

మన ఈ పిలుపు, వ్యక్తిగత దైవభక్తికి మించింది. అది మిషన్‌ను చోదకశక్తితో ముందుకు తీసుకెళ్తుంది. దేశాన్ని ప్రేమించడమంటే- దేశం కొరకై నా దేవుని విమోచక ఉద్దేశంలో, వాక్య క్రియలతో జీవిస్తూ, ఉద్దేశపూర్వకంగా అణగారిన వర్గాలను ప్రేమిస్తూ, వారి పట్ల దయ కలిగి, వారికి నిరీక్షణను కలిగించడం. అలా చేయడం ద్వారా మనం దేశాన్ని ఒక రాజకీయ చట్రంగా చూడక- దేవుడు తానే పనిచేస్తూ, ప్రజలను తన వద్దకు ఆకర్షిస్తున్న మిషన్ క్షేత్రంగా చూస్తాం. అటువంటి ప్రేమ- దేవుని పరిచర్యలో మనం పాల్గొనడానికి, ఆయన్ను సేవించడానికి, ఆయనకు సాక్షులుగా ఉండటానికి తద్వారా ప్రజల జీవితాల్లో సరికొత్త మార్పులు తీసుకొచ్చే విషయంలో ఆయన్ను నమ్మటానికి మనల్ని బలవంతం

చేస్తుంది. ఈ ప్రేమ నిశ్చేష్టతతోకాక క్రియాపూర్వకంగా వ్యవహరిస్తుంది మరియు దేవుడు దేశాన్ని, హృదయాలను తప్పక మారుస్తారనే నిశ్చల నిరీక్షణతో లంగరు వేస్తుంది, అందుకై త్యాగసహిత జీవితాన్ని కూడా జీవింపజేస్తుంది.

## దేవునిలో లంగరు వేయబడిన నిరీక్షణ

చివరిగా, మన నమ్మిక మానవరూపిత వ్యవస్థలపై కాక ఎన్నటెన్నటికీ మారని దేవుని విశ్వాస్యతపై ఆధారపడి ఉంది. దేశంపై నిరంతరం దృష్టి ఉంచే దేవుడే దాన్ని నడిపిస్తారు మరియు పునరుద్ధరిస్తారు. ఎన్ని విపత్కర కాలాలు, సమయాలు, పరిస్థితులు ఎదురైనా ఆయన ఉద్దేశ్యాలు ఎప్పుడూ స్థిరంగానే ఉంటాయి.

నిర్వహించబోతున్న '2026- తమిళనాడు మరియు పాండిచ్చేరి వార్షిక సదస్సు'ను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. తద్వారా అనేకులు ఆత్మీయ పునరుజ్జీవాన్ని పొంది, మిషన్ సరళరేఖ పైకి వస్తారని భావిస్తున్నాం. ఈ సదస్సుకు హాజరుకానున్న ప్రతీ ఒక్కరిపై పరిశుద్ధాత్మ దేవుని కుమ్మరింపు, సరికొత్త నూతనత్తేజాలను, భారతదేశ మిషన్ పట్ల నూతనీకరించబడిన భారాన్నీ దేవుడనుగ్రహించునట్లు ఎడతెగక ప్రార్థించగలరు. అంతమాత్రమే కాదు, ప్రతి ఒక్కరి హృదయాలు భావోద్వేగతతోకాక దేవుని పట్ల లోతైన నిబద్ధత, రూపాంతరీకరణలతో దేవుని పరిచర్యా సరళరేఖ పై ఉండునట్లుగా కూడా ప్రార్థించగలరు. ఈ సదస్సును ప్రారంభించనున్న ఘన. రెవ. విన్సెంట్ వినోద్ కుమార్ గారి కొరకు మరియు ఈ సదస్సంతటిలో దైవ వర్తమానాలు అందించనున్న కర్ణాటక సెంట్రల్ డయాసిస్ బిషప్ గారైన విన్సెంట్ వినోద్ కుమార్ గారికి- దేవుడు తనదైన జ్ఞానాన్ని,అధికారాన్ని, ఆత్మీయ నడిపింపును అనుగ్రహించినట్లూ ప్రార్థించగలరు. ఈ సంవత్సర సదస్సులో వివిధ తరాలకు సంబంధించిన వారికి తగ్గట్లుగా, అంటే పిల్లలకు, యవనస్థులకు, కిశోరప్రాయులకు వేర్వేరు శిబిరాలను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా వారు వ్యక్తిగతంగా దేవుని ఎదుర్కొని, ఆయన మిషన్‌కు సంబంధించిన పిలుపును పొందుకోగలుగుతారు. అలాగే, యవ్వన దంపతులకూ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోంది. తద్వారా వారి కుటుంబాలు బలపడతాయి, లోతైన దాంపత్య ఐక్యత, దేవుని పరిచర్య పట్ల కలగాల్సిన దర్శనాన్ని వారు పొందుకోగలుగుతారు. ఈ శిబిరాలన్నీ నిరంతరం నిలిచి ఉండే దైవరాజ్య స్థాపనకు- వ్యక్తులుగా, కుటుంబాలుగా వారికి అవసరమైన మేలుకొలుపులను అందించగలవని భావిస్తున్నాం. ఈ సదస్సు ముగిసిన తర్వాత, కార్యనిర్వాహక కమిటీ వారి సదస్సు కూడా నిర్వహించబడుతుంది. దేవుడు వారికి దైవిక జ్ఞానాన్ని ఇస్తూ, ప్రతీ నిర్ణయాన్ని దైవభక్తితో తీసుకొనునట్లు, వారి ఐక్యత మరియు ఉమ్మడి స్పష్ట దర్శనంతో మిషన్‌కు సంబంధించిన చర్చలు జరుగునట్లు, తద్వారా దేవుని ఉద్దేశాలకు తగిన విధంగా ప్రణాళికలు రచింపబడుటకై ప్రార్థించగలరు.

దేశాన్ని ప్రేమించుటకై పిలవబడడమంటే, దేశం పట్ల దేవునికున్న భారాన్ని కలిగి ఉండటం. దాని సంక్షేమాన్ని కోరడం, దాని శాంతి సమాధానాలు పోషణకై వేడుకొనడం మరియు దాని రూపాంతరతకై పాటుపడటం. ఈ విపత్కర గడియలలో, నూతనీకరించబడిన నిబద్ధతతో ముందుకు కదులుదాం. తద్వారా నీతి-న్యాయాలు, కృప-క్షేమాలు మరియు ప్రేమలు ఈ భారతావని అంతా నది వలె ప్రవహించును గాక! అదే విధంగా, నీతి న్యాయం మరియు ప్రజా కేంద్రిత నాయకత్వం ఏర్పడునట్లు మరియు దేశంలోని విరిగిన ప్రతీ వ్యవస్థా ఆయన హస్తంతో ముట్టబడి స్వస్థపడునట్లు ప్రార్థిద్దాం.

ఎందుకంటే, ఈ దేశంపై దేవుని దృష్టి ఇంకా నిలిచి ఉంది. ఆయన ఈ దేశాన్ని చూస్తూనే ఉన్నారు, దాని పట్ల జాగరూకతను కలిగి ఉన్నారు మరియు తన పిలుపుకు స్పందించే వారిని ఆహ్వానిస్తూ ఉన్నారు.

ప్రభు సేవలో



**రెవ విజయ్ ప్రసన్న ఐజక్**

# దేవుడు మనకిచ్చిన దేశాన్ని ప్రేమించాలి



## ముగించుటకు అర్హ్వమైన పరుగు పందెం

క్రీడా చరిత్రలో మరపురాని సమయం 3:25:27 సెకండ్లు. 1968వ సంవత్సరంలో, మెక్సికో మహానగరంలో నిర్వహించబడిన ఒలంపిక్స్ మారథాన్ పరుగుపందెంలో టాంజానియా దేశ క్రీడాకారుడైన జాన్ స్టీఫెన్ అఖ్వారి 42 కిలోమీటర్ల మారథాన్ పరుగును ముగించిన సమయమిది. ఐతే, ఆ మారథాన్ పరుగుపందెపు విజేత దాన్ని 2:20:26 సెకండ్లలోన పూర్తి చేశాడు. మరైతే, ఈ 3:25:27 సెకండ్ల సంగతేంటి?

ఈ మారథాన్ పరుగు పందెంలో అఖ్వారీ తీవ్రంగా గాయపడ్డాడు. అతని మోకాళ్ళకు, భుజాలకు తీవ్రమైన గాయాలయ్యాయి. అయినప్పటికీ అతను తన పరుగును ఆపలేదు, తీవ్రమైన నొప్పిని భరిస్తూ కొద్దికొద్ది దూరాలు నడుస్తూ, పరిగెత్తుతూనే ఉన్నాడు కానీ, ఓడిపోవడానికి ఏమాత్రం ఇష్టపడలేదు. “మీరెందుకు ఇంకా పరిగెత్తుతున్నారు? అన్న ప్రశ్నకు అతను – “నా దేశం నన్ను 5000 కిలోమీటర్ల దూరం పంపింది. ఈ పరుగు పందాన్ని ప్రారంభించడానికి కాదు – ముగించడానికి” అని బదులిచ్చాడు. తన దేశం పై తనకున్న గౌరవ, మర్యాదా భిమానాలు తీవ్రమైన నొప్పిని భరించడానికి ప్రేరణనిచ్చాయి.

### 1) దేశం పై దేవునికున్న ప్రేమ (ద్వితీ 11:12)

ద్వితీ 11:12వ వచనంలో, “అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతం వరకు ఎల్లప్పుడూ దానిమీద ఉండును” అని చూస్తాం. దేవుడు, ఇశ్రాయేలు దేశం పట్ల లోతైన జాగరూకతను కలిగి ఉండి, దాని ప్రజలను ప్రేమించడాన్ని మనం చూడగలం. లేఖనాలన్నింటిలో, ఆయన ప్రేమ- ఆయన గొప్ప కార్యాల ద్వారా బయలుపరచబడుతూ ఉంటుంది. ఆయన ఆ దేశాన్ని కాపాడుతూ ఉంటారు, తన విశ్వసనీయతనంతటినీ దానిపై చూపిస్తూ ఉంటారు. దేవుడు ఏవిధంగానైతే ఇశ్రాయేలు దేశ ప్రజల పట్ల ప్రేమను కలిగి ఉన్నారో, అదే విధంగా మన పట్లనూ ప్రేమ కలిగి ఉండి, ఈ దేశం పట్ల మనం కూడా అదే విధమైన ప్రేమను, జాగరూకతను కలిగి ఉండాలని ఆశిస్తున్నారు.

### 2) ద్వితీయో పదేశ కాండం 11 నుండి, మూడింతల పిలుపు

ఈ అధ్యాయంలోని 2-7 వచనాలలో దేవుడు మొదటగా అతని తన బిడ్డలను గతంలోనికి చూడమనే పిలుపునిస్తున్నారు. ఆయన తన మహత్తుతో, తన బల మైన హస్తంతో ఐగుప్తు దేశంలో చేసిన అద్భుతాలను, శత్రువుల ఎదుట చేసిన సూచకక్రియలను వారికి జ్ఞాపకం చేస్తున్నారు. ఇవన్నీ వారు విన్న కథలు కాదు, వారు వ్యక్తిగతంగా అనుభవించి, సాక్షులుగా నిలిచిన గాథలు. కాబట్టి, దేవుడు చేసిన అద్భుతాలన్నింటినీ జ్ఞాపకముంచుకోవడానికి వారు పిలవబడ్డారు.

ఆ తరువాత 8-15 వచనాలలో ప్రస్తుతాన్ని చూడడానికి వారు పిలబడ్డారు. ఆయన వారిని తన మాటకు విధేయత చూపుతూ, తనను ప్రేమిస్తూ, ప్రాణాత్మదేహాలతో తనను సేవించమని ఆజ్ఞాపిస్తున్నారు. ఈ విధేయత, వారు శక్తి బలాలను పొంది, ఆ దేశంలో నిరంతరం నిలిచి ఉండేలా

చేస్తుంది. అది దేవుడు తానుగా వారికిచ్చిన ప్రత్యేకమైన దేశం, అదే వారి ఆధిక్యత.

ఆ తరువాత 16-32 వచనాలలో భవిష్యత్తు వైపుకు చూడమని, ఆయన వారికి సూచిస్తున్నారు. ఇతర దేవతల వైపుకు తిరగవద్దని, తద్వారా తనకు చూపే అవిధేయత శాపాలను కొని తెస్తుందని ఆయన వారిని హెచ్చరిస్తున్నారు. మరియు అదే సమయంలో తన వాగ్దానాలను హృదయంలో ఉంచుకోమని, పిల్లలకు బోధించమని, అనుదినము వాటి గూర్చి మాట్లాడుకుంటూ ఉండమనీ వారికి ఉపదేశిస్తున్నారు.

## 3) కష్ట సమయంలో సైతం దేశాన్ని ప్రేమించుట.

ఇశ్రాయేలు దేశం దేవునిచేత ప్రేమించబడినప్పటికీ, ఆ దేశ ప్రజలు పాపంలో పడుటచేత వారు బబులోనుకు చెరగా కొనిపోబడ్డారు. పరాయి దేశంలో ఉన్నప్పటికీ - దానియేలు, షడ్రకు, మేషకు, అబెద్నెగో, నెహెమ్యా, జరుబ్బాబేలు వంటి మలితరం యువ్వనస్థులు తమ దేశాన్ని ప్రేమిస్తూనే ఉన్నారు. వారిలో అనేకులు చెరలోనే పుట్టడం కారణంగా, తమ దేశాన్ని ఎన్నడూ చూడలేదు. అయినప్పటికీ, వారు తమ దేశాన్ని ప్రేమించడాన్ని మానుకోలేదు మరియు తమ తల్లిదండ్రుల నుండి తమ దేశం గురించి అనేక విషయాలు తెలుసుకున్నారు (11:19-21). దేవుడు ఇశ్రాయేలు దేశాన్ని ప్రేమించారు కాబట్టి దాని విమోచన కొరకు అభిషేకించబడిన తన వారిని లేపుకున్నారు, వారికి ఆ దేశంపై భారాన్నిచ్చారు, తన ప్రజలను విమోచించడానికి వారిని సన్నద్ధం చేశారు.

**మోకాళ్ళ పైకి వెళ్ళండి:** దేశంపై ఉన్న నిజమైన ప్రేమను వ్యక్తపరచడానికి మోకరించటమే మొట్టమొదటి నిదర్శనం. నెహెమ్యా, తన దేశం పై తనకున్న ప్రేమను ప్రార్థన ద్వారా వ్యక్తపరిచాడు (నెహెమ్యా 1:4-11). ఉపవాస ప్రార్థన ద్వారా (1:4) బృంద ప్రార్థన ద్వారా (4:9) 8 సార్లు బాణాల వంటి చిట్టి ప్రార్థనలూచేశాడు. ఆయన భద్రత కొరకు, విజయం కొరకు, నడిపింపు కొరకు, ప్రార్థన చేశాడు. విజయం సాధించడానికి ప్రార్థించాడు (1: 11) భయాన్ని గెలవడానికి ప్రార్థించాడు. రాజు గారి సన్నిధిలో ప్రార్థించాడు, రాత్రింబవళ్లు ప్రార్థించాడు, భయానికి గురైనప్పుడు ప్రార్థించాడు. అలాగే భయాందోళనలలో, బెదిరింపులు పొందినప్పుడు లేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడూ దేవుని వైపు తిరిగాడు. కాబట్టి నెహెమ్యా యొక్కప్రార్థనలు, దేశం పట్ల అతనికున్న ప్రేమను తెలియజేస్తాయి. ఏ వ్యక్తికైతే దేశం పట్ల నిజమైన ప్రేమ ఉంటుందో అతను తన దేశం కొరకు నిరంతరం ప్రార్థన చేస్తాడని ఈ అధ్యాయం ద్వారా మనం తెలుసుకోవచ్చు

**ప్రణాళికలు రచించండి:** దేశం పట్ల ప్రేమ ఉన్నదనడానికి ఇది రెండవ నిదర్శనం, దానికై ప్రణాళిక రచించడం. ఏవిధంగానైతే అఖ్వారి తీవ్రమైన గాయాలకు బారిన పడినా కూడా ఓటమిని అంగీకరించలేదో, నెహెమ్యా సైతం తీవ్రమైన వ్యతిరేకతలు, నిరుత్సాహాలు ఎదురైనప్పటికీ ముందు కొనసాగారు. నెహెమ్యా, పడద్రోయబడిన ప్రాకారాలు, తన దేశ ప్రజల స్థితిని చూసినప్పుడు దేశం పట్ల అతనికి ఉన్న ప్రేమ, భారంగా మారింది. ఆయన మౌనంగా పరిస్థితిని విశ్లేషించాడు, దాని పునరుద్ధరణకై ప్రణాళికను జాగ్రత్తగా రచించాడు. తన దేశంలో ఉన్న పరిస్థితులను తరచి చూడటం కోసం తన సౌఖ్యాలను విడిచిపెట్టాడు. నిజమైన ప్రేమ అంటే భావోద్వేగాలతో కూడినది కాదని, అది ఉద్దేశపూర్వకంగా, ఆలోచనాసహితంగా ఉండాలని నెహెమ్యా జీవితం మనకు బోధిస్తుంది (2:12-16).

**క్రియల్లోకి దిగడం:** దేశం పట్ల ఉన్న ప్రేమను,క్రియారూపంలో చూపించడమే మూడవ నిదర్శనం. నెహెమ్యా, ప్రార్థన -ప్రణాళికలతో ఆగిపోలేదు, ఆయన క్రియల్లోకి దిగాడు. ఆయన తన భారాన్ని తన తోటి ప్రజలతో పంచుకున్నాడు (2:17). వారిని ప్రేరేపించాడు, బృందంగా- ఐక్యంగా కలిసి పనిచేసేలా చేశాడు. ఫలితంగా కేవలం 52 రోజుల్లోనే యెరూషలేము ప్రాకారాలు పునర్నిర్మించ బడ్డాయి, ఇందుకై ఆయన సాధారణ ప్రజల సహాయాన్ని తీసుకున్నాడు. అతను కేవలం గోడలను పునర్నిర్మించడంతో ఆగిపోలేదు, ఆయన అక్కడి వారి జీవితాలను పునర్నిర్మించాడు. మరియు అది కుటుంబ భౌతిక నిర్మాణంతో ఆగిపోలేదు, ఆయన తన సహభాగస్వామైన ఎజ్రా మరియు లేవీయుల సహకారంతో ఆత్మీయ పునర్నిర్మాణానికి కృషి చేశాడు (8:9). నెహెమ్యా తన దేశ ప్రజల ఆత్మీయ పునర్నిర్మాణాన్ని మందిరాన్ని శుభ్రపరచడంతో ప్రారంభించాడు (13:4-8), మందిరాన్ని పరిశుద్ధీకరించాడు (13:9), మందిరాన్ని నింపాడు (13:9), సేవకులకు పోషణ అందించాడు (13:10-13), ధర్మశాస్త్రం ప్రకారం వివాహ వ్యవస్థను సరిచేశాడు, క్రమమైన సబ్బాతు జరిగేలా చూసాడు (1:15-22 ). ఇవన్నీ దేశం పట్ల ఉన్న అతని నిజమైన ప్రేమను తెలియజేస్తాయి. నిజమైన ప్రేమతోనే దేశ భవనాలు, వ్యక్తుల జీవితాలు రూపాంతరతను పొందాయి.

## పరుగుపందెన్ని కడ ముట్టించడం

టాంజానియా దేశం పట్ల తనకున్న ప్రేమను, అక్కడి ప్రజలకు తనపై ఉన్న ఆశలను గ్రహించిన జాన్ స్టీఫెన్ అఖ్వారి, తీవ్రమైన శారీరక బాధల్లో సైతం మారథాన్ పరుగును ముగించాడు. నెహెమ్యా కూడా తీవ్రమైన వ్యతిరేకతలు, గుండె కోతల మధ్య కూడా సైతం తన మిషన్‌ను పూర్తి చేశాడు. అదేవిధంగా మనం కూడా కడవరకు విశ్వాసంతో నిలిచి ఉండేందుకై పిలవబడ్డాం.

నేడు,మన దేశ ప్రజలు, నాడు ఇశ్రాయేలీయులు ఉన్న పరిస్థితుల్లోనే ఉన్నారు. అనేకుల జీవితాలు తునాతునకులై పోతున్నాయి, నిరాశలతో నిండిపోతున్నాయి, భయాందోళనలతో కృంగిపోతున్నాయి. దేవుడు, నెహెమ్యా వంటి వ్యక్తుల కోసం చూస్తున్నారు, తద్వారా ఈ దేశానికైనా భారాన్ని వారిపై మోపడానికి ఇష్టపడుతున్నాడు (నెహెమ్యా 2:12). ఎప్పుడైతే దేవుడు తాను ప్రేమిస్తున్న దేశంలో ఉన్న ప్రజల బాధలను చూస్తారో, అది ఆయన హృదయానికీ బాధ కలిగిస్తుంది. "ఏ విషయాలైతే దేవుని హృదయాన్ని తునాతునకలు చేస్తాయో, అదే విషయాలు నా హృదయాన్నీ తునాతునకలు చేయును గాక!" అని బాబ్ పియర్స్ గారు అన్నారు.

నెహెమ్యా, కేవలం ద్రాక్షా పాత్ర అందించేవాడు. అయినప్పటికీ, దేవుడు అతన్ని- నిర్మాణకుడిగా, ఇంజనీరుగా, నిర్వహణాధికారిగా, ఆత్మీయ నాయకునిగా వినియోగించుకున్నారు. అదేవిధంగా, ఎప్పుడైతే మనం మన జీవితాలను సంపూర్ణంగా దేవునికి సమర్పించుకుంటామో, అప్పుడు ఆయన మనం ఊహించని దానికంటే మిన్నగా మనల్ని సైతం వినియోగించుకుంటారు.

ఇలా జరగడానికి మనం సున్నితమైన హృదయంతో, మన చుట్టూ ఉన్న ప్రజల్ని చూడాలి. దేవుడు మనల్ని తీసుకువెళ్లే దారిలో, మనతో కలిసే ప్రతీ ఆత్మనూ దర్శించాలి. మన దేశాన్ని ప్రేమించుటకు, దాని కొరకు ప్రార్థన చేయుటకు దాని కొరకు మంచి ప్రణాళికలు రచించుటకు మరియు విశ్వాస్యతతో ఆ ప్రణాళికలకు అనుగుణంగా పని చేయుటకై మనం పిలవబడ్డాం.

నేడు, నిన్ను నీవు ఒక ప్రశ్న తప్పక వేసుకోవాలి: నీవు నీ దేశాన్ని ఎంతగా ప్రేమిస్తున్నావు?

– మెర్సీ సెల్విన్

# శ్రద్ధాంజలి



సహోదరి ఎస్.టి.ఆర్. రజియా గారు, విశాఖపట్నం బిహెచ్పివి విశ్రాంత చీఫ్ మెడికల్ ఆఫీసర్ గారైన డా. ఎస్ సుబ్బారావు గారి భార్య. 1947 సెప్టెంబర్ 5వ తారీఖున జన్మించిన రజియా సుబ్బారావు గారు, 2026 ఏప్రిల్ 10వ తారీఖున మహిమాప్రవేశం పొందారు. ఆమె–అణకువ, సేవా దృక్పథం పట్టు వదలని విశ్వాసాలతో జీవించారు. దేవుడు, ఈ దంపతులను నలుగురు బిడ్డలతో ఆశీర్వదించగా, వీరి పెద్ద కుమారుడైన పాస్టర్ మధు మార్క్ గారు గుజరాత్ రాష్ట్ర బరూచ్‌లో గౌరవ కార్యదర్శిగా పరిచర్య చేస్తున్నారు.

దేవుని పట్ల లోతైన ప్రేమ, ఆత్మల పట్ల తీవ్రమైన భారం, కదల్చజాలని ప్రార్థనా జీవితం, పరిచర్యలో ఘాఢమైన భాగస్వామ్యాలకు రజియా గారు ప్రతీక. సంఘ కార్యక్రమాలు, వీధి సువార్తలలో ధైర్యంగా సువార్తను ప్రచురించే ఆమె, నశించిపోయే ఆత్మల పట్ల దయ మరియు అనేకులను దేవుని కొరకు గెలవాలని దృఢ నిశ్చయతను కలిగి ఉండేవారు. 35 సంవత్సరాల పాటు ఎఫ్ఎంపిబి పరిచర్యకు విశ్వసనీయ సహాయకురాలిగాను, బలమైన ప్రార్థనా బృంద నాయకురాలిగాను జీవించిన ఆమె, తన ఇంటి వద్దనే ప్రార్థనా బృందాన్ని నడిపించేవారు. ఆమె ప్రతి ఇంటినీ దర్శిస్తూ, ఎఫ్ఎంపిబి మాసపత్రిక చందాలను సేకరిస్తూ, అనేక కుటుంబాలు మన పరిచర్యలో పాల్గొనేలా ప్రోత్సహిస్తూ ఉండేవారు. ఆమె జీవించిన మాదిరికర జీవితాన్ని బట్టి ఆమెను కీర్తిస్తూ, దేవుని స్తుతిస్తున్నాం. ఆమె విడిచి వెళ్లిన కుటుంబసభ్యుల ఆదరణ కొరకు దేవుని ప్రార్థిస్తూ, వారు ఆమెను చేరే వరకూ ఆ కుటుంబాన్ని దేవుడు బలపరచాలని ఆశిస్తున్నాం.

– ఎఫ్ఎంపిబి కుటుంబం, విశాఖపట్నం

# హలియాల్ ఫీల్డ్

## కొత్త పంట పొలం




కర్ణాటక రాష్ట్రం, భారతదేశ నైరుతి దిక్కున ఉంటుంది. భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, 1956 నంబర్ ఒకటో తారీఖున ఇది మైసూరు రాష్ట్రంగా ఏర్పడింది. ఆ తర్వాత దీని పేరును 1973లో కర్ణాటకగా మార్చడం జరిగింది . కర్ణాటక రాష్ట్రం - పశ్చిమాన సముద్రంలో లక్షద్వీప్, వాయువ్యాన గోవా, ఉత్తరాన మహారాష్ట్ర, ఈశాన్యంలో తెలంగాణ, తూర్పు దిక్కున ఆంధ్రప్రదేశ్, ఆగ్నేయాన తమిళనాడు, నైరుతిలో కేరళ రాష్ట్రాలను సరిహద్దులుగా కలిగి ఉంటుంది.

కర్ణాటక రాష్ట్ర ఉత్తర కన్నడ జిల్లా తాలూకా కేంద్రం మరియు ముఖ్య పట్టణమైన హలియాల్-ప్రకృతి రమణీయత, లోతైన సంస్కృతీ సాంప్రదాయాలు, విభిన్న సాంస్కృతికతలకు కేంద్రంగా ఉంటుంది. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండే హలియాల్, ప్రకృతి ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ ప్రాంతంలో అనుదినం మనకు - బలమైన ధార్మిక నమ్మకాలు, ఆచారాలు, సాంఘిక కట్టుబాట్లు కనబడుతూ ఉంటాయి.

హలియాల్ ప్రాంత ప్రజలు ప్రాథమికంగా వ్యవసాయం మరియు రోజువారీ వ్యవసాయాధారిత కూలీపనులపైనే తమ జీవనోపాధిని కలిగి ఉంటారు. చెరుకు, మామిడి పండ్లు విస్తారంగా పండే ఈ ప్రాంతంలో, చాలా కొంతమంది కర్మాగారాల పనికి సైతం వెళ్తూ ఉంటారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతం, దట్టమైన అడవులలో ఉండే మామిడి తోటలకూ ప్రసిద్ధిగాంచింది. వీరు, సాంప్రదాయక ఆహారలైన- రోటీ, వేరుశనగ, రోటీ పచ్చడి, పెరుగు, వంకాయలతో చేసిన వంటలు- చేపలు, స్థానిక తినుబండారాలను తింటూ ఉంటారు. వివాహ సంబంధిత ఆచారాలు, పనులు విస్తారంగా ఉండే ఈ ప్రాంతంలో, వివాహం, ఆర్థిక భారంతో కూడి ఉంటుంది. దానితో, వివాహం- విందు, ఇతర వివాహ సంబంధిత పనులకై వీరు తరచుగా అప్పులపాలౌతూ ఉంటారు.



హలియాల్ లో సాధారణంగా- కురుబ, వడ్డెర, హరిజన, లింగాయత్, సిద్ధి బంజారా, కోల్కార్ ప్రజా సమూహాలు చెందిన వారు ఎక్కువగా జీవిస్తూ ఉంటారు. వీరిలో- కురుబ, వడ్డెర హరిజన లింగాయత్, సిద్ధి బంజారా, కోల్కార్ ప్రజా సమూహాలపై ముఖ్య పరిచర్యా దృష్టి ఉంచి పరిచర్య చేస్తున్నాం. వీరందరికీ తమదైన ఆచారాలు, కట్టుబాట్లు,

భాషలు, నమ్మకాలు ఉండటంతో ఈ ఫీల్డ్ పరిచర్య - భిన్నత్వం, ఆత్మీయ సవాళ్లతో నిండి ఉంది.
బలమైన కట్టుబాట్లు, తీవ్ర వ్యతిరేకతలు, ఆత్మీయ అంధకారాలతో నిండి ఉన్న ఈ ప్రాంతాన్ని దేవుడు తన కృపలో పరిచర్యకై తెరిచారు. దానితో వీరి జీవితాలలో మార్పులు వస్తున్నాయి, కుటుంబాలు తిరిగి కట్టబడుతున్నాయి. కొత్త విశ్వాసుల సంఖ్య పెరుగుతూ ఉంది. దైవ కృపతో 2023 జనవరి 10వ తారీఖున అధికారికంగా హలియాల్ ప్రాంతం మిషన్ పరిచర్యకై తెరవబడింది. ఈ ప్రాంతంలో మొట్టమొదటి పరిచర్యా అడుగులు వేసిన మిషనరీ పథనిర్దేశక సంస్థ, మన స్నేహితుల సావార్తిక ప్రార్థనా దళమే. మొట్టమొదటి నుండి ఈ ఫీల్డ్ అద్భుతమైన అవకాశాలను, పెనుసవాళ్లనూ విసురుతూనే ఉంది.

**సవాళ్లు, వ్యతిరేకతలు:** ఈ ఫీల్డ్‌లో ఉన్న అతి పెద్ద అడ్డంకి కుల వ్యవస్థ. అది లోతైన సామాజిక విభజనలను అణచివేతను తీసుకువస్తూ ఉంది. క్రైస్తవ విశ్వాసంలోకి వచ్చినవారు తరచుగా- వెలివేతకు, జీవనోపాధి అవకాశాల లేమికి, సమాజ వివక్షకు, మరికొన్నిసార్లు ప్రభుత్వ పథకాల లబ్ధి అనర్హతలకూ గురౌతూ ఉంటారు. అదే సమయంలో, సువార్త అందించే మన మిషనరీలకు బెదిరింపులు, అవరోధాలు, హెచ్చరికలు ఇవ్వబడుతూ ఉంటాయి. ఇన్ని సవాళ్ల మధ్య సైతం దేవుడు హలియాల్‌లో అత్యద్భుతంగా పనిచేస్తున్నారు, అనేకుల జీవితాలు మారాయి, అనేకులు స్వస్థపడ్డారు, విడుదలలూ పొందారు.

**ధార్మిక నమ్మకాలు:** ఈ ప్రాంతంలో ఉన్న మరొక పెద్ద అడ్డంకి, "మానే దేవరు"గా పిలవబడే ఇంటింటి కుటుంబ పూజా విధానం. ఇక్కడ, ప్రతి ఇంటి వారూ కుటుంబ ఆచార సంప్రదాయాలను, అర్పణలను కలిగి ఉంటారు. దానితోపాటు తమ తమ ప్రాంతాల్లో ఉన్న స్థానిక దేవాలయాలకు సంబంధించిన బాధ్యతను తీసుకుంటూ, దీపాలు వెలిగిస్తూ, గుళ్ళ సంరక్షణనూ చేస్తూ ఉంటారు. ఈ స్థానిక ఆచారాలను పాటించి, కొనసాగించమనే ఒత్తిడి కొత్త విశ్వాసులపై పెట్టబడుతూ ఉంటుంది. ఎల్లమ్మ దేవతపై తీవ్రవిశ్వాసముంచే వీరిలో కొందరు తల స్నానం చేయక, పిడచకట్టుకుని ఉండే జుట్టును కలిగి ఉంటారు. తద్వారా ఎల్లమ్మ ఆవాహన, అనుభవాలను ప్రకటిస్తూ, కానుకలు వసూలు చేస్తూ అనేకులకు మార్గ నిర్దేశం చేస్తూ ఉంటారు. ఇక్కడి పందర్పూర్ కు వెళ్లే భక్తులు, చెప్పులు ధరించని పాదయాత్ర చేయటం సర్వసాధారణం మరియు తమ పాపపరిహారార్థం జంతుబలులు చేయడం మరియు ఆయా పండుగల సందర్భాలలో ఉత్సవాలు నిర్వహిస్తూ- అప్పుల పాలవ్వటం కూడా ఇక్కడి సర్వసాధారణ విషయమే. అంతమాత్రమే కాదు ఇక్కడి తిరునాళ్లలో నిప్పుల పై నడవడం, సంతాన ఉత్పత్తికి రావి చెట్టుకు దారాలు కట్టడం మరియు స్థానిక దేవీ దేవతలను కొలవడం కూడా జరుగుతూ ఉంటుంది. ఈ ప్రాంతం వారందరూ ధార్మిక ఆచార వ్యవహారాలలో వేళ్ళూనుకుని ఉండటంతో సువార్త పరిచర్య అనేక సవాళ్లు, సున్నితత్వంతో కూడుకున్న అంశంగా మారిపోయింది.



**మొట్టమొదటి విశ్వాసి:** ఈ ఫీల్డ్‌కు చెందిన మొట్టమొదటి విశ్వాసి రేఖ గారు, తీవ్ర నిరాశలు కృంగి ఉన్న సమయంలో క్రీస్తు చెంతకు వచ్చారు. ఆమె కుమారుడైన ప్రజ్వల్, హృద్రోగం కారణంగా మరణకర పరిస్థితిలో ఉన్నప్పుడు వారు తీవ్ర నిరాశకు లోనయ్యారు. అప్పుడు ఆమె అతని



స్వస్థతకై తమిళనాడులో ఉన్న అన్ని గుళ్లను సందర్శించినప్పటికీ వారికి స్వాంతన, స్వస్థతలు లభించలేదు. ఎప్పుడైతే ఆమె సువార్త విన్నదో, అప్పటినుండే ఆమె జీవితంలో అద్భుతమైన మార్పు రావడం ప్రారంభించింది. ఆమె కుమారుని ఆరోగ్యం క్రమంగా మెరుగవ్వటం ప్రారంభమైంది. నేడు అతను సంపూర్ణ స్వస్థత పొందియున్నాడు. ఆ స్వస్థతతో రేఖ మరియు ఆమె కుమారుడు, ఇద్దరూ విశ్వాసంలో బలపడి బాప్తిస్మాలు తీసుకున్నారు.

మరొక శక్తివంతమైన సాక్ష్యం యశోద గారిది. మొట్టమొదటిసారి, మేము ఆమెశ్రీఖ సందర్శించినప్పుడు ఆమె మాట్లాడలేని, కదలలేని పరిస్థితుల్లో మరణశయ్య పై పడి ఉన్నారు. ఆమె శరీరమంతా మొద్దుబారిపోయింది, ఆమె చేతులు ఎవ్వరూ ఆపలేనంతగా వణుకుతూ ఉండేవి మరియు ఆమె, అనేకానేక వ్యాధుల బారినపడి ఉన్నారు. ఆమె భర్తయైనన దుర్గేష్ ఘన నేర చరిత్ర కలిగి ఉండేవాడు. మన నిరంతర ఉపవాస ప్రార్థన ద్వారా, దేవుడు ఒక వారంలోనే ఆమెకు కంటిచూపుశ్రీఖ అనుగ్రహించారు. సమయం గడిచేకొద్దీ ఆమె మెల్లగా మాట్లాడసాగింది, ఆమె కాళ్లు చేతులు కదలసాగాయి, ఆమె శరీరంలోకి సత్తువ వచ్చింది, నేడు ఆమె సంపూర్ణ స్వస్థత పొందింది. ఈ ఆశీర్వాదాలు అంతటితో ఆగిపోలేదు. వీరు, గతంలో సంతానలేమితో బాధపడుతూ ఉండేవారు. దేవుడు వారి ప్రార్థనలకు ఒక బాబును అనుగ్రహించారు. అనేక వైద్య సంబంధిత సమస్యలు ఎదురైనప్పటికీ ఆమెకు సుఖ ప్రసవమైంది. ఈ అద్భుత స్వస్థతలకు సాక్షిగా నిలిచిన దుర్గేష్ కూడా క్రీస్తును అంగీకరించి బాప్తీస్మం తీసుకున్నాడు. ఇప్పుడు ఈ దంపతులిద్దరూ పూర్తిగా రూపాంతరం చెందిన జీవితాలతో విశ్వాసంలో కొనసాగుతున్నారు.

గౌరవ్వ గారి సాక్ష్యం: ఆమె నమ్మిక ప్రకారం, ఆమె తీవ్రమైన మాంత్రిక శక్తి ప్రయోగాల చేత బాధపడుతూ ఉండేది. ఆమె కనీసం తినలేని, కదలని స్థితికి చేరుకుని మరణం అంచున నిలబడి ఉంది. ఎప్పుడైతే ఆమె కొరకు మన వారు ప్రార్థన చేశారో, ఆమె తాత్కాలిక ఉపశమనం పొందేది. అయితే కొంతకాలం తర్వాత ఆ సమస్యలు మళ్లీ తిరిగి ఆమె దరికి చేరేవి. నిరంతర ఉపవాస ప్రార్థన ద్వారా ఆమె సంపూర్ణ స్వస్థత పొందింది, నేడు ఆరోగ్యవంతురాలై స్థానిక పేపర్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ, దేవుని అద్భుత స్వస్థతకు సాక్ష్యంగా నిలుస్తూ ఉంది.

## స్తుతి అంశాలు

- 2023 జనవరి నెలలో ప్రారంభమైన హలియాల్ మిషన్ ఫీల్డ్‌ను బట్టి.
- విశ్వాసంలో స్థిరంగా నిలబడి క్రీస్తులో కొనసాగుతున్న మొట్టమొదటి విశ్వాసురాలు రేఖను బట్టి.
- యశోద, గౌరవ్వ ల జీవితంలో దేవుడు చేసిన అద్భుత స్వస్థతలు, విడుదలను బట్టి.
- తీవ్ర వ్యతిరేకతలు ఎదురవుతున్నప్పటికీ, దేవుడు, తన కృపలో అనేక కుటుంబాలను రూపాంతరీకరిస్తున్నారు.
- దేవుడు మన మిషనరీలకు ధైర్యాన్నిస్తూ, వారిని నిలబెడుతూ చేయిస్తున్న పరిచర్యను బట్టి.

## ప్రార్థనా అంశాలు

- ఎదురవుతున్న సవాళ్లు, వ్యతిరేకతల మధ్యనూ దేవుడు మన మిషనరీలకు తన భద్రత కాపుదలను ఇచ్చుటకు.
- సాంఘిక, సామాజిక వెలివేత మరియు ఒత్తిడి నుండి దేవుడు మన విశ్వాసులను రక్షించి, విశ్వాసంలో స్థిరపడుటకు.
- కురుబ, వడ్డెర, హరిజన, లింగాయత్, సిద్ధి బంజారా, కోల్కార్ ప్రజా సమూహాల సామూహిక ఉజ్జీవం కొరకు.
- విగ్రహారాధన, మూఢనమ్మకాలు, కుల అణచివేత లనే కబంధహస్తాల నుండి ప్రజలు విడిపించబడుటకు.
- దైవ వాక్యం, అద్భుతాలు, సూచనల ద్వారా అనేక ఆత్మలు రక్షించబడుటకు.
- హలియాల్ విశ్వాసులందరూ ఆత్మీయ పరిపక్వత, ఐక్యతలతో, కలిసి వృద్ధి చెందుటకు
- ఇక్కడి దైవ పరిచారకులు, ఇతర సిబ్బందికి దేవుడు తన అద్భుత శారీరక- ఆత్మీయ పోషణలను అనుగ్రహించుటకు.
- హలియాల్, చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల ఉజ్జీవానికై ఆత్మీయ దీప స్తంభంగా నిలుచుటకు.

– తంగ్ లాల్ జౌ

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI - A/c No. 602701216912** - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb@icici**

**SBI - A/c No. 10402752621** - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank - A/c No. 406157474** - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

# The Mirror of God

ద మిర్రర్ ఆఫ్ గాడ్ అనే ఈ శక్తివంతమైన, అంతర్దృష్టి ప్రేరక పుస్తకం, నేడు క్రీస్తుతో మనం కలిసి చేసే ఆత్మీయ పయనంలో ఎక్కడ నిలిచి ఉన్నామనే స్పష్టమైన ప్రతిబింబాన్ని చూపుతుంది. అపోస్తులుడైన యోహానుకు ప్రత్యక్షపరచబడిన ప్రకటన గ్రంథంలోని 2,3 అధ్యాయాల ప్రవచన సందేశాల ఆధారంగా రచించబడిన ఈ పుస్తకంలోని సందేశాలు ఆత్మీయ అద్దంగా నిలుస్తూ, దైవసత్య వెలుగులో విశ్వాసులు తమ అంతరంగ జీవితాలను పరిశీలించుకునేవిగా చేస్తాయి. ఆయా సంఘాలకు ఇవ్వబడిన ఆ సందేశం, విభిన్న-కాలాలు ఆత్మీయ పరిస్థితులు, కాలమాన స్థితుల్లో చెక్కు చెదరకుండా నిలబడి తన సందేశాన్ని ప్రతిబింబింపచేస్తూనే ఉంది.




ఈ పుస్తకంలో ఇవ్వబడిన అంతర్దృష్టి ప్రేరక అంశాలు, మీ ఆత్మీయాభివృద్ధికి మరియు ఆత్మీయ అంతస్తులోకి ఎదిగే మెట్టుగాను మరియు వ్యక్తిగతంగా మీరు దేవుడితో చేసే ప్రయాణంలోనూ, దైవరాజ్య విస్తరణలో మీరు అనేకులను నడిపించేందుకూ ఉపయోగపడతాయి ఈ పుస్తకం మీ పరిచర్యలోనూ, బృంద దైవ ధ్యానాల లోనూ విశేష వనరుగా ఉపయోగపడుతుంది.

**Price Rs.100/-**



# అనుదిన జీవితం పై యుద్ధం చేసే నిశ్శబ్ద గాయాలు

**రోజువారీ జీవితంపై యుద్ధ ప్రభావాలు:**

మానవ సమాజాన్ని ఛిన్నాభిన్నం చేసే ముఖ్యమైన అంశాల్లో యుద్ధం ఒకటి. అది దేశాలపై మాత్రమే కాక సర్వసాధారణ జీవితాన్ని జీవించే ప్రతి ఒక్కరిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. అది, యుద్ధక్షేత్రంలోనే కాక- ఆర్థిక వ్యవస్థను, సామాజిక జీవితాన్ని, భావోద్వేగాలనూ ఊహించనంతగా ప్రభావితం చేస్తుంది. తక్షణ ప్రభావం చూపే అతి ముఖ్యమైన అంశాలలో పెట్రోలు, గ్యాస్ వంటి ఇంధనాల ధరల పెరుగుదలల ప్రభావం, అనుదిన **జీవితంపై సూటిగా పడుతుంది:**

యుద్ధానికి ముందు: యుద్ధారంభానికి ముందటి జీవితం, సర్వసాధారణంగా స్థిరంగా అంచనాలకు అనుగుణంగానే సాగిపోతూ ఉంటుంది. రవాణా ఇంధన వనరులు అందుబాటులో ఉంటాయి మరియు వ్యాపారాలు సజావుగా సాగుతూ ఉంటాయి. సరుకులు రవాణా ప్రశాంతంగా సాగి పోతూనే ఉంటుంది మరియు ప్రజలు ఉద్యోగం, వ్యాపారం, విహారయాత్రలు, విద్యకై విదేశీ యాత్రలు సునాయాసంగా చేయగలుగుతూ ఉంటారు.

ఆర్థికరంగ మార్కెట్లన్నీ సజావుగానే పనిచేస్తూ ఉంటాయి. కొనుగోళ్ల-అమ్మకాల వ్యాపారాలు నిశ్చింతగా కొనసాగుతూ ఉంటాయి మరియు ఆహారం, ఇంధనం, ఔషధాలు వంటి ముఖ్యమైన వస్తువులు అందరికీ అందుబాటులో ఉంటాయి. జీవనోపాధి, వృత్తి సంబంధించిన అవకాశాలు స్థిరంగా ఉంటూ, ఆయా వృత్తులు, వ్యాపారాలు చేసేవారు పదోన్నతులు, మెరుగైన జీవన ప్రమాణాలు పెంచుకోవడానికి అవకాశాలు లభిస్తూ ఉంటాయి.

సమాజంలోని వివిధ వర్గాల వారందరి మధ్య శాంతి సామరస్యతలు నెలకొని ఉంటాయి. విద్యాసంబంధిత వ్యవస్థలన్నీ ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతూ ఉంటాయి మరియు ప్రజలందరూ భద్రతా స్పృహను కలిగి జీవిస్తూ ఉంటారు. మానసిక ఆందోళనలు ఏమాత్రం లేక, భయాందోళనలు లేని భవిష్యత్తు నిశ్చయతను కలిగి జీవిస్తూ ఉంటారు.

**యుద్ధం ప్రారంభమైనప్పుడు:**

యుద్ధ వాతావరణం మొదలవ్వగానే, ప్రజా జీవితంలో తీవ్రమైన మార్పులు ప్రారంభమవుతాయి. ఇంధనోత్పత్తికి మరియు రవాణాకు ఇబ్బందులు కలగడంతో ఇంధన ధరలు ఎగసిపడుతుంటాయి. తత్ఫలితంగా, రవాణా ఖర్చులు పెరుగుతాయి, రోజువారీ సరుకుల ధరలు మిన్నంటుతున్నాయి.

కుటుంబాలలో, మరి ముఖ్యంగా రోజువారీ పనులు చేసుకునే వారు మరియు మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థికవ్యధలు ఎదుర్కొంటూ ఉంటారు. ప్రయాణాలు భారభరితమవుతాయి మరియు ప్రజలు ప్రయాణాలను తగ్గించుకుంటూ లేక వాయిదావేస్తూ ఉంటారు లేక ఇతర చౌక రవాణా విధానాల కోసం వెతుకులాడుతూ ఉంటారు. ప్రభుత్వ రవాణా వ్యవస్థ కిక్కిరిసిపోతుంది లేదా ఆధారపడలేని పరిస్థితికి వస్తుంది.

ఆర్థిక వలయం నేపథ్యంలో, ఆకాశాన్నంటే ద్రవ్యోల్బణం తక్షణమే అస్థిరతను తీసుకువస్తుంది. వ్యాపారాలు మూతబడుతూ ఉంటాయి, నిరుద్యోగం పెరుగుతూ ఉంటుంది. సరుకుల రవాణాకు ఆటంకాలు ఏర్పడతాయి, తద్వారా ఉత్పత్తుల కొరత

ఏర్పడుతుంది. యుద్ధ నేపథ్యంలో, ప్రభుత్వాలు రక్షణ రంగ కేటాయింపులపై అత్యధిక దృష్టి పెడతాయి, దానితో విద్య, ఆరోగ్య రంగాలపై చిన్నచూపు పడుతుంది.

సామాజిక జీవన విధానంపై లోతైన, తీవ్ర ప్రభావం పడుతుంది. రోజువారీ జీవితంలో అస్థిరత, భయాందోళనలు పెరిగిపోతాయి. కుటుంబాలు దూరమైపోతాయి మరియు ప్రజలు వలస వెళ్లవలసిన పరిస్థితులు దాపురిస్తాయి, కొంతమందైతే శరణార్థులవ్వాల్సి వస్తుంది. విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైపోతుంది మరియు సమాజంలోని వివిధ వర్గాల వారు ఆయా విభాగాలుగా విడిపోతారు లేక తరలించబడతారు.

మానసిక రుగ్మతలు తీవ్ర రూపం దాలుస్తాయి. ప్రజలు తీవ్రమైన ఒత్తిడి, భావోద్వేగాలకు మరియు అఘాతానికి (షాక్) గురవుతారు. గతంలో ఉన్న భద్రతా స్థానంలో అభద్రత మరియు భయభీతులు పీఠమేసుకుంటాయి.

**సారాంశం:**

యుద్ధం- రోజువారీ జీవితంలోని ప్రతి విభాగాన్నీ స్పృశిస్తుంది- అది ఇంధన వనరుల నుండి మానసిక,శారీరక ఆరోగ్యాల వరకు ఏవైనా కావచ్చు. యుద్ధం కారణంగా కొద్దిపాటి ప్రయాణాలు లేక రోజువారీ కిరాణా సరుకుల కొనుగోళ్లు కూడా కష్టతరమైపోతూ ఉంటాయి. యుద్ధం ముందు - యుద్ధం తర్వాత ఉండే పరిస్థితుల్లో ఉండే భేదాలు, శాంతి స్థిరత్వాలకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. యుద్ధం- మానవజాతి ముందుండే అనేక లోతైన పోరాటాలను మనకు గుర్తుకు చేస్తుంది.

**ప్రార్థనాంశాలు:**

1) అనేక దేశాల మధ్య శాంతి సమాధానాలు నెలకొని, యుద్ధాలు అంతమగుటకు. 2) దేవుడు, ప్రపంచ నాయకులందరికీ తగిన జ్ఞానాన్ని,నడిపింపును అనుగ్రహించుటకు. 3) యుద్ధ వాతావరణం కారణంగా ప్రభావానికి గురైన కుటుంబాలకు- శాంతి సమాధానాలు మరియు పోషణలు లభించుటకు. 4) సరైన ఇంధన, ఆహార వనరుల లభ్యత మరియు ఆర్థిక స్థిరత్వాల కొరకు. 5) యుద్ధం కారణంగా వివిధ ప్రాంతాలకు తరలించబడిన వారు మరియు శరణార్థులైన వారి భద్రత, ఆవాసం మరియు పోషణ కొరకు. 6) కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్న వారందరికీ దేవుడు ఆదరణను,ధైర్యాన్ని అనుగ్రహించుటకు. 7) యుద్ధ బాధితుల శారీరక, మానసిక ఆరోగ్యాల స్వస్థతల కొరకు. 8) భావితరాల వారికి శాంతి సమాధానాలు, భద్రతలతో కూడిన భవిష్యత్తు లభించుటకు.


friends missionary prayer band Presents

FRIENDS MISSIONARY PRAYER BAND

Two Hearts One Covenant
(Young Couples Meet)

Gods Family Generation Mission

ANNUAL CAMP 2026

...a cord of three strands is not quickly broken
Eccl 4:12

Join us for a time of renewal joy and meeting in the presence of the Lord

Exciting songs inspiring messages and fun activities

May - 22nd Friday 6:00 p.m. to 8:30 p.m.
May - 23rd Saturday 9:00 a.m. to 1:30 p.m.
Only for couples with 0 to 12 years of marriage

Bethel Salem

Scan to register

For more details contact - 959 77 45 454 / 917 686 8250



# అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం



సృష్టి ప్రారంభం నుండే దేవుని మదిలో కుటుంబముంది, అందుకే ఆయన ఈ ప్రపంచాన్ని కుటుంబంతో ప్రారంభించారు. లేఖనాలన్నిటిలో మనం దేవుడు కుటుంబానికి ఎంతో ప్రాధాన్యతను ఇవ్వడాన్ని చూడగలం. ఆయన- కుటుంబాన్ని నిర్మిస్తూ, నడిపిస్తూ, దాన్ని బలోపేతం చేయడం కోసం అనేక సూత్రాలను సూచించారు.

సంఘం ఒక పెద్ద కుటుంబం- కుటుంబం ఒక చిన్న సంఘం, అన్న విషయాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. దాన్ని నిజం చేయడానికి, మనం ఉద్దేశ్యపూర్వకంగా మన కుటుంబాన్ని ప్రేమించి, పోషించి, నిర్మించవలసిన అవసరత ఎంతో ఉంది. ప్రతీ మానవుని జీవితంలో కుటుంబం యొక్క పాత్ర ఎంతో కీలకమైంది. పుట్టిన వెంటనే బిడ్డ అనుభవించే మొట్టమొదటి వాతావరణ పరిస్థితి అది. అక్కడ విలువలు పెంచబడతాయి, వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది, వ్యక్తిగత గుర్తింపుకైన పోషణ లభిస్తుంది. మనం, ఏమవ్వబోతున్నామన్న దానికి నిజమైన పునాది కుటుంబమే.

అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం నాడు మనకు ఈ సత్యం జ్ఞాపకం చేయబడుతోంది.

1993 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి వారి సాధారణ సభలో మే 15 వ తారీఖును అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంగా నిర్వహించాలని ప్రతిపాదించడం జరిగింది,1994వ సంవత్సరంలో దీన్ని అధికారికంగా వేడుకగా నిర్వహించారు. అప్పటినుండి ప్రతీ సంవత్సరం -వృత్తి -కుటుంబ జీవనాల సమతూకం, సామాజిక భద్రత, వలస జీవనం, శాస్త్ర సాంకేతికతలు, కుటుంబ శ్రేయస్సు వంటి శీర్షికలతో, ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం జరుపబడుతూ ఉంది. ప్రపంచంలోని వివిధ సమాజాల వారు, కుటుంబానికున్న ప్రాముఖ్యతను గుర్తించి, ఆయా శీర్షికల ఆధారంగా సూత్రీకరించబడిన సూత్రాల ను స్వీకరిస్తూ, తమ కుటుంబాలకు శ్రేయస్సు, క్షేమాల కొరకు పాటుపడేందుకై ఈ దినం సమాజాలను ప్రోత్సహిస్తూ ఉంది. భారతదేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ కుటుంబ వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరూ, ఒక్క క్షణం ఆగి, తమను తాము సరిచూసుకుంటూ, కుటుంబసభ్యుల మధ్య ఉన్న సంబంధబాంధవ్యాల అంశంలో సంతోష-అర్థవంతమైన జీవితాలు జీవించుటకై, ఈ వేడుక కుటుంబాలను ఆహ్వానిస్తూ ఉంది.

అనేక సంవత్సరాలుగా ఇంత చేస్తున్నప్పటికీ, చుట్టూ ఉన్న సమాజంలో చూస్తూ ఉన్నప్పుడు పరిస్థితులు వాస్తవాలకు భిన్నంగానే కనబడుతున్నాయి. కుటుంబాలే శత్రువు యొక్క ముఖ్య లక్ష్యాలైపోయాయి. కొద్ది సమయంలోనే - కొద్ది నెలలు వారాల్లోనే - వివాహ వ్యవస్థలోని సంతోషానందాలు, శాంతి సమాధానాలు మరియు కుటుంబాలు విచ్ఛిన్నమైపోతున్నాయి. కుటుంబాలు మెల్లగా హోటళ్ళుగా మారిపోతున్నాయి. వ్యక్తులు అక్కడికి వస్తూ, వెళ్లేవారిగా ఉంటున్నారు కానీ, సంబంధం కలిగి ఉన్నవారిగా, కూర్చుని సంభాషణలు జరుపుతూ, ప్రార్థిస్తూ, అనుదిన జీవితంలో జరిగే విషయాలను పంచుకునేవారిగా ఉండడం లేదు మరి యు అటువంటి సమయం ఎవ్వరికీ లేకుండా పోయింది. ఉద్యోగం, వలసల కారణంగా- ఒంటరి తల్లి లేక ఒంటరి తండ్రి పిల్లల్ని పెంచడం సర్వసాధారణమైపోయింది. అయితే అలా పెంచడాన్ని ఘనంగా, ప్రత్యేకంగా చెప్పుకోవడం ఎంతో బాధాకరం. కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమవ్వడానికి సమయలేమి ఒక పెద్ద కారణమైతే, ఒకరితో ఒకరు సమయాన్ని కలిగి ఉండకపోవడం మరొక ముఖ్య కారణం. అలాగే కుటుంబ ప్రార్థన లేకపోవడం కూడా మరొక పెద్ద కారణంగా చెప్పవచ్చు. ఎక్కువగా సంపాదించాలి, ఎక్కువగా అందివ్వాలి అనే పోటీ పరుగులో... కుటుంబంతో వెచ్చించాల్సిన సమయాన్ని, ప్రేమను డబ్బు

మింగేస్తూ ఉంది. కుటుంబం పోషణ కోసమే మనం కింద మీద పడుతూ, పరిగెడుతూ ఉంటాం. అయితే అలా చేసే ప్రయత్నంలో, మనం ఆత్మీయత-భావనలపరంగానూ కుటుంబాన్నే కోల్పోతూ ఉన్నాం.

అసలైన సత్యాల వైపు వెనుతిరిగి చూసుకోవాల్సిన సమయమిది. తద్వారా- కలిసి భోజనం చేయడం, కలిసి ఆహ్లాదకరమైన సమయాన్ని కలిగి ఉండటం, కేరింతలు సంతోషానందాల సమయాన్ని కలిగి ఉండటం, కథలు చెప్పుకోవడం, ఒకరు చెప్పేది మరొకరు ఆసక్తితో వినడం, అందరం కలిసి సంఘానికి వెళ్ళటం, దినాన్ని ప్రార్థనతో ముగించడం అనే శక్తివంతమైన, సరళమైన అలవాట్లకు తిరిగి వెళ్ళవలసిన సమయమిది. మన కుటుంబాలు, దేవుని సన్నిధి, శాంతి సమాధానాలతో నిండి ఉండాలంటే- మనం మన సంబంధబాంధవ్యాలలోకి, మన అనుదిన జీవితాల్లోకి ఆయన్ను తప్పక ఆహ్వానించాలి. మన ఇల్లు కేవలం ఆవాసం గా మాత్రమే కాక, దేవుని సన్నిధికి కేంద్రంగా ఉండాలి. అప్పుడే అక్కడ ప్రేమ వ్యక్తపరచబడుతుంది, క్షమాపణ ఆచరించబడుతుంది, క్రీస్తు ఘనపరచబడతాడు. ఎప్పుడైతే కుటుంబాలు బలపడతాయో, సంఘం బలపడుతుంది. ఎప్పుడైతే సంఘం బలపడుతుందో, సమాజం రూపాంతరతను సంతరించుకుంటుంది.

మన కుటుంబాలలో ఆరాధనా బలిపీఠాలను పున:నిర్మించడానికి మరియు సంతోషానందాల ఐక్యతను పునరుద్ధరించడానికి, మేల్కొల్పుతో కూడిన నిర్ణయాన్ని నేడు తప్పక తీసుకుందాం.

## ప్రార్థనాంశాలు

1. కుటుంబం పట్ల దేవునికున్న ప్రాథమిక ఆకృతిని బట్టి మరియు దేవుడు మనకిచ్చిన కుటుంబమనే బహుమానాన్ని బట్టి ఆయన్ను స్తుతించండి.
2. కుటుంబసభ్యులందరి మధ్య ఐక్యత, ప్రేమ, సానుకూల అవగాహనలు ఉండుటకు.
3. కుటుంబంలో తునాతునకలైన బంధాలు పునరుద్ధరించబడుటకు మరియు మానసిక గాయాల స్వస్థత కొరకు.
4. కుటుంబంలో నెలకొని ఉన్న శాంతి సమాధానాలకు వ్యతిరేకంగా రూపించబడుతున్న శత్రువు ప్రణాళికలు కొట్టివేయబడుటకు.
5. తీరికలేని సమయం, పరిస్థితుల మధ్య సైతం- కుటుంబంగా కలిసి కొంత సమయాన్ని వెచ్చించే అవకాశాలకై దేవుని వేడుకొనండి.
6. ప్రతి కుటుంబంలో- కుటుంబ ప్రార్థనా సమయం, వ్యక్తిగత బైబిల్ ధ్యాన సమయాల పునరుద్ధరణకై ప్రార్థించండి.
7. పిల్లల పెంపకం విషయంలో దేవుడు తల్లిదండ్రులకు తగిన జ్ఞానాన్ని అనుగ్రహించుటకు.
8. కుటుంబసభ్యులందరి మధ్య బలమైన-లోతైన, ఆహ్లాదకర సంభాషణలు మరియు భావావేశ, సంతోషానందాలతో కూడిన సంబంధబాంధవ్యాలు నెలకొనియుండుటకు.
9. కుటుంబంగా కలిసి జీవించటానికి అడ్డంకిగా మారుతూ సమయాన్ని దొంగిలిస్తున్న మరియు కుటుంబం నుండి పరధ్యానానికి గురి చేస్తున్న అనేక అంశాలను దేవుడు తొలగించుటకు.
10. ప్రతి ఇల్లు దేవుని సన్నిధి మరియు సంతోషాలతో నిండిన “చిన్న సంఘం” లా మారునట్లు ప్రార్థించగలరు.

## ఘన విమోచకుడు

రాజస్థాన్ రాష్ట్ర ఖేర్వాడ మిషన్ ఫీల్డ్‌లోని భతియా గ్రామ కొత్త విశ్వాసురాలైన సాజన్ బెన్, గతంలో అనేక సంవత్సరాలుగా దురాత్మచేత పీడించబడుతూ ఉండేది. ఆ దురాత్మ నుండి విడుదల పొందుటం కోసం, ఆమె కుటుంబసభ్యులు అనేకమంది డాక్టర్లు మంత్రవాదులను దర్శించారు అయినప్పటికీ ఎటువంటి ఉపశమనమూ లభించలేదు. చివరికి వారు ఒక పూజారి సలహా మేరకు కాల్చిన ఇనపచువ్వతో ఆమె నుదుటిపైన, నోటి పైన ముద్రలు వేయించారు. అయితే ఆ దురాత్మ ప్రభావం తక్కువ కాకపోగా, మరింతగా పెరిగిపోయింది. నిరాశా నిస్పృహలో మధ్య ఆమె తల్లిదండ్రులు ఆమెను బతియా ఆరాధన తీసుకొచ్చారు. అక్కడి స్థానిక సువార్తికుడు- అతని భార్య, లోతైన భారంతో ఆమె కొరకు ప్రార్థించగా, దేవుడు తన మహా కృపతో ఆమెను దురాత్మబారి నుండి సంపూర్ణంగా విమోచించారు మరియు అత్యద్భుతంగా, ఆమెకున్న కాలిన గుర్తులు కూడా మాయమయ్యాయి. నేడు ఆ కుటుంబమంతా విశ్వాసంతో ఘన విమోచకుని ఆరాధనకు హాజరవుతోంది. దేవునికి మహిమ కలుగును గాక!

మే

1

శుక్రవారం

## Happy Birthday

బాబు బెంజమిన్, శ్రీమతి సిప్పోరా జీవరత్నం బిరో, శ్రీమతి ప్రసోంసిత ఎఫ్రాయిం మల్లి, పి.జె. మనోజ్, శ్రీమతి కొంకణి సుమిత్రాబెన్ క్రిస్టియన్, జె. జాన్ పెనిన్, ఆర్. కింగ్స్ లివింగ్స్టన్

# జమ్ము

## బషోలి

### అరుణ్ ఘంట & రేణు ఘంట

స్తుతి: దేవుని కృపలో నిర్వహించబడుతున్న రాత్రి కూడికలు సజావుగా కొనసాగుతున్నాయి. పరిచర్యకు కొత్తగా ఏర్పడిన నాలుగు పరిచయాల ను బట్టి. తీవ్ర కడుపు నొప్పితో బాధపడిన బర్నాల గ్రామ సుజా దేవికి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. దేవుని జోక్యంతో దదాల గ్రామ మోహన్ చంద్‌కు టిబి నుండి స్వస్థత కలుగగా వారి కుటుంబం వారు సువార్తకు స్పందిస్తున్నారు. తద్వారా అక్కడ పరిచర్య చేయడానికి నూతనోత్సాహం లభించింది.

ప్రార్థన: రోడ్డు ప్రమాద గాయాల నుండి జస్టిన్ మరియు అతని భార్య స్వస్థత కొరకు. నూతన విశ్వాసి రేణుక సాతాను కబంధహస్తాల నుండి విడుదల కలుగుటకు. మధుకు ఉన్న భౌతిక వనరుల అవసరాలన్నీ తీర్చబడుటకు. బసోలి ఫీల్డ్‌లో ఉన్న దురాత్మ అంధకార శక్తుల ప్రభావాన్ని దేవుడు అణిచివేసి, క్రొత్త ద్వారాలు తెరచుటకు. సువార్త విన్న వారందరూ యేసే నిజమైన దేవుడని నమ్మి, ఆత్మీయంగా ఎదుగుటకు.

## రాంనగర్

### జాన్ ఎజుంగ్ & లిబేణీ జామి

స్తుతి: దేవుని కృపతో కర్ని, మజిరి గ్రామాల పరిచర్యకు రెండు కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. ఎటువంటి అవరోధాలూ లేకుండా రాత్రి మరియు ఇతర కూడికలు కొనసాగుతున్నాయి. దైవాశీర్వాదంతో ఒక క్రొత్త ఆరాధనా బృందం స్థాపించబడింది. గతంలో నష్టాలలో ఉన్న నీతూ, వంశీలాల్ వ్యాపారం దైవ కృపతో పుంజుకుంది. దేవుడు- ఖుషి, బిహి, కాలేబ్, ఏంజెల్‌కు బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలను అనుగ్రహించారు.

ప్రార్థన: రాజ్ కుమార్, సోమాదేవి, నతాంష, ఆంచ్ మరియు సత్య సామాజిక, ప్రభుత్వ ఒత్తిడిల నుండి బయటపడి క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించుటకు. నరాల బలహీనత, కీళ్లవాతం నుండి సత్య స్వస్థతకై. క్రైస్తవ విశ్వాసానికి అవరోధాలు కలిగిస్తున్న రాజకుమార్ గారి భార్య మరియు పోతి రాజు మారుమనస్సు కొరకు. శ్రమలను ఎదుర్కొంటున్న మధు కుటుంబం విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు, వారింట్లో నిర్వహించబడుతున్న ఆదివార ఆరాధనకు అవాంతరాలు ఎదురవ్వకుండుటకు.

మే
2
శనివారం

## Happy Birthday

శ్రీమతి లిసా పీటర్ అరులానందం, గాడ్విన్ కిరుబాకరన్, సునీల్ కుమార్, సుశీల్ హెంబ్రోమ్, లతాబాయ్ కవపావ్రా

## సాంబ

### సర్కార్ రమేష్ భాయ్ & సునీతా బెన్

స్తుతి: దేవుని కృపతో హర్నియా, దిరివ గ్రామాలలో సువార్తను ప్రకటించాం. దైవ ప్రమేయంతో మధుదేవి అనే కోయ గ్రామస్థురాలు, వివాహమైన 5 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చింది. రేడియా కలన్, కదర్పూర్‌లలో ఆగిపోయిన ఆరాధనలు తిరిగి ప్రారంభించబడ్డాయి. ధిరివ గ్రామ గుజ్జర్ ముస్లిం కుటుంబాలు సువార్తకు స్పందిస్తున్నాయి.

ప్రార్థన: సుంగువాలి, పొంగువాలి, థైని, విజయపూర్, కులియన్, సకరినియా గ్రామాలలో–ఆరాధనలు తిరిగి ప్రారంభించబడుటకు. సువార్తకు స్పందిస్తున్న పత్వాల్, భగత్ ప్రజా సమూహాల వారు క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించుటకు. ఈ ఫీల్డ్‌లో తీవ్రంగా ఉన్న క్రైస్తవ వ్యతిరేకతను దేవుడు అణచివేయుటకు. క్రైస్తవ విశ్వాసానికి అవరోధాలు కలిగిస్తున్న వారందరూ క్రీస్తు ప్రేమను రుచి చూడగలుగుటకు.

## నరోత్

### సియాన్ లున్తాంగ్ జౌ & లింగ్నె హోయ్

స్తుతి: ప్రార్థన ద్వారా పైల్స్ వ్యాధి నుండి సమన్ స్వస్థత పొందాడు. స్వచ్ఛందంగా పరిచర్య చేయడానికి ముందుకొచ్చిన పీటర్, సోనియాను బట్టి. సుంవా గ్రామంలో సువార్తకై ద్వారాలు తెరవబడినందుకు. వ్యాపారంలో నష్టం కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించిన పరాస్‌ను దేవుడు కాపాడారు.

ప్రార్థన: దేవుడు-కత్తూర్ ప్రాంతంలో నివసిస్తున్న గుజ్జర్, వాల్మీకి తెగల మధ్య ఫలభరితమైన పరిచర్యను అనుగ్రహించుటకు. మన యవ్వన విశ్వాసులందరూ దుష్ట సహవాసాన్ని వీడి, ఆత్మీయంగా ఎదుగుటకు. ఇక్కడ నాయకత్వ శిక్షణా కేంద్రాన్ని నిర్మించడానికి తగిన స్థలాన్ని దేవుడు అనుగ్రహించుటకు. క్రీస్తును బహిరంగంగా విశ్వసించడానికి భయపడుతున్న 9 కుటుంబాల కొరకు.

## ప్రార్థనా శక్తి

ఉత్తరాఖండ్ రాష్ట్ర, నానక్ మత్తా మిషన్ ఫీల్డ్‌లోని మతియా గ్రామానికి చెందిన బల్విందర్ సింగ్ అనే విశ్వాసి ఎం.కాం పూర్తి చేశాడు. ఉద్యోగాన్వేషణలో నాలుగు సార్లు ఫిట్నెస్ పరీక్షలలో విఫలమవడంతో, అతను పూర్తిగా నిరాశలోకి కృంగిపోయాడు. ఈ కష్టతరమైన పరిస్థితిలో అతను ఎడతెగక దేవుని ప్రార్థించడంతో, దేవుడు అతని ప్రార్థనకు జవాబిచ్చారు. అతనికి ఇండియన్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం లభించింది. అందుకు కృతజ్ఞతగా అతను తనకు తెలిసిన వారందరికీ దేవుని సువార్తను, తన సాక్ష్యాన్ని పంచుకుంటూ దేవుని నామాన్ని మహిమ పరుస్తున్నాడు.

**మే 3**
**ఆదివారం**

## Happy Birthday

సి. విక్టర్ జయశీలన్, శ్రీమతి షీలా షణ్ముగం, వి.పి. జె బరాజ్ శామ్యూల్, శ్రీమతి సరల్ ఝాన్సీ రాణి జస్టిన్. వై. ఎం. విను, శ్రీమతి ఆనంది శంకర్. ఎం., సబీనా ముర్ము

## బసంత్ ఘర్

### కుల్దీప్ సింగ్ & గురుప్రీత్ కౌర్

స్తుతి: దేవుని కృపతో, మాల్టా గ్రామ విశ్వాసులు చర్చిని నిర్మించుకున్నారు మరియు నిమ్బాల గ్రామస్థులు డే కేర్ సెంటర్ కోసం కొంత స్థలాన్నిచ్చారు. స్వచ్ఛంద సేవకులుగా కొత్తగా ముగ్గురు మన మిషన్ బృందంలో చేరారు. బసంత్ గ్రామంలో ఒక కొత్త ఆరాధనా కేంద్రం ప్రారంభమై తద్వారా సువార్తకు మరొక ద్వారం తెరవబడింది. రోడ్డు ప్రమాదం నుండి మన మిషనరీలకు దైవ కాపుదలను బట్టి. యేసుక్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న 4 గురిని బట్టి.

ప్రార్థన: చైల్డ్ డే కేర్ సెంటర్ త్వరగా నిర్మింపబడుటకు, తద్వారా అనేక కుటుంబాలు ఆశీర్వదించబడుటకు. చర్చి నిర్మాణ అనుమతులన్నీ త్వరగా లభించి, నిర్మాణం సకాలంలో పూర్తవుటకు. స్త్రీల, పురుషుల చిరు ప్రార్థనా బృందాలన్నీ అవరోధాలు లేకుండా కొనసాగుటకు. కొత్తగా ప్రారంభమైన మిషన్ ఫీల్డ్‌లో ప్రభావవంత పరిచర్య జరుగుటకు, తద్వారా అనేక ఆత్మలు రక్షించబడుటకు.

## హిమాచల్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణీ దేవి

స్తుతి: దేవుని కృపతో రెండు క్రొత్త గ్రామాలకు సువార్త ప్రకటించబడింది. టైఫాయిడ్ నుండి డోలు, దక్ష్ లోటూ; తీవ్ర తలనొప్పి నుండి సోమాదేవికి; శ్వాస సంబంధిత సమస్య నుండి కాజల్ కుమారునికి ప్రార్ధన ద్వారా స్వస్థతలు కలిగాయి. దేవుని కృపతో, రుణభారం నుండి పప్పు కు విడుదల. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన రేఖను బట్టి.

ప్రార్థన: 6 నెలల గర్భిణియైన ప్రీతి కి తీవ్ర రక్తస్రావం అవుతున్నందున, సుఖ ప్రసావం కొరకు ప్రార్థించండి. చెవి పోటు నుండి ఏంజెల్ స్వస్థతకు. మన మిషనరీ ప్రభాషిణి మరియు సునీతకు సుఖ ప్రసవం కొరకు. బసంత్ పూర్ లో చర్చిని నిర్మించగలుగుటకు. విశ్వాసంలో జారి పోయిన వారందరి ఉజ్జీవం కొరకు మరియు క్రొత్త వారందరూ విశ్వాసంలో స్థిరంగా ఎదుగుటకు.

మే
4
సోమవారం

## Happy Birthday

శ్రీమతి హెప్సిబా సైరస్ శామ్యూల్, శ్రీమతి లీగిరి గోల్డెన్ ఇన్బరాజ్, శ్రీమతి సీతా ఐజక్. ఆర్. పి. జెబకుమార్, శ్రీమతి రౌత్ జెషోదాబెన్, అనిల్ కుమార్, నిరంజన్ కుమార్

# పంజాబ్

## భటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుతాబతి పాణి

స్తుతి: కుటుంబ సమస్యల కారణంగా భర్త నుండి దూరమై, దేవుని కృపతో తిరిగి భర్తను చేరిన సుఖ్ శేయిన్. మన్‌ప్రీత్ కౌర్, పూజారాణి, సోనియారాణీ దురాత్మలబారి నుండి విడుదల పొందినందుకు. పక్షవాతం బారిన పడ్డ ప్రతిభా కౌం , ప్రార్థన ద్వారా కోలుకుంటున్నారు. తీవ్రమైన కుక్క కాటుకు గురైన వీర్పాల్ కౌర్ కు స్వస్థతను బట్టి. వెన్నెముక సమస్య నుండి వీర్ బల్ తల్లి గారికి స్వస్థతను బట్టి. ఘోర రోడ్డు ప్రమాదంలో జ్యోత్ వీర్ మరణాపాయం నుండి అద్భుతంగా రక్షించబడ్డాడు.

ప్రార్థన: థైరాయిడ్ సమస్య నుండి జస్ప్రీత్‌కు, కిడ్నీ సమస్య నుండి ధరంసింగ్‌కు స్వస్థత కలుగుటకు. మత్తు పదార్థాల బానిసత్వం నుండి రాణి కౌర్ కుమారుని విడుదల కొరకు. స్థానిక సువార్తికులుగా పరిచర్య చేయడానికి తగిన వారిని దేవుడు లేపుటకు. రోడ్డు ప్రమాదంలో కుమారుని కోల్పోయిన సీమ ఆదరణ కొరకు మరియు ఆమె భర్తకు మద్యపాన బానిసత్వం నుండి విడుదల కలిగి, కుటుంబంలో శాంతి సమాధానాలు నెలకొని ఉండుటకు. నిర్వహించబోతున్న కార్యక్రమాలన్నీ దైవ కృపలో సజావుగా కొనసాగుటకు.

## అమృత్‌సర్

### చిత్తరంజన్ టాండి & తేజస్విత బేబర్త

స్తుతి: దేవుని కృపలో హాసియానగర్ లో కొత్తగా ప్రారంభమైన ఆరాధన కేంద్రం. పక్షవాతం నుండి రాజ్ కౌర్ కు, తీవ్ర రక్తస్రావం నుండి కమల్జిత్ కౌర్‌కు స్వస్థతను బట్టి. గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న జాకబ్ మసీహ్ కు ప్రార్థనల ద్వారా స్వస్థత కలిగింది. యేసే రక్షకుడని బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధపడుతున్న ఏడుగురు.

ప్రార్థన: కణితితో బాధపడుతున్న అంజు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న సుక్వీందర్ కు స్వస్థతలు కలుగుటకు. దేవుడు- కవల్ జిత్, గంగాదీప్, సోనియా, మణిదీప్, సునీత, హర్‌ప్రీత్ లకు బిడ్డలను అనుగ్రహించుటకు. గత 9 నెలలుగా మన మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య చేసిన జీవన్ సింగ్, క్షేమంగా తన కుటుంబాన్ని కలుసుకొనుటకు. దేవుడు- సుమన్ కుమార్, పూజా కౌర్, జసన్ దీప్‌కు తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు. దేవుడు- మణి, డ్యానేష్,షేర్ సింగ్ లకు తగిన ఉద్యోగాలను అనుగ్రహించుటకు.

మే

5

మంగళవారం

## Happy Birthday

బి. స్టీఫెన్ జయశీలన్, శ్రీమతి జెస్సీ జీవ ప్రభ డేవిడ్, శ్రీమతి మెబెల్ వసంత కుమారి బాబరాజ్, ఆర్. పుష్పరాజ్, ఎస్. భరణిధరన్

## అహ్మద్‌ఘర్ నుండి

### కృపా రక్షణ బర్రె & షెకీన

స్తుతి: జెండాలి గ్రామంలో ఒక కొత్త ఆరాధనా బృందాన్ని స్థాపించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. దేవుడు మన్జీత్ కు ఒక కొత్త గృహాన్ని అనుగ్రహించారు. కుటుంబసభ్యుల ప్రార్థన ద్వారా రమణ్ కు మద్యపాన బానిసత్వం నుండి విడుదల కలిగి అతను శ్రద్ధగా మందిరానికి హాజరవుతున్నాడు. దైవ కృపతో ఈ మిషన్ ఫీల్డ్‌లో నిర్వహించబడిన మూడు రోజుల ఉపవాస ప్రార్థన సజావుగా జరిగింది, అందరూ దైవ ప్రత్యక్షతను అనుభవించగలిగాం.

ప్రార్థన: పక్షవాతం నుండి అలోక్ కు, టిబి నుండి అర్జున్ కు స్వస్థతలు కలుగుటకు. రాజ్కోట్, రాహిర్‌లలో ఉన్న విశ్వాసులందరూ విశ్వాసంలో బలపడి, సాక్ష్య జీవితాలు జీవించుటకు. దురాత్మ బారి నుండి మన్‌ప్రీత్ విడుదల కొరకు. నిర్వహించబోతున్న విబిఎస్ కార్యక్రమాల కొరకు, వీటికి వందలాది మంది చిన్నారులు హాజరై దైవ వాక్యాన్ని నేర్చుకోగలుగుటకు.

## మొగ

### కొంకణి సంపత్ భాయ్ & రౌత్

స్తుతి: మూత్రాశయంలో కణితులతో బాధపడిన- సునీత, మాళిగ, సోమాలకు ఉపవాస -నిరంతర ప్రార్థనల ద్వారా సంపూర్ణ స్వస్థత పొందారు. క్రొత్త స్వచ్ఛంద పరిచారకులుగా వచ్చిన కమల్దీప్ కౌర్, రీనా దేవి ను బట్టి. దురాత్మ బారి నుండి రాజీకి విడుదల కలిగింది. వివిధ సంఘాలకు చెందిన పరిచారకులు మరియు యవ్వనస్థులు మన పరిచర్యకు ఆసక్తితో గొప్ప సహాయ సహకారాలు అందిస్తున్నారు.

ప్రార్థన: ధరంకోట్ ప్రాంతంలో చైల్డ్ డే కేర్ సెంటర్ ను స్థాపించగలుగుటకు. జక్రో, సేదెక్, జలాలాబాద్ ప్రాంతాలలో క్రొత్త ప్రార్థనా బృందాలను ప్రారంభించగలుగుటకు. మద్యపాన బానిసత్వం నుండి సోనీ సింగ్, అమన్ సింగ్ దాస్, జనా సింగ్, మాగా సింగ్ విడుదల కొరకు. నిర్వహించబోతున్న పరిచర్యా సంబంధిత కార్యక్రమాలన్నీ సజావుగా జరుగుటకు, వాటిలో స్థానిక సువార్తికులు మరియు విశ్వాసులందరూ ఆసక్తితో పాల్గొనుటకు.

మే 6

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## Happy Birthday

శ్రీమతి ఇ. క్రిస్టీ రాజన్, సంధ్యా నాయక్, డి. శాంరాజ్, శ్రీమతి విమల డైసీ జాన్ పాల్ హారిస్, మెర్సీ నెమలి-యాన్‌మవి

# ఉత్తరాఖండ్

## బజ్పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కోకణి సుమిత్ర బెన్

స్తుతి: తీవ్ర రోడ్డు ప్రమాద నుండి ఆకాంక్షకు దైవకాపుదులను బట్టి. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆరు నెలల బిడ్డకు స్వస్థతను బట్టి. దేవుని కృపతో రోమాకు దురాత్మ బారి నుండి విడుదల కలిగింది. రాంవతి, సావిత్రి దేవి, సోనావతి లు విశ్వాసంలోకి తిరిగి వచ్చారు. కడుపులో కణితి నుండి వన్షిక కు స్వస్థత కలిగింది.

ప్రార్థన: షుగర్ వ్యాధి నుండి గీతకు, పైల్స్ వ్యాధి నుండి సోనాల్ కు స్వస్థత కొరకు. దురాత్మ బంధకాల నుండి కనక్ విడుదలకై. మద్యపాన బానిసత్వం నుండి కిషన్ సింగ్ విడుదలకై. అనేక ఆటుపోట్ల మధ్య జీవిస్తున్న ధారాసింగ్ కుటుంబం, నిరుత్సాహాన్ని వీడి విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. తల్లిని కోల్పోయిన సోహిని ఆదరణ కొరకు.

## నానక్‌మట్ట

### రామస్వామి జెరోం & ఆంథోనీ రాజం

స్తుతి: దేవుని కృపతో మూడు క్రొత్త కుటుంబాలు ఆరాధనకు హాజరవుతున్నాయి, తద్వారా సంఘంలో ప్రోత్సాహభరిత సంతోషానందాలు నిండాయి. విశ్వాసంలో జారిపోయిన రేణు, పశ్చాత్తాప హృదయంతో ప్రభువును తిరిగి చేరుకుంది. విష జ్వరంతో బాధపడిన పచ్‌పేడా గ్రామ, పరి కి ప్రార్థన ద్వారా స్వస్థత కలిగింది. దురాత్మబారి నుండి సుతేందర్ కు దైవిక విడుదల ను బట్టి. ప్రార్థన ద్వారా విశ్వాసులైన రమణదీప్ కౌర్, సిమ్రన్ కౌర్ లకు ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయి.

ప్రార్థన: గుండె కవాటాల మూసుకున్న సమస్యతో బాధపడుతున్న బల్‌జిత్ కు మరియు ఎముక పగుళ్ళతో బాధపడుతున్న భజన్ కౌర్ స్వస్థతకై. మానసికరుగ్మత నుండి ఏంజెల్, భావనకు మరి యు రక్తహీనతతో బాధపడుతున్న సెల్వజ్యోతి స్వస్థత కొరకు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న 13వ సంవత్సరాల విశ్వాసి చిరు సంపూర్ణ స్వస్థత కై. నిర్వహించబోతున్న అన్ని ఆత్మీయ కార్యక్రమాలూ సజావుగా కొనసాగుటకు.

**మే**
**7**
**గురువారం**

## Happy Birthday

శ్రీమతి గుణసెల్వి ఫ్లోరెన్స్ సుదర్శన్, సమరేంద్ర సింగ్, జె. డానియేల్ అరుల్‌మణి, కుమారవేల్.ఎస్., శ్రీమతి నహోమి రాజం సుయ్ ఘనియా, శ్రీమతి మేనగ గోపికృష్ణన్

## కిచ్చా

### బిబాబా పాణి &బితిక నాయక్

స్తుతి: ప్రార్థన ద్వారా కిడ్నీలో రాళ్ల సమస్య నుండి పూరన్ సింగ్ కు స్వస్థత. ఒకరు యేసుక్రీస్తును అంగీకరించారు. దేవుడు మన విశ్వాసులకు మంచి ఫలసాయాన్ని అనుగ్రహించారు. లాల్పూర్ గ్రామ పరిచర్యకై కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. మన విశ్వాసులకు, మిషనరీలకు దేవుడు అందిస్తున్న స్వస్థతలు మరియు భద్రతలను బట్టి.

ప్రార్థన: ఈ ఫీల్డ్‌లో ఉన్న అడ్డంకులన్ని తొలగి పోవుటకు, తద్వారా విశ్వాసులలో నెలకొని ఉన్న భయాలన్నీ పారద్రోలబడుటకు మరియు వారందరూ విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. ఆపివేయబడిన ఆరాధనా కేంద్రాలన్నీ తిరిగి ప్రారంభించుటకు తగిన వాతావరణాన్ని దేవుడనుగ్రహించుటకు. విశ్వాసులు ఇళ్లవద్దనూ ఆరాధనలను నిర్వహించగలుగుటకు.

## దినేష్‌పూర్

### శివకుమార్ & సుశీల మారక్

స్తుతి: దేవుని కృపతో మూడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. నోటి క్యాన్సర్ నుండి రాంకలి కి స్వస్థత కలిగింది. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన సురేష్ కు కాలు ఫ్రాక్చర్ నుండి స్వస్థత. దేవుని కృపతో రోడ్డు ప్రమాద గాయాల నుండి కపిల్ కు సంపూర్ణ స్వస్థత కలిగినందుకు.

ప్రార్థన: గర్భస్థ పిండ ఎదుగుదల తక్కువగా ఉన్న ముస్కాన్ సుఖ ప్రసవం కొరకు. నరాల బలహీనత నుండి జ్యోతి కి, కాలేయ అధిక కొవ్వు వ్యాధి నుండి బల్జిత్ కు స్వస్థతలు కలుగుటకు. మద్యపాన బానిసత్వం నుండి అనిల్, దిలీప్ లో విడుదల కొరకు. దేవుని పట్ల విశ్వాసం చూపుతున్న యవ్వనస్థులందరి రక్షణ కొరకు మరియు వారందరూ క్రమం తప్పకుండా సంఘ కార్యక్రమాలన్నిటికీ హాజరవుటకు.

## అద్భుతాలు చేసే దేవుడు

పంజాబ్ రాష్ట్ర అహ్మాద్‌నగర్ మండి ఫీల్డ్‌లోని రోకిత గ్రామంలో నివసించే మన్‌ప్రీత్ కు, రాజ్‌వీర్ అనే 3 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. పుట్టుకతోనే అతని మానసికస్థితి బాగుగా లేదు మరియు అతని కుడి చెయ్యి మొద్దుబారిపోయి ఉండేది. దానితో ఆ కుటుంబమంతా తీవ్రమైన కృంగబాటులో ఉండేది. ఆ నిరాశాకర పరిస్థితిలో వారు తమ బిడ్డ కొరకైన ప్రార్థనకై సంఘానికి తీసుకురాగా, ఆ కుటుంబసభ్యులతో పాటు విశ్వాసులందరూ ఉపవసించి దేవునిపై నమ్మకం నుంచి ఆ బిడ్డ స్వస్థతకై ప్రార్థించారు. తన అపారమైన కృప కనికరాలతో చిన్నారి రాజ్‌వీర్ ను దేవుడు ముట్టి స్వస్థపరిచారు. నేడు ఆ బిడ్డ నడగలుగుతోంది, మాట్లాడగలుగుతోంది. దానితో ఆ కుటుంబంలో సంతోషానందాలు నిండాయి. ఈ అద్భుతాన్ని చూసిన ఆ గ్రామస్థులు, క్రీస్తు ద్వారా స్పృశించబడి, ఆయనయందు నమ్మిక ఉంచుతున్నారు. మన దేవుడు, నిజంగా అద్భుతాలు చేసే దేవుడు.

**మే**
**8**
**శుక్రవారం**

## Happy Birthday

వై. జస్టీన్, శ్రీమతి నిరోపమ ఖోస్లా నాథన్ కుమార్

# హర్యానా

## ఫతేహాబాద్

### డేవిడ్ ఎస్ & జెబ గ్రేస్

స్తుతి: క్రొత్తగా మన సంఘానికి హాజరవుతున్న ఏడు కుటుంబాలు. తద్వారా సంఘంలో నూతనోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. దేవుని జోక్యంతో రాకేష్ కు పొగాకు మద్యపాన బానిసత్వాల నుండి విడుదల కలిగింది. రింకి కుటుంబంలో దేవుడు అనేక అద్భుతాలు చేశారు,తద్వారా వారికి అనేక సమస్యల నుండి విడుదల కలిగి కుటుంబంలో శాంతి సమాధానాలు నెలకొన్నాయి. పక్షవాతంతో బాధపడుతున్న ప్రకాష్ స్వస్థత పొందుకున్నాడు.

ప్రార్ధన: దేవుడు గోపాల్‌కు తగిన జీవిత భాగస్వామిని అనుగ్రహించుటకు. హిస్త్రావన్ కలన్, పతియూ కాలనీ, కుసుంబి, జన్సాల్ గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి తగిన స్థలాల ను దేవుడనుగ్రహించుటకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న విజయ్ అనే మన విశ్వాసి యొక్క ముగ్గురు బిడ్డల స్వస్థత కొరకు. షుగర్ వ్యాధి నుండి దేవిలాల్ కు, శ్వాస సమస్య నుండి విమలికి, హృద్రోగ సమస్య నుండి కోమకు స్వస్థత కలుగుటకు. దేవుడు, సీమను సంతన ప్రాప్తి బహుమానంతో ఆశీర్వదించుటకు. సోను సింగ్, మంగ, నజర్, జెస, రాంకుమార్, బిబి, బాబు లకు మద్యపాన బానిసత్వం నుండి విడుదల లభించుటకు.

## జీవన్ నగర్

### ఆలియాకిం జెన & దీపిక రేఖ

స్తుతి: ప్రార్థనల ద్వారా దేవుడు సులోచన-ప్రకాష్ కుటుంబానికి చక్కటి బాబును అనుగ్రహించారు. గత సంవత్సర కాలంగా టిబి వ్యాధితో బరువు కోల్పోతున్న మన మిషనరీ దీపికకు స్వస్థత, ఆయన కృపతో సమయానికి సీఎంసి- వెల్లూరులో తగిన చికిత్స దొరికింది, డాక్టర్లు పరీక్షించి ఆమె స్వస్థతను ధ్రువీకరించి, డిశ్చార్జ్ చేశారు.

ప్రార్థన: జీవన్ నగర్ ఫీల్డ్‌లో సువార్తకి అనేక ద్వారాలు తెరువబడుటకు. నిర్వహించబోతున్న ఆత్మీయ కార్యక్రమాలన్నీ సజావుగా కొనసాగుటకు. మద్యపాన బానిసత్వం నుండి హర్షిత్ సింగ్ విడుదల కొరకు. ఇదే విధమైన బంధకాలలో బంధించబడి ఉన్న ఈ ప్రాంత యవ్వనస్థుల విడుదల, మారుమనస్సు కొరకు.

మే
9
శనివారం

## Happy Birthday

శ్రీమతి ముత్తు సెల్వి సెంథిల్ కుమార్,
వఘేరా ప్రమోద్‌కుమార్ ధర్మాభాయ్

## కలన్‌వాలి

### అనిల్ భాయ్ & గన్విత్ కల్పన

స్తుతి: గత మూడు సంవత్సరాలుగా అంతు తెలియని అనారోగ్యంతో బాధపడుతున్న ఇందూ బెన్ కు డాక్టర్ల వలన, పూజల వలన స్వస్థత లభించలేదు కానీ, దేవుని యందు విశ్వాసం, ప్రార్థనల ద్వారా సంపూర్ణ స్వస్థత పొందుకుంది. అనారోగ్యం కారణంగా భర్త అనాదరణకు గురై, గెంటి వేయబడిన కుల్దీప్ కౌర్ కు ప్రార్థన ద్వారా సంపూర్ణ స్వస్థత - భర్తతో సమకూర్పు లభించినందుకు. పంగు గ్రామ సద్గురు సింగ్ ఉద్యోగం కోసం ఉపవాసంతో ప్రార్థించగా, దేవుడు చాలా మంచి ఉద్యోగాన్ని అనుగ్రహించారు.

ప్రార్థన: టిబి నుండి కొత్త విశ్వాసి రాజ్ కౌర్ కు, గత 17 సంవత్సరాలగా అజీర్తి వ్యాధితో బాధపడుతున్న సుబా కటారియాల స్వస్థత కొరకు. విశ్వాసంలో జారిపోతున్న ఓథాన్, కలన్‌వాలి, అసిర్ గ్రామాల విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. మనస్పర్థల నేపథ్యంలో వేర్వేరుగా జీవిస్తున్న పోహత్ సింగ్ దంపతుల సమకూర్పు కొరకు.

## బర్వాలా

### మింటు కుటుం & సుబ్రభాగ్

స్తుతి: రోడ్డు ప్రమాదం నుండి రాంరతి కు దైవ కాపుదలను బట్టి. పొట్ట సంబంధిత సమస్యతో ఎంతో కాలంగా ఆహారం తీసుకోలేకపోతున్న గోపి పూర్ గ్రామ విశ్వాసి అమర్ జీత్ కు దైవ స్వస్థతను బట్టి. మద్యపాన బానిసత్వం నుండి రమేష్ కు విడుదల కలిగి, అతనిప్పుడు కుటుంబంతో సహా, పూర్ణ విశ్వాసంతో సంఘానికి హాజరౌతున్నాడు.

ప్రార్థన: మానసిక రుగ్మత -దురాత్మ బారి నుండి సానియన్ గ్రామ అంజు విడుదల కొరకు. కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న చిన్నారి ఆశిష్ స్వస్థతకై. మానసిక కృంగుదలతో బాధపడుతున్న నరేందర్ కొరకు. నిర్వహించబోతున్న సంఘ పెద్దల, యవనస్థుల, స్త్రీల కూడికలన్నీ దైవకృపతో అనేకులకు ఆశీర్వాదకరం అవుటకు.

మే
10
ఆదివారం

## Happy Birthday

కెన్నెత్ కరియప్ప, శ్రీమతి రత్నమ్మ సంధ్యా నాయక్, శ్రీమతి జెయ గౌరి సిబి సెల్విన్, శ్రీమతి శాంతమ్మల్ జాన్సన్, శ్రీమతి చరణి దిహే, వుంబియాక్ లాల్, జి. హెన్రీ సాలోమోన్, శ్రీమతి షీబా పుష్పరాణి రాజ్ పెనిన్, బంగారు నాయుడు కర్రి, శ్రీమతి రష్మీ ప్రవ ప్రతాప్ రహంగ్, శ్రీమతి సంగీత జెసింత ఇమ్మానుయేల్. ఎస్., డానియేల్ ధనసింగ్. ఎస్.

## పిహోవా

### బొర్సాత్ బాబు భాయ్ జాదవ్ & సారావతి బెన్

స్తుతి: రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించాము. కాలేయ వ్యాధితో బాధపడుతున్న కరిష్మా కొరకు విశ్వాసులందరూ కూడి ప్రార్థించగా, అద్భుత స్వస్థత కలిగినందుకు. దృష్టి లోపంతో బాధపడుతున్న ప్రేముకు ప్రార్థన ద్వారా స్వస్థత, అతనిప్పుడు సంఘానికి హాజరవు తున్నాడు. దైవ కృపతో జ్యోతికి సుఖప్రసవం- కవలలు జన్మించారు. క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించిన ఏడుగురిని బట్టి.

ప్రార్థన: అశోక్-సుమిత్ర కుటుంబంలో నెల కొని ఉన్న అనేక సమస్యలు తొలగిపోవుటకు, కుటుంబంలో శాంతి సమాధానాలు నెలకొని ఉండుటకు. వెన్నుముక ఫ్రాక్చర్ తో బాధపడుతున్న అమర్ జీత్ సంపూర్ణ స్వస్థత కొరకు. బల్జిత్, మన్ జీత్ లు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించుటకు, సంఘ కార్యక్రమాలన్నిటిలో పాల్గొనుటకు. నడవలేక, మాట్లాడలేకపోతున్న చిన్నారి ఎలీజా సంపూర్ణ స్వస్థత కొరకు.

## రాజస్థాన్

## టిది

### దేభాశిష్ హేమ్‌బ్రోమ్ & షెఫాలీ హన్స్‌డ

స్తుతి: దేవుని కృపతో దురాత్మబారి నుండి నరేష్ బాయికి విడుదల. తప్పుడు అభియోగాల పై జైలు పాలైన రాహుల్, సంఘ సభ్యుల ఐక్య ప్రార్థనతో మరుసటి రోజే విడుదల. నోటి క్యాన్సర్ నుండి శాముబెన్ కు, మానసికతరుగ్మత నుండి సోనియాకు, మరణశయ్య పై పడి ఉన్న కరుణకు, కాలి వేళ్ళ ఫ్రాక్చర్ తో బాధపడుతున్న హర్జి బెన్ కు ప్రార్థనల ద్వారా స్వస్థత కలిగింది.

ప్రార్థన: జగదీష్, కాలు, ఆశిష్ రక్షణార్థం. మందిరానికి హాజరవ్వకుండా విశ్వాసులను అడ్డుకుంటున్న వారందరి మారుమనస్సు కొరకు. అరవింద్ కుటుంబం విశ్వాసంలో స్థిరంగా నిలబడుటకు. దేవుడు, నర్మద, సుమిత్ర బెన్ లకు బిడ్డలను అనుగ్రహించుటకు. అంబా బెన్ ఇద్దరి బిడ్డల వివాహం క్రైస్తవ సాంప్రదాయంలో, అడ్డంకులు లేకుండా జరుగుటకు. స్థానిక సువార్తికులుగా మన పరిచర్యలో చేరిన నరేష్ మరియు మమతల కుటుంబాలు, దేవుని చేత అద్భుతంగా వాడబడుటకు.

మే
11
సోమవారం

## Happy Birthday

అగస్టస్ పుష్పరాజ్, శ్రీమతి జోన్స్ స్వీట్‌లిన్ పాల్ డానియేల్, వి. ఆనంద కుమార్ సెల్వరాజ్, శ్రీమతి జిన్సి శాంతకుమార్. జె.

## ఖాజువాలా

### వి కుమార్ ప్యాట్రీషియా & తమిళ్ సెల్వి

స్తుతి: దైవ కృపతో, సునీల్‌కు దారి దోపిడీదారులు నుండి కాపుదలను బట్టి. దేవుడు మన విశ్వాసులకు మంచి ఫలసాయాన్నిచ్చారు. హర్షదీప్ కాలేజీలో చేరాడు మరియు తన కుటుంబ పోషణ నిమిత్తం పాక్షిక సమయ ఉద్యోగమూ చేస్తున్నాడు. దేవుడు, సుఖప్రసవంలో సుమన్‌కు చక్కటి బిడ్డను అనుగ్రహించారు. దైవిక ప్రేమలో ఎదుగుతున్న విశ్వాసులందరిని బట్టి స్తుతించండి.

ప్రార్థన: దురాత్మబారి నుండి పూజ విడుదలకై. తరచుగా అనారోగ్యం పాలవుతున్న రూప్ సింగ్ సంపూర్ణ స్వస్థతకై. లోప్ సింగ్, సునీల్ ఇంటి నిర్మాణార్థం ప్రభుత్వ సహాయం మంజూరవుటకు. గర్భస్రావమైన లక్ష్మి సంపూర్ణ స్వస్థత కై మరియు దేవుడామెకు బిడ్డలను అనుగ్రహించుటకు. ఈ ప్రాంతంలో సువార్తకు ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులన్నీ తొలగిపోవుటకు మరియు పరిచర్యకై అనేక ద్వారాలు దేవుడు తెరచుటకు.

## ఖేర్వాడ

### కేనోజ్ స్టాన్లీ & వంగలపూడి చాందిని

స్తుతి: వారం రోజులు పాటు మూగదైపోయిన రూపాలీ బెన్ కు దైవ స్వస్థత, తిరిగి మాట్లాడ గలుగుతుంది. బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు పొందిన మన విద్యార్థులందరిని బట్టి దేవునికి స్తోత్రం. క్రైస్తవ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో అనేక ప్రదేశాల్లో సువార్తను ప్రకటించుటకు, ఆరాధనలు నిర్వహించుటలో దైవ కృపను బట్టి.

ప్రార్థన: టిబి మరియు రక్త వాంతులతో బాధపడుతున్న మార్త సంపూర్ణ స్వస్థతకై. జ్యోతి బెన్, హీరా బాయి, రషేత్ బాయిలు క్రమం తప్పకుండా సంఘానికి హాజరై, విశ్వాసంలో ఎదుగుటకు. తీవ్ర కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పూరా తోమరై స్వస్థతకై తద్వారా కుటుంబ రక్షణార్థం. మాట్లాడలేకపోతున్న శంకర్, ఆశిష్ లకు; శారీరిక బలహీనలతో బాధపడుతున్న దిలీప్‌కు, చాతి నొప్పితో బాధపడుతున్న కోమాజీకు, ఉబ్బిన తలతో బాధపడుతున్న గణేష్ బిడ్డకు స్వస్థతలు కలుగుటకు.

## అజిత్‌ఘర్

### జైబీర్ సింగ్

స్తుతి: దైవ కృపతో, క్రైస్తవ వ్యతిరేకుల కారణంగా ఆగిపోయిన పరిచర్య పునః ప్రారంభం. మన పరిచర్యకు సహకరించడానికి ముందు వస్తున్న ఒక కొత్త కుటుంబం. తీవ్ర కడుపునొప్పి నుండి మనీషాకు స్వస్థత. దైవ కృపతో మహేంద్ర బాలుకు తగిన జీవిత భాగస్వామి లభించింది. సాతాను బంధకాల నుండి ప్రేమ్ దేవి విడుదలకై. అనేక సమస్యలతో కుటుంబంలో శాంతి సమాధానాలు కరువైన గోవింద్ కుటుంబం, దైవ కృపతో ఇప్పుడు శాంతి సమాధానాలు అనుభవిస్తున్నారు.

ప్రార్థన: రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన హరి రామ్ సంపూర్ణ స్వస్థతకై. వెన్నెముక గాయంతో బాధపడుతున్న ధరంపాల్ స్వస్థతకై. తరచుగా అనారోగ్యానికి గురౌతున్న సోనియా తల్లి గారి సంపూర్ణ స్వస్థతకై. సువార్తకు స్పందిస్తున్న మధు రక్షణకై. తీవ్రమైన తలనొప్పి నుండి కియాన్ స్వస్థతకై. ఆదివారపు ఆరాధనలు సజావుగా కొనసాగుటకు.

మే
12
మంగళవారం

Happy Birthday

కె. కుమార్ పాల్, శ్రీమతి మిథిలేష్ దీపార్తన

# ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

స్తుతి: దైవ కృపచే, సంపూర్ణంగా స్త్రీలచే నిర్వహించబడిన స్త్రీల ఆదివార ఆరాధన, సంతోషాలు ఆనందాలు వెల్లివిరిసాయి. ఇంటి నుండి తప్పిపోయిన సునీల్, దైవ కృపతో తిరిగి ఇంటికి చేరాడు. గత నెలలో, అన్ని కార్యక్రమాల నూ సజావుగా నడిపించుటలో దైవకృపను బట్టి. మంచి మార్కులతో పాసైన 9, 10 వ తరగతి విద్యార్థులను బట్టి దేవునికి స్తోత్రం.

ప్రార్థన: మద్యపాన బానిసత్వం నుండి సోను విడుదల కొరకు. జూద బానిసత్వం నుండి అరుణ్, కన్నయ్య జితిన్ విడుదలకై. వ్యాపారంలో నష్టాల కారణంగా తప్పుడు త్రోవలో నడుస్తున్న బర్లీ, పశ్చాత్తాపంతో దేవుని చెంతకు తిరిగి వచ్చుటకు. గ్యాస్ సిలిండర్ల కొరతతో బాధపడుతున్న విశ్వాసులందరికీ దేవుడు సహాయం చేయుటకు.

# ఉత్తరప్రదేశ్

## బస్తి

### శ్రీనివాసన్ జె & షీబా చంద్ర

స్తుతి: అనేకులను పశ్చాత్తాపం వైపుకు నడిపించిన సంపూర్ణ స్త్రీల ఆరాధన. పాము కాటు నుండి కిరణ్ మాసోకు స్వస్థత. మన విశ్వాసి ఆచి మరియు అతని సహోదరికి దైవ కృపలో బిడ్డలు పుట్టారు. దైవ కృపతో కాజల్ తల్లి గారికి కిడ్నీ మరియు లివర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా చేయబడ్డాయి. సువార్తకు స్పందిస్తున్న రామ్ కిషోర్ భార్యను బట్టి.

ప్రార్థన: తీవ్రమైన సైనసైటిస్ నివారణకై మూడు శస్త్రచికిత్సలు చేయించుకున్న కైలాషి సంపూర్ణ స్వస్థతకై. ప్రవీణ్, కిరణ్, కీర్తి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తవుటకు. స్థల వివాదం కారణంగా ఆగిపోయిన బంగత్ చర్చి ఆరాధన, దైవ కృపలో తిరిగి ప్రారంభం అవుటకు. విశ్వాసులందరూ తమ అనుదిన జీవితంలో ధైర్యంగా తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ, క్రీస్తు సాక్షులుగా నిలుచుటకు.

మే 13
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

## Happy Birthday

టి. ఆల్బిన్, ఇ. మిత్రన్, ఎ. రమేష్ వేల్‌రాజ్; ముత్తయ్య యు. శామ్యూల్, శ్రీమతి పంకజం హరిబాబు గుండ్ర, నెహెమ్యా, శ్రీమతి హన్నా మేరి ప్లెస్సర్ రాజంద్రన్

## సికంద్రా

### వసావా పచ్చియా భాయ్ & వసావా సబితా బెన్

స్తుతి: పల్వ్‌మానేరు గ్రామ శశి ప్రార్థన విని, దేవుడు- ఆమె మేక, ఆరు పిల్లలను ఈనుటలో కృప చూపారు. మన విశ్వాసి యొక్క ముగ్గురు కుమార్తెలకూ క్రైస్తవ జీవిత భాగస్వాములు లభించుటలో దైవ కృప. సువార్తకు స్పందిస్తున్న పూజ, పూనమ్, ఊర్మిళల కుటుంబాలు.

ప్రార్థన:క్రైస్తవ వ్యతిరేకుల అవరోధాల కారణంగా ఆగిపోయిన అనేక చిరు ప్రార్థనా సహవాసాలు, తిరిగి ప్రారంభమౌటకు. మద్యపాన బానిసత్వం నుండి కమలేష్, భరత్ ల విడుదల కొరకు. నిర్వహించబోతున్న యువ్వనస్థుల కూడికలు ఆశీర్వాదకరం అవుటకు. ఆరూరి యా,సంతాల్పూర్ కేంద్రంగా ప్రారంభం కానున్న ఉపమిషను క్షేత్రం, మిషను పరిచారకుల ద్వారా ప్రభావంతమైన పరిచర్య జరుకుటకు తద్వారా వేలాది మంది క్రీస్తు రక్షణలోకి వచ్చుటకు.

## పోఖ్రాయన్

### శాంత కుమార్ & జిన్సి

స్తుతి: దైవ కృపలో మన సంఘు పెద్ద రాజ్ కుమార్ గారికి, గృహ నిర్మాణ ప్రభుత్వం పథక సహాయం మంజూరైంది. క్రైస్తవ వ్యతిరేకుల అవరోధుల కారణంగా గత రెండు నెలలుగా మూయసివేయబడిన చైల్డ్ డే కేర్ సెంటర్, దైవ కృపతో పున ప్రారంభం. నిరక్షరాస్య విశ్వాసుల ఆత్మీయాభివృద్ధి నిమిత్తం ఆడియో బైబిళ్లను పంచడం జరిగింది.

ప్రార్థన: క్రైస్తవ వ్యతిరేకుల దాడిలో పడిపోయిన మాన్స చర్చి గోడల పునర్నిర్మాణానికై. క్రైస్తవ విశ్వాసాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న చర్చి పక్కింటి నివాసులైన - అజయ్, వర్మ ల కుటుంబాల రక్షణార్థం, వారి ద్వారా జరుగుతున్న అవరోధాలు ఆగిపోవుటకు. పరూర్ గ్రామ పరిచర్యకై స్థానిక సువార్తకుని నియామకం జరుగుటకు. మన స్థానిక సువార్తికులైన రాజేంద్ర కుమార్,వికాస్ లపై కోర్టులో మోపబడిన తప్పుడు అభియోగాలు కొట్టి వేయబడుటకు. ప్రేమ్ పూర్,పారుల్ గ్రామ విశ్వాసులందరూ విశ్వాసంతో సంఘు కార్యక్రమాల్లో పాల్గొనుటకు.

**మే**

**14**

**గురువారం**

## Happy Birthday

శ్రీమతి జ్ఞానపుష్పం అరుల్‌రాజ్, వినోద్ కుమార్ సింగ్.
కె. రవి, శ్రీమతి మమత తిమ్మన్న

# మధ్యప్రదేశ్

## ధూల్‌కోట్

### గోపి కృష్ణన్. ఎం & మేనగ.ఎల్

స్తుతి: మన మిషనరీ దంపతులు ఘోర రోడ్డు ప్రమాదం నుండి రక్షించబడ్డారు. పిప్లియు, పుట్టా గ్రామాలలో ప్రచురించబడిన సువార్త పరిచర్యకు ఎంతో ప్రోత్సాకరమైంది. పసాలి గ్రామంలో నిర్వహించబడే స్త్రీల కూడికకు అద్భుతమైన స్పందన వచ్చింది. సిక్లియు గ్రామంలో నిర్వహించబడిన ఆత్మల రక్షణ కూడికకు అనేకమంది హాజరై తమ విశ్వాసాన్ని బహిరంగపరిచారు తద్వారా దేవుని నామానికి మహిమ కలిగింది..

ప్రార్థన: పక్షవాతం నుండి కరాణా గ్రామ సోల్జీ స్వస్థతకై. శారీరక వైకల్యం కారణంగా ఏ పనీ చేసుకోలేకపోతున్న రాధ స్వస్థతకై. సమాలీ గ్రామ క్రైస్తవ వ్యతిరేకులందరి మారుమనస్సు కొరకు. నిర్వహించబోతున్న స్త్రీల మరియు యవ్వనస్థుల కూడికలు ఆశీర్వాదకరమవుటకు.

## ధర్

### సంతు మరాండీ & రాఖీ మర్ది

స్తుతి: గత 8 నెలలుగా క్రైస్తవ అవరోధకుల కారణంగా మూసివేయబడిన లాల్బాగ్ గ్రామ చర్చి, దైవ కృపతో తిరిగి తెరచుకుంది. రెండు క్రొత్త గ్రామాల్లో చేసిన సువార్త పరిచర్య, పరిచర్యకు క్రొత్త ఊపిరిలూదింది. దైవ కృప వలన-నిర్వహించిన రాత్రి కూడికలు, స్త్రీల కూడికలు మరియు క్రొత్త విశ్వాసుల కూడికలకు ఎటువంటి అవరోధాలూ ఏర్పడలేదు.

ప్రార్థన : ఉబ్బరింత వ్యాధితో బాధపడుతున్న అనిల్ గురువాల్ స్వస్థతకై. మద్యపాన బానిసత్వం నుండి బక్రీత్, పరాంత్, చౌహాన్, అనిల్ విడుదల కొరకు. దేవుడు, దేశిల్ గ్రామాన్ని సువార్తకై తెరచుటకు. మన్వీర్, కుక్షి, మహేశ్వర్ లు హృదయపూర్వకంగా క్రీస్తుని అంగీకరించి ఆత్మీయంగా ఎదుగుటకు.

# ప్రాణాపాయం నుండి కాపాడే దేవుడు

మహారాష్ట్రలోని పెయింత్ మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య చేసే మన మిషనరీ, తన మోటారు బైకు పై భార్య-కుమార్తెతో కలిసి పరిచర్య నుండి తిరిగి వస్తున్నాడు. వారు రెండు కొండల మధ్య ఉన్న లోయలో నుండి వస్తూ ఉన్నప్పుడు, ఒక పెద్ద పులి వారికి ఎదురైంది. దానితో వారు ఎంతో భయకంపితులైపోయారు. అయితే, ఆ పులి ముందుకు రావడానికి బదులు, వెనక్కి తిరిగి అడవిలోకి పరుగు తీసింది. తన సేవకుల పట్ల దేవునికున్న దైవ కాపుదలకు ఇది తార్కాణంగా నిలుస్తుంది. దేవుడు, తీవ్రమైన- ప్రమాదకర - హానికర పరిస్థితుల నుండి తన బిడ్డల ప్రాణాలను కాపాడుతారు. హల్లెలూయ! మన మిషనరీల క్షేమ భద్రతల కొరకై ప్రార్థించడాన్ని కొనసాగిద్దాం.

## మే 15
శుక్రవారం

### Happy Birthday

శ్రీమతి ఝాన్సీ రాజేంద్రన్, థామస్ మాథ్యూ, డి. బాబు పుష్పరాజ్, శ్రీమతి డి. విల్సెట్ క్రిస్. ఎల్. శ్రీమతి సెల్వరాణి బరణిధరన్, భగీరథి బిసోయ్, శ్రీమతి లక్ష్మి వేదియప్పన్, ఎస్. సురేష్ మాల్టో, గింభల్ దిలిప్‌భాయ్ రఘుభాయ్, కె. మెలిత, దెబాషిష్ హెంబ్రోమ్, అజయ్ బర్ధా

## గుణ

### సతీష్ టి & షర్మిళ

స్తుతి: దురాత్మబారిన పడి నిద్రలేమితో బాధపడుతున్న సంగుబాయికి ప్రార్థన ద్వారా విడుదల. అనేక రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న చిన్నారి అన్వికకు దైవ స్వస్థతను బట్టి. నాలుగు సంవత్సరాలుగా దురాత్మ బంధకాలలో ఉన్న రాంక్రిష్ కు ప్రార్థన ద్వారా విడుదల. ప్రార్థనల ద్వారా టిబి నుండి పూరాబాయికి స్వస్థత కలిగింది.

ప్రార్థన:ఎలర్జీతో బాధపడుతున్న కచ్చాపటేల్ కు, కాళ్ళ వాపుతో బాధపడుతున్న రాజన్‌కు స్వస్థతలు కలుగుటకు. కిడ్నీ తీసివేత తర్వాత, తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న జియాన్సింగ్ కు, మెడ పై సెగ గడ్డలతో బాధపడుతున్న సారంగీకి స్వస్థతలు కలుగుటకు. క్రైస్తవ వ్యతిరేకియైన సింగ్ పటేల్ మారుమనస్సు కొరకు. దేవుడు, నగేరా గ్రామంలో చర్చి నిర్మాణానికై తగిన స్థలాన్ని అనుగ్రహించుటకు. క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి తన గ్రామంలో శ్రమల నెదుర్కొంటున్న తులార్ సింగ్ విశ్వాసంలో బలపడి, ఘనపరచబడుటకు.

## భిండ్

### జెబ కుమార్ పి & జయంతి గ్రేస్

స్తుతి: దైవ కృపతో కోల్పోయిన మొబైల్ ఫోన్ ను తిరిగి పొందిన గిరిజ. ప్రార్థన ద్వారా, 20 వేల రూపాయల డబ్బుతో ఉన్న పర్సును పోగొట్టుకున్న నీతూ సింగ్, దాన్ని తిరిగి పొందింది. మెడపై పెద్ద సెగ గడ్డతో తీవ్రంగా రోదిస్తున్న తన కుమారుని కొరకు మోహిని ప్రార్థించగా, ఆ బిడ్డకు అద్భుత దైవ స్వస్థతను బట్టి.

ప్రార్థన: భగత్పురా, కుంకాపుర, హేదుపుర గ్రామ విశ్వాసులందరూ సంఘ కార్యక్రమాలన్నిటికీ క్రమం తప్పకుండా హాజరై ఆత్మీయాభివృద్ధి చెందుటకు. కిడ్నీ సమస్య నుండి సావిత్రి స్వస్థతకై. నరాల-వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న సాథియారాంకు, కంటి సమస్యతో బాధపడుతున్న ప్రేమకు, మోకాళ్ల నొప్పుతో బాధపడుతున్న విమల దేవి కు, ఎలర్జీతో బాధపడుతున్న శివం కు, శారీరక నిస్సత్తువతో బాధపడుతున్న దేత్ సింగ్ లకు స్వస్థతలు కలుగుటకు. విశ్వాసంలో జారిపోతున్న కుటుంబాల పునరుజ్జీవం కొరకు. సువార్తకు స్పందిస్తున్న ఏడు కుటుంబాలు రక్షణ మార్గంలోకి వచ్చుటకు.

మే
# 16
శనివారం

## Happy Birthday

డి. విల్సన్, ఎబినేజర్ జి. శాం, శ్రీమతి స్నిగ్ధ ఎం. దేవి జీవన్ రంజన్, శ్రీమతి క్రిస్టీ జయంతి సతీష్ కుమార్

# అస్సాం

## గోహ్పూర్

### అరోన్ సింగ్ నర్జరీ & రీనా బసుమాతరి

స్తుతి: లెంట్ దినాలలో, 12 గ్రామాలలో నిర్వహించబడిన అనుదిన ప్రార్థనలు, బైబిల్ ధ్యానాలు అనేకులకు ఆశీర్వాదకరమయ్యాయి. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. మూడు గ్రామాలలో సువార్త ప్రచురించాం, తద్వారా మన పరిచర్య పురోగతికై దేవుడు అనేక ద్వారాలు తెరిచారు.

ప్రార్థన: సువార్తానంతర పరిచర్యలో భాగంగా 9 గ్రామాల్లో ఆరాధనా బృందాలు ఏర్పరచవలసి ఉంది. నిర్వహించబోతున్న యువ్వనస్థుల కూడికలు, జీసస్ ఫిల్మ్ పరిచర్యలకు అవరోధాలు కలుగక, ఆశీర్వాదకరమవుటకు. అనేకులు క్రీస్తు ప్రేమను అనుభవించుటకు తగిన సాక్ష్య జీవితాలు విశ్వాసులందరూ కలిగి ఉండుటకు. నిర్వహించనున్న మిషను ఫీల్డు వార్షిక సమావేశాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చుటకు, క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించుటకు.

## దేమాజి

### ప్రవీణ్ దాస్ & మార్గరెట్ సింగ్

స్తుతి: దైవ కృపలో, రెండు గ్రామాలలో నిర్వహించిన చిన్నారుల కూడికకు 90 మందికి పైగా హాజరై దైవ వాక్యాన్ని నేర్చుకున్నారు. 9 గ్రామాల్లో సువార్త ప్రచురించాం. సువార్తకు స్పందించిన 11 మంది. మన మిషనరీలకు, స్థానిక సువార్తలకు దేవుడందిస్తున్న భద్రత, ఆరోగ్యాలను బట్టి.

ప్రార్థన: దేమాజీ ఫీల్డ్‌లో పరిచర్య చేయుటకు నిబద్ధత గల స్థానిక సువార్తికులను దేవుడనుగ్రహించుటకు. క్రైస్తవ విశ్వాసం కారణంగా శ్రమలను ఎదుర్కొంటున్న కోణార్క్, అలీధర్ లు నిరుత్సాహంతో విశ్వాసం నుండి జారిపోకుండుటకు. మిస్సింగ్ ప్రజా సమూహ ఆత్మీయ పునరుజ్జీవం కొరకు. కాలు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న బీర్పాల్ డోలే, మైనామిలి స్వస్థత కొరకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న అలీధర్, రాజా దోలో, కోమల్ స్వస్థత కొరకు.

## హన్నా దేవుడు

మధ్యప్రదేశ్ రాష్ట్ర గుణ మిషన్ ఫీల్డ్‌లో ఉన్న కాదేగువర్ గ్రామ విశ్వాసి పూరాబాయి కి వివాహమై 6 సం॥రాలైన బిడ్డలు కలగలేదు. దానితో గ్రామస్థులందరూ ఆమెను నిందిస్తూ, ఇబ్బందిపెడుతూ ఉండేవారు. మానసికంగా కృంగిపోయిన ఆమె, ఇక ఆ బాధను భరించలేక చర్చికి వచ్చి తన కొరకు ప్రార్థించమని మన విశ్వాసులను కోరింది. మన మిషన్ పరిచారకులు ఆమె కొరకు ప్రార్థించి, ప్రార్థనా నూనెను ఇచ్చి పంపించారు. విశ్వాసంతో ఆమె అనుదినం ప్రార్థిస్తూ ఆ నూనెను పొట్టపై రాసుకుంటూ ఉండేది. కొంతకాలానికి దేవుడు ఆమె విశ్వాసాన్ని ఘనపరిచి, ఆమెకు గర్భ ఫలాన్ని అనుగ్రహించగా ఆమె ఘనంగా దేవుని మహిమ పరుస్తోంది. అవమానాన్ని సంతోషంగా మార్చే మన దేవుని విశ్వసనీయతను బట్టి దేవుని స్తుతిద్దాం.

## మే 17
ఆదివారం

### Happy Birthday
టి.వై.పి. అసిర్, శ్రీమతి ఉల్లల్ మేరి ఎస్తేర్ థామస్. ఎస్.కె., శ్రీమతి వసంతి జెబకుమార్, శ్రీమతి జ్ఞాన జెబ షీలా డేనియల్ అరుల్‌మణి, ముథవత్తు రాజునాయక్

# బీహార్
## రాణిగంజ్/ అరారియ
### ధర్మేంద్ర పరిచ్ఛ & మధు స్మితా పాణి

స్తుతి: క్రీస్తును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన ఇద్దరు. దీపక్ సోదా గారి 2 సంవత్సరాల చిన్నారి అనుకోకుండా ఒక రాయిని మ్రింగగా అది గొంతులో ఇరక్కు పోయింది. విశ్వాసంతో ప్రార్థించిన మన విశ్వాసుల ప్రార్థన విని, దేవుడు ఆ బిడ్డను అద్భుతంగా కాపాడారు. జీవనోపాధి నిమిత్తం వివిధ రాష్ట్రాలకు వలస వెళ్లిన మన విశ్వాసులందరూ క్షేమంగా తిరిగి వచ్చుటకు.

ప్రార్థన: లివర్ వ్యాధితో ఆసుపత్రి పాలైన దీపక్ కుమార్ స్వస్థతకై. క్రైస్తవ విశ్వాసం కారణంగా శ్రమలను ఎదుర్కొంటున్న మున్రికా దేవి నిరుత్సాహంతో వెనుతిరుగక, క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. దేవుడు, విజయ్ మరియు రిషి కు శోధనలను ఎదుర్కొనే శక్తిని అనుగ్రహించుటకు. దురాత్మ కబంధ హస్తాల నుండి కుందన్, రిషి దేవ్ విడుదల కొరకు.

# జార్ఖండ్
## పకూరియ
### సెంథిల్ కుమార్ పి & ముత్తు సెల్వి

స్తుతి: లెంట్ దినాల సందర్భంగా విశ్వాసుల ఇళ్ల వద్ద శ్రమలు నిర్వహించిన పలు ప్రార్థనా కూడికలు ఆశీర్వాదకరమయ్యాయి ఈ ప్రార్థనల ద్వారా బిజాపూర్ సంఘ సభ్యుల జీవితాలలో పునరుజ్జీవం వచ్చింది. వారందరూ నూతనోత్సాహంతో తిరిగి సంఘారాధనకు, ఇతర కార్యక్రమాలకు హాజరవుతున్నారు.

ప్రార్థన: క్రీస్తును వీడి, పూజారులను అనుసరిస్తున్న శునీరామ్ పునరుజ్జీవం కొరకు. సంఘ పెద్దలందరూ ఆత్మీయ శ్రద్ధ, భయభక్తులతో సంఘారాధనలను నిర్వహించుటకు. నిర్వహించబోతున్న కార్యక్రమాలన్నీ అవరోధాలు లేకుండా కొనసాగుటకు. భయాందోళనలో ఉన్న రాంపూర్ గ్రామ విశ్వాసులు, విశ్వాసంలో స్థిరంగా నిలబడి ఆరాధనలకు హాజరవుటకు.

**మే**
**18**
**సోమవారం**

## Happy Birthday

శ్రీమతి ఎలిజబెత్ సాలొమోన్ జ్ఞానశేఖర్, కొంకణి చంద్రికాబెన్ ఛాగన్‌భాయ్, ఆర్. స్టీఫెన్, శ్రీమతి పార్‌సెల్వి ఫెలిక్స్ కమలియోల్, శ్రీమతి రితాంజలి కరడ హముయేల్ లిమ్మా, ఎం. ముత్తు కుమార్, గవిత్ రాకేష్ రతిలాల్, శ్రీమతి షీబా వెంకటేష్ వడ్డర్, శ్రీమతి చింగ్ ఖాన్ మవి తంగ్‌వాన్‌సంగ్, ఝాన్సీ రాణి యువనేష్

## గంగుపాడ చిల్డ్రన్ హోమ్

### ఎవెలిన్ పకియా;
### ఎస్తేర్ సావిత్రి, హిల్డా గ్రేస్

స్తుతి: విష సర్పాలు, ఇతరత్రా ప్రమాదాల నుండి కాపాడుబడుతూ దైవ హస్త కాపుదల ను అనుభవిస్తున్నాం. తల్లిదండ్రుల, విశ్వాసుల నిరంతర ప్రార్థనల ద్వారా 40 రోజుల క్రితం తప్పిపోయిన సండోలా గ్రామ మిస్సింగ్ తెగ విశ్వాసి కుమారుడు తిరిగి దొరికాడు. భయంకర గాలి వానలో, భారీ వృక్షం తమ ఇంటిపై పడిన ప్రమాదం నుండి మన మిషనరీ కుటుంబానికి అద్భుత కాపుదల.

ప్రార్థన: వేసవి సెలవులకు ఇళ్లకు వెళ్లిన మన హోమ్ పిల్లలు– ఆయా గ్రామాలలో నిర్వహించబడుతున్న విబిఎస్ లకు హాజరై ఆత్మీయ ఉజ్జీవాన్ని అనుభవించుటకు. ప్రస్తుతం ఇబ్బందికర భవనంలో ఉంటున్న మన హోమ్ పిల్లలకు దేవుడు సరికొత్త డార్మెటరీని అనుగ్రహించుటకు. తల్లిని కోల్పోయిన సునీత మసీహ్ ఆదరణ కొరకు. రాంచీలో నర్సింగ్ విద్యనభ్యసిస్తున్న మన హోమ్ చిన్నారులు చక్కగా చదువుకుంటూ, దేవుని సాక్షులుగా జీవించుటకు.

## మండ్రో

### హిజం కెనడి సాంగ్ & హోజం లిన్తోయ్ బి

స్తుతి: రెండు ప్రదేశాల్లో నిర్వహించిన స్వస్థతా కూడికలు అనేకమందికి ఆశీర్వాదకరమయ్యాయి. ఇట్సు డోలా, ఇట్టాగిరి, కిట్టానియ, పొర్కొండ గ్రామాలను దేవుడు సువార్తకై తెరిచారు. ఈ గ్రామలవారందరూ క్రీస్తుని హత్తుకుంటూ సంఘ కార్యక్రమాలకు హాజరవ్వటం ఎంతో ప్రోత్సాహమిస్తోంది.

ప్రార్థన: రక్షణ సువార్త కూడికలు, సంఘ పెద్దల కూడికలు, చిరు ప్రార్థన శిక్షణా శిబిరాలూ అవాంతరాలు లేకుండా నిర్వహించబడుటకు. పోర్లాడ, మెగంది, తియురా పుల్ఫారియా గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి తగిన అనుమతులు త్వరగా లభించుటకు. క్యాన్సర్ నుండి హప్పెన్ మారండి కి, కిడ్నీ సమస్య నుండి మన స్థానిక సువార్తికునికి స్వస్థతలు కలుగుటకు.

మే

19

మంగళవారం

Happy Birthday

శ్రీమతి ఝాన్సీ బాలాజి. జి. హేమంత్ కుమార్ సబర్

## సుందర్ పహాడీ /లాల్ మతియ

### అమరేంతిరన్ & గౌరమ్మ శ్వేత

స్తుతి: దైవ కృపతో అనేక దినాలుగా కాళ్ల వాపుతో బాధపడుతున్న మార్టినా సోరెన్ కు రోడ్డు, ప్రమాదం కారణంగా రెండు నెలలుగా నడవలేకపోతున్న మన సంఘ పెద్ద బెంజిమెన్ కుమారునికీ స్వస్థతను బట్టి. మీరు ముర్ముకు సుఖ ప్రసవం కొరకు. అనేక రోగాల బారినపడిన పశుసంపదకు విశ్వాసుల ప్రార్థన ద్వారా స్వస్థత. కలిగింది.

ప్రార్థన: మౌనిక మరాండీ, మాన్యుల్ షీలాస్ హన్స్డ లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. మూర్ఛ వ్యాధి నుండి జోనథ్ ముర్ముకు, మానసికరుగ్మత నుండి సోన్‌లాల్ హేమ్‌బ్రోమ్ కు, టిబి నుండి శుత్రు బెస్రాలకు స్వస్థతలు కల ుగుటకు. జీలు గ్రామ సంఘ సహోదరుల మధ్య ఐక్యత సమకూడుటకు.

## బడిటోల

### సుందర్ దురాయ్ & మెల్బిన్ రెజీని

స్తుతి: దైవ కృపతో సహో.నవనీధర్ గారిచే నిర్వహించబడుతున్న లైట్ మరియు సౌండ్ సువార్త కూడికకు 15 గ్రామాల నుండి అనేకులు హాజరయ్యారు, వారిలో కొంతమంది లెంటు సందర్భంగా నిర్వహించిన మూడు రోజుల ఉపవాస ప్రార్థన కు హాజరై ప్రార్థనలు చేసారు, దేవుని మహిమ పరిచారు.

ప్రార్థన: వివిధ గ్రామాలలో నిర్వహించబోతున్న విబిఎస్ కార్యక్రమానికి అవరోధాలు కలుగ కుండుటకు, అనేకమంది చిన్నారులు వచ్చి దేవుని అంగీకరించి రక్షణ పొందుటకు. 176 గ్రామాలు సువార్తకై తెరవబడుటకు, క్రీస్తు ప్రేమ చేత స్పృశించబడుటకు. రెండు ప్రదేశాలలో చర్చిలను నిర్మించడానికి తీసుకుంటున్న ప్రయాసను దేవుడు ఆశీర్వదించుటకు, ఆ చర్చిల నిర్మాణం త్వరగా పూర్తగుటకు

## పత్తర్‌గామా

### కిరణ్ కుమార్ & శాంతి లాల్

స్తుతి: దైవ కృపతో సుష్మాదేవికి సుఖ ప్రసవం జరిగింది. రాజ్ కుమార్ క్రీస్తును అంగీకరించాడు. అనారోగ్యం నుండి మనీ దాండికి సంపూర్ణ స్వస్థత, అతని కుమారునికి కిడ్నీ సమస్య నుండి స్వస్థత కలిగింది. సురేంద్ర రవికి తీవ్ర దగ్గు నుండి ప్రార్థన ద్వారా స్వస్థత. లెంట్ దినాలలో నిర్వహించిన ప్రార్థనా కూడికలు విజయవంతమయ్యాయి.

ప్రార్థన: ప్రతిమా రాయి కుటుంబం మరియు వారి పశు సంపద లకు దురాత్మబారి నుండి విడుదల కలుగుటకు. సదన్ కుమార్, సరస్వతి, నిషాకుమారి, రూప, గీత, రాంప్రకాష్ లకు తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రూబీ కుమారి, నిర్మలాదేవి స్వస్థత కొరకు. నరాల సమస్యతో బాధపడుతున్న గుడియాదేవి, పసురుతిత్తి రాళ్లతో బాధపడుతున్న ఉమాదేవి, శారీరక బలహీనతతో బాధపడుతున్న సంసారియు, సుశీల, మీన, మాల స్వస్థతల కొరకు.

మే
20
బుధవారం

ఉపవాస
ప్రార్థన దినం

## Happy Birthday

స్టాన్లీ జార్జ్, శ్రీమతి ఎస్తేర్ ఎజ్కియా, శ్రీమతి జ్ఞానలిన్ సెల్వ విజిల సుందర్‌సింగ్, ఎడ్వర్డ్ రాజదురై. ఆర్. ఆర్. మునివీర

## మహారో

### హమూయేల్ లిమ్మా శే ఠతాంజలి కర్ధ

స్తుతి: దైవ కృపతో ప్యాంక్రియాస్ సంబంధిత వ్యాధి నుండి బయటపడిన ప్రకాష్. రెండు కిడ్నీలలో సమస్యలతో బాధపడుతున్న సునీల్ తసముకు స్వస్థతను బట్టి. జీవనాపాధి కోసం ఇతర రాష్ట్రానికి వలస వెళ్లిన మన సంఘ పెద్ద జైహింద్ తౌరు క్షేమంగా ఇంటికి చేరాడు. క్రైస్తవ విశ్వాసం కారణంగా తీవ్రమైన శ్రమలకు గురౌతున్న సోనోరాయ్ తాలీ గ్రామ మూడు కుటుంబాలు, విశ్వాసంలో స్థిరంగా నిలబడి ఉన్నాయి.

ప్రార్థన: వపుద్ధిహా సంఘు కార్యక్రమాలను ఆత్మీయంగా నడిపించుటకై నిబద్ధత కలిగిన సంఘ పెద్దలను దేవుడు లేపుటకు. సువార్తకు స్పందిస్తున్న ఆరు కుటుంబాల వారు విశ్వాసంలో ఎదుగుటకు. కామెర్ల నుండి ప్రదీప్ దాస్ కు, ప్యాంక్రియాస్ సమస్య నుండి ప్రకాష్ దాస్ కు, కిడ్నీ సమస్య నుండి సునీల్ దాస్ కు స్వస్థతలు కలుగుటకు. ఈ గ్రామంలో ఉన్న ఏకైక విశ్వాసికి ఎదురవుతున్న అనేక కష్టనష్టాలు, అతను విశ్వాసంలో బలపడుటకు, మిగతా గ్రామస్థులందరూ క్రీస్తును అంగీకరించుటకు.

## గోర్వాద

### కింగ్స్ ఏ ఆర్ & షైనీ ఏ డబ్ల్యు

స్తుతి: దైవ కృపతో స్థానిక సువార్తికులు, సంఘ పెద్దలు, విశ్వాసులందరూ కలిసి నిర్వహించిన ఆత్మీయ మేళా సజావుగా నిర్వహించబడి, అనేకులకు ఆశీర్వాదకరమైంది. తీవ్ర అవరోధాల మధ్య సైతం క్రీస్తును అంగీకరించిన బహాదీ గ్రామంలోని ఒక కుటుంబం. మాసాని గ్రామస్థుడైన విమల్ కు తన అనారోగ్యం నుండి స్వస్థత పొందుకుని సంఘానికి హాజరవుతున్నాడు.

ప్రార్థన: క్రైస్తవ విశ్వాసం కారణంగా గ్రామంలో కష్టనష్టాలు అనుభవిస్తున్న కొత్త విశ్వాసి జామ భద్రత కొరకు. అనారోగ్యానికి గురైన దిండు సంపూర్ణ స్వస్థత కై. సువార్తకు స్పందిస్తున్న రమ, క్రీస్తును హృదయపూర్వకంగా అంగీకరించుటకు. 5వ తరగతి పరీక్షలు పూర్తిచేసుకుని మాధ్యమిక పాఠశాలకువెళ్లబోతున్నామన్న కేర్ సెంటర్ పిల్లలందరి కొరకు, వారికి తగిన హాస్టళ్ల లో అడ్మిషన్లు దొరుకటకు, వారందరూ చక్కగా చదువుకుంటూ ఆత్మీయంగా ఎదుగుటకు. ఆధార్ కార్డు లేని విద్యార్థులందరికీ అవి త్వరగా లభించుటకు.

మే
21
గురువారం

Happy Birthday

టి. విజయరాణి. ఆల్బిన్.

# పశ్చిమబెంగాల్

## తపన్

### హార్ మోహన్ ప్రభుదాస్ &
### కుమారి సూసమ్మ

స్తుతి: దేవుని కృప ద్వారా కిడ్నీ సమస్య నుండి మైఖేల్ హన్సడ కు స్వస్థత. కాల్షియం లేమి కారణంగా బలహీన కాళ్లు చేతులు గల 4 సం॥రాల మేరీ సోరెన్ ప్రార్థన ద్వారా అద్భుత బలం చేకూరింది. అళుతాంది, కట్టతాంది, ఉలకుత్తు గ్రామాలలో సువార్త ప్రకటించాం, క్రీస్తును అంగీకరించిన ముగ్గురును బట్టి.

ప్రార్థన: విశ్వాసుల కుటుంబాల్లోని యువ్వనస్థులందరూ క్రమం తప్పకుండా సంఘ కార్యక్రమాలకు హాజరై ఆత్మీయాభివృద్ధి చెందుటకు. విశ్వాసుల చిన్నారి బిడ్డలందరూ సండే స్కూళ్లకు హాజరవుటకు. 16 సంవత్సరాల క్రితం తప్పిపోయిన బెల్దిహ గ్రామ పరిమళ ముర్ము క్షేమంగా ఇంటికి చేరి, కుటుంబ సభ్యులతో సంతోషిస్తోంది. మద్యపాన బానిసత్వం కారణంగా దుతుమోడ గ్రామంలో సంభవిస్తున్న అసహజ మరణాలు ప్రార్థన ద్వారా తగ్గిపోయాయి. ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాల వారు క్రీస్తు నామములో ఉచితంగా ఇవ్వబడుతున్న రక్షణను స్వీకరించుటకు.

## మాల్దా

### ఉదీప్త కుమార్ బాగ్ &
### సూర్యకాంతి సేనాపతి

స్తుతి: కోల్‌కతాలో నిర్వహించబడిన స్థానిక సువార్తికుల ఆత్మీయ సమ్మేళనం ఆశీర్వాదకరమైంది. హాజరైన కుటుంబాలన్నీ క్షేమంగా ఇళ్లకు చేరాయి. తీవ్ర వాంతులు నుండి భరతం సొర్య కు; తీవ్ర కడుపునొప్పి నుండి అకోడీ బహారియాలకు అద్భుత స్వస్థతలు. బాపిట్ట, బహారియ, దర్దన్ బహారియాలు క్రీస్తును సొంత రక్షకునిగా అంగీకరించారు. దైవ కృపతో పుత్కేల గ్రామం సువార్తకై తెరవబడింది.

ప్రార్థన: దురాత్మ ప్రభావంతో ఒళ్లంతా సెగ గడ్డలతో బాధపడుతున్న పత్రస్ సొర్య స్వస్థతకై. మానసిక రుగ్మతలతో బాధపడుతున్న నలుగురు పిల్లల తల్లి కబిత బహారియా స్వస్థతకై. రానున్న ఎన్నికల్లో దేవుడు వివేకం, నీతి న్యాయాలతో నిండిన చక్కటి ప్రభుత్వాన్ని స్థాపించుటకు

మే
22
శుక్రవారం

## Happy Birthday

పి.టి. జయశేఖర్, సునీల్ డాటా కారా, బిపిన్ బిహారి ప్రధాన్, ఆర్. శామ్యుల్

# ఛత్తీస్‌ఘర్

## తపకారా & లుడెగ్

### అరుణ్ కుమార్ జి & సారథి. ఏ

స్తుతి: కోర కచ్నార, కున్మేరా గ్రామాల స్త్రీలకై నిర్వహించబడిన స్త్రీల శిక్షణా కార్యక్రమానికి 8 మంది మహిళలు హాజరై ఆశీర్వదించబడ్డారు. 8 గ్రామాలలో నిర్వహించబడిన ఉపవాస ప్రార్థనలకు మంచి స్పందన, అనేకులు హాజరై దేశం కోసం ఎడతెగక ప్రార్థించారు. దేవుని ప్రమేయంతో గుమన్సియా గ్రామ రాధికకు దురాత్మబారి నుండి విడుదల, నేడు ఆమె కుటుంబ సమేతంగా చర్చికి హాజరవుతోంది.

ప్రార్థన: ఈ రాష్ట్రంలో సువార్తకు వ్యతిరేకంగా నెలకొని ఉన్న అవరోధాలన్నీ తొలగిపోవుటకు, గ్రామాలన్నీ సువార్తకై తెరవబడుటకు. దృష్టి లోపంతో సంఘు ప్రార్థనకు వస్తూ, మంచి దృష్టిని ఆశిస్తున్న సోనామతి స్వస్థతకై. అనేక భయాందోళనల మధ్య కున్మేర గ్రామం నుండి చర్చికి హాజరవుతున్న ముగ్గురు కొత్త వ్యక్తులు హృదయపూర్వకంగా క్రీస్తును అంగీకరించుటకు.

## బలోదా బజార్

### రామేశ్వర్ దయాళ్ & మధుకళ

స్తుతి: దేవుడు- కంజి, వహోడా గ్రామాలను సువార్తకై తెరిచారు, పరిచర్య పురోగతి సాధిస్తోంది. బకర్‌కూడా గ్రామంలో నిర్వహించిన సువార్త రక్షణ కూడికలు ఆశీర్వాదకరమయ్యాయి, క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి అనేకులు సిద్ధంగా ఉన్నారు. మదియత్, కైందా గ్రామాలలో చిరు ప్రార్థనా బృందాలు స్థాపించుటలో దైవ కృపను బట్టి. మూడు గ్రామాలలో జీసస్ ఫిలమ్‌ను ప్రదర్శించాం, తద్వారా అనేకులకు సువార్త అందింది.

ప్రార్థన: క్రీస్తును అంగీకరించిన అనిత సోని, రామన్ పటేల్ ఆత్మీయాభివృద్ధి కొరకు. కుటుంబ కలహాల కారణంగా విడిపోయిన దైరామ్- ప్రియల సమకూర్పు కొరకు. కొత్తగా నిర్మించిన ఇంటికి సంబంధించిన పలు వివాదాల్లో ఉన్న మన విశ్వాసి పాటిల్ సమస్యలన్నీ తొలగుటకు, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తవుటకు. సేమ్సారధ్ గ్రామంలో సువార్తకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిపోవుటకు, ఆ గ్రామంలో ఉన్న క్రైస్తవ వ్యతిరేకుల మారుమనస్సు కొరకు.

మే
# 23
శనివారం

## Happy Birthday

కన్నుసామి థామస్, ఎస్. విజయ్ బాబు,
ఎం. గోపికృష్ణన్, జె. ఎస్తేర్ నిషోని

# ఒడిస్సా

## తిరంగ్

### అజిత్ పాండియన్ & సెల్వి బర్ధన్

స్తుతి: అనేక కొత్త ప్రాంతాలను దర్శించుటకు దేవుడు కృప చూపారు. మన పరిచర్య విస్తరణకై ఒక కొత్త వ్యక్తి పరిచయమయ్యాడు. మన పరిచర్యకు సహాయకరంగా ఉన్న సీతీలాల్ తుడును బట్టి దేవుని స్తుతించండి.

ప్రార్థన: ఈ ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతున్న అనేకుల స్వస్థతకై. పరిచర్యకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయి పరిచర్య విస్తరించుటకు. దేవుడు తన పరిచారకులను శక్తివంతంగా లేపుకొని వాడుకొనుటకు, తద్వారా అనేకులు క్రీస్తును అంగీకరించుటకు. దేవుడు తన పరిచర్య విస్తరణలో మన మిషనరీలకు భాషా జ్ఞానాన్ని అనుగ్రహించుటకు. క్రీస్తును అంగీకరించిన ఒక కుటుంబ ఆత్మీయాభివృద్ధి కొరకు.

## కియోంఝర్ రిమోలి

### సుఖన్‌లాల్ సి & జయరాణి

స్తుతి: క్రీస్తు మందులో చేరిన ఐదు కుటుంబాలు. పెన్గర్ సుని, హంది పంగా, పిటి బొక్కిరిలలో చర్చిల ప్రతిష్ఠాపనా కార్యక్రమాలు అవరాంతరాలు లేకుండా సజావుగా కొనసాగాయి. మూడు చరిచలను, ఐదు ఆరాధనా బృందాలను ప్రారంబించడంలో దైవ కృప. తాళపత్తలో ఆగిపోయిన చర్చి నిర్మాణం దైవ కృపతో తిరిగి ప్రారంభమైంది.

ప్రార్థన: క్రీస్తును అంగీకరించిన వారందరూ విశ్వాసంలో స్థిరపడుటకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న జితిన్ ముండా, నయోమి ముండా స్వస్థతకై. వెన్నెముక నొప్పితో బాధపడుతున్న సుకుమారి; కిడ్నీలో సమస్యతో బాధపడుతున్న గణేష్ మరియు కనియా ముండాల సంపూర్ణ స్వస్థత కొరకు. మామ్లా బోసి, బలిసాయి, తాలాపత్త, ఫులిజర్ గ్రామాలలో జరుగుతున్న చర్చి నిర్మాణ పనులన్నీ అవరోధులు లేకుండా పూర్తవుటకు.

## బిజాతాలా

### సుశంకర్ & కాంతి దేవి

స్తుతి: స్వచ్ఛంద పరిచారకులుగా ఠాకూర్ దాస్, సంగ్రామ్ నాయక్ కుటుంబాలు మన పరిచర్యలో చేరాయి. ప్రార్థనతో, పలు దఫాలుగా తిరిగి వస్తున్న జ్వరం నుండి తులాడి హేమ్‌బ్రోమ్ కు స్వస్థత కలిగింది. ఐదు ప్రదేశాలలో అవరోధాలు ఎదురవ్వకుండా రాత్రికాల కూడికలు నిర్వహించుటలో దైవ కృప. మూడు రోజులపాటు నిర్వహించిన విశ్వాసుల మేళా విజయవంతమయ్యింది.

ప్రార్థన: కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పితార్ బస్కే కి, రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్న సర్బర్ తుడుకు స్వస్థతలు కలుగుటకు. దేవుడు, మన స్థానిక సువార్తికుడైన మదన్ సోరెన్, లక్ష్మీ ముర్ముల కుటుంబాల్ని శక్తివంతంగా వినియోగించుకొనుటకు. నిర్వహించబోతున్న పరిచర్యా కార్యక్రమాలన్నీ విజయవంతమవుటకు, తద్వారా విశ్వాసులందరూ క్రీస్తులో స్థిరపడి ఆత్మీయంగా బలపడుటకు.

మే
24
ఆదివారం

Happy Birthday
ఎన్. వేదమాణిక్యం అప్పదురై

# గుజరాత్

## నిజర్ /సేలంబ

### యువనేష్ & ఝాన్సీరాణి

స్తుతి: స్త్రీల ఆత్మీయ కూడికకు 260 మంది హాజరై దైవాశీర్వాదాలు పొందారు. వారిలో అనేకులు రెండు రోజులు ఉపవాస ప్రార్థనలో పాల్గొని దేశం కోసం ఎడతెగక ప్రార్థించారు. ప్రార్థన ద్వారా సునీత బెన్ కు, నరాల సమస్యల నుండి స్వస్థత. తీవ్రంగా మారిపోతున్న వాతావరణ పరిస్థితుల నుండి మన మిషనరీలు, విశ్వాసులకు దైవ కాపుదల.

ప్రార్థన: హృద్రోగ సమస్య నుండి పుతుర్ బాయి స్వస్థతకై. ఓల్కం, కల్లి గ్రామాలలో నిర్మించబడుతున్న చర్చిలకు తగిన అనుమతులు త్వరగా లభించుటకు. ఫిలిప్, ఆశీష్‌లు దేవుని వద్ద చేసిన వాగ్దానాల్లో స్థిరంగా నిలబడుటకు. క్రైస్తవ వ్యతిరేకత కారణంగా లక్ష్మీకోడ లో మూసివేయబడిన చర్చి దైవ కృపతో త్వరగా తెరవబడుటకు. స్థానిక సువార్తికుడైన మోమాత్ బాయి దేవునిలో బలపడుటకు.

## మోస్డ

### పాల్ రాజు ఆర్ & కోయిల్ పుష్పం

స్తుతి: నివేల్ద, జదోలి గ్రామాలలో కొత్తగా ప్రారంభించబడిన స్త్రీల ప్రార్థన బృందాలు పరిచర్యకు ప్రోత్సాహకరంగా మారాయి. దైవ కృపతో, రక్తహీనత నుండి కల్పనకు స్వస్థత. తీవ్ర అనావృష్టి పరిస్థితుల్లో, దేవుని ప్రార్థిస్తూ తమకై బావిని తవ్విన మన విశ్వాసులు- సోమాబాయి, భీమ్ సింగ్ లు, దేవుడు తన కృపలో గ్రామమంతటికీ సరిపోయేటంత నీళ్లను అనుగ్రహించారు. భర్త చేత విడిచిపెట్టబడి ఇద్దరు పిల్లలతో తీవ్ర కష్టాల్లో జీవిస్తున్న అనితకు, దేవుని కృపలో, పోగొట్టుకున్న 13,000 రూపాయలు తిరిగి వచ్చాయి.

ప్రార్థన: కాన్పడి గ్రామంలో కొత్తగా ఒక ఆరాధనా బృందాన్ని స్థాపించుటకై దైవ కృప. అంటు, వేదస గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి అవసరమైన అనుమతులన్నీ పొందగలుగుటకు. కుటుంబ కలహాల కారణంగా విడిపోయిన అరవింద్ బాయి-చంద్ర సింగ్ దంపతుల సమకూర్పు కొరకు. రింకీ కి పుట్టిన నెలల తక్కువ బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుటకు.

**మే**

**25**

**సోమవారం**

## Happy Birthday

శ్రీమతి ఫ్రీడా బేబి ఎడ్వర్డ్ శాం, శ్రీమతి రాజారత్నం అబ్రహాం, విజయ్ కుమార్, శ్రీమతి క్రిస్టా రవికుమార్, ఎ.ఆర్. కింగ్స్‌లే, శ్రీమతి షైలా కుప్పుస్వామి, టి. జమ్మిన్‌లల ఎన్

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

స్తుతి: మగుదాబరి గ్రామంలో నిర్వహించిన మూడు రోజుల కూడికకు బహు సంఖ్యలో యవనస్థులు పాల్గొన్నారు. డింగ్రా బిల్ గ్రామంలో మద్యపాన బానిసత్వం, దురలవాట్ల కారణంగా నశించిపోతున్న అనేకుల కొరకు విశ్వాసులు ప్రార్థించగా, దేవుడు తన కరుణాహస్తాన్ని చాచి అక్కడి మందు దుకాణాలను తీసివేయించారు.

ప్రార్థన: రెండు చేతులపై ఉన్న సెగ గడ్డలతో బాధపడుతున్న అంబా దుంగర్ గ్రామం బాణీ బెన్ స్వస్థతకై. తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న మల్కుది గ్రామ కొత్త విశ్వాసి కావేరి బెన్ స్వస్థతకై. మే నెలలో నిర్వహించబోతున్న విశ్వాసుల మేళ, అడ్డంకులు లేకుండా నిర్వహించబడి ఆశీర్వాదకరమవుటకు.

## అహ్వా / పీపల్వాడ

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్.యమ్

స్తుతి: నాలుగు సంఘాలలో -భయభక్తులు సంతోషానందాలతో నిర్వహించబడిన పంటల పండుగ. కోసంబియా గ్రామ చర్చి దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. దేవుని జోక్యంతో హృద్రోగం తో బాధపడుతున్న కల్కుండు చర్చి అశ్విన్ కు తుమ్కాల్ గ్రామ రమాబాయికి అద్భుత స్వస్థతలు. దురాత్మ బారి నుండి మొఖ్రా గ్రామ మౌజి బాయి కి దైవిక విడుదల.

ప్రార్థన : రక్త వాంతులతో బాధపడుతున్న రుపాడియ గ్రామ కొత్త విశ్వాసి సోమ్ బాయి స్వస్థతకై. తీవ్రమైన కంటి ధారతో బాధపడుతున్న అంతా గ్రామ ఆనంద్ బెన్ స్వస్థతకై. పుట్టిన నాటి నుండి నడవలేకపోతున్న వడియావన్ గ్రామ జస్నా బెన్ స్వస్థతకై. ఈ ప్రాంతంలో ఉన్న ఆత్మీయ అంధకారం తొలగిపోయి అందరూ క్రీస్తు వెలుగును చూడగలుగుటకు.

## మాన్స

### చెల్లాదురై జె & కనకనేసన్

స్తుతి: ప్రార్థన ద్వారా మరణశయ్య పై ఉన్న మాన్సి కి స్వస్థత. దైవ కృపతో వికలాంగ సర్టిఫికెట్ పొందిన రాకేష్ భాయ్. తమ ఇళ్లల్లో ప్రార్థన బృందాలు స్థాపించుటకు ముందుకు వచ్చిన ఇద్దరు. ఐదు గ్రామాలలో సువార్తానంతర పరిచర్య దైవ మహిమార్థం జరిగింది

ప్రార్థన: దేవుడు- దక్ష బెన్,హేతల్ బెన్, వర్షా బెన్, సప్నా బెన్, పార్వతి బెన్, గీతా బెన్, జీనల్ బెన్, కాజల్ బెన్, రోష్ని భారతి లకు బిడ్డలను అనుగ్రహించుటకు. మద్యపాన బానిసత్వం నుండి కన్నుబాయి,ఈశ్వర్ బాయి, మంగాజి బాయి విడుదల కొరకు. ఈ ప్రాంతంలో తీవ్రంగా ఉన్న బాల్యవివాహాల నివారణకై.

మే
26
మంగళవారం

## Happy Birthday

శ్రీమతి సిసిలి జ్ఞానం రాజకుమారి అరుమైనాయం, కె. బాబురాజ్, మైకేల్ జాన్ శామ్యుల్, శ్రీమతి జెబల విజయ్‌కుమార్, శ్రీమతి హెప్సిబా సెల్వం తవమణి, శ్రీమతి తుంబాడ రసిలాబెన్ రాముభాయ్

# మహారాష్ట్ర

## తలసరి

### గడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

స్తుతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు నిర్వహించిన స్త్రీల కూడికకు స్థానిక ఎమ్మెల్యే గారు హాజరయ్యారు. కోదాడ గ్రామ విశ్వాసి, 86 సంవత్సరాల మకాల గారి భూస్థాపన కార్యక్రమం క్రైస్తవ సాంప్రదాయ ప్రకారం నిర్వహించబడింది. ఝురి గ్రామంలో నిర్వహించబడిన ఆత్మీయ మేళా, స్థానిక పెద్దల స్థానిక పోలీసుల అనుమతులతో నిర్వహించబడి అందరికీ ఆశీర్వాదకరమైంది.

ప్రార్థన: నిర్వహించబోతున్న – ఒక్కరోజు కుటుంబ ఆత్మీయ సదస్సు, బహిరంగ విశ్వాస ప్రకటన కొరకు, యువనస్థుల శిబిరం, విబిఎస్ లు వ్యతిరేకతలు లేక, విజయవంతమవుటకు. ఈ రాష్ట్రంలో మతమార్పిడి వ్యతిరేక చట్టం అమలవ్వకుండా ఉండుటకు. ఆత్మీయ ఉజ్జీవ కూడికలకు అనేకులు హాజరై, ఆత్మీయంగా బలపడుటకు.

## పెయింత్

### అలెక్స్ ప్రభు & ప్రియ హెత్రి

స్తుతి: దురాత్మ కారణంగా మూడు రోజుల పాటు గుడ్డితనాన్ని అనుభవించిన అంబి బాయి కు ప్రార్థన ద్వారా పునర్దృష్టి. తీవ్ర వ్యతిరేకత కారణంగా విశ్వాసంలో జారిపోయిన పర్వేల్ గ్రామ ఆరు కుటుంబాలు తిరిగి క్రీస్తు చెంతకు చేరాయి. ఏమాత్రం నడవలేక పోతున్న స్థానిక సువార్తికుడు నామ్ దేవ్ కు ప్రార్థన ద్వారా నడక వచ్చింది. రక్త వీరేచనాలతో బాధపడుతున్న మతుర బాయికి అద్భుత స్వస్థత.

ప్రార్థన: కుటుంబ కలహాల కారణంగా విడిపోయిన లేనా కుటుంబ సమకూర్పు కొరకు. దేవుడు- శంకర్-పత్తినాయి కు బిడ్డల ను అనుగ్రహించుటకు. కక్కడ్ పానా, ఫుగత్ పాద గ్రామాల్లో జరుగుతున్న చర్చి నిర్మాణాలకు అవరోధాలు ఏర్పడకుండుటకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న కేశవ్‌కు సంపూర్ణ స్వస్థత కొరకు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న నీతిబాయి, పక్షవాతంతో బాధపడుతున్న పండిత్ కు స్వస్థత కలుగుటకు.

మే
27
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## Happy Birthday

పి. జోసఫ్ దురైరాజ్, శ్రీమతి రెబకల్ జ్ఞానం చార్లెస్ చెల్లకుమార్, శ్రీమతి అరుల్‌మేరి అన్బయ్య, ఎ. శామ్యూల్ జెబకుమార్, శ్రీమతి మాయ సూసన్ సునీల్ కె. మాథ్యూ, ఎలీషా ధైమె, ఆర్. డేవిడ్.

## చాలీస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

స్తుతి: పొటాషియం లేమితో అనారోగ్యం పాలైన సంగీత ప్రవీణ్ బాయి కి ప్రార్థన ద్వారా స్వస్థత. మానసికరుగ్మత నుండి హర్షద్‌కు దైవ స్వస్థతను బట్టి. పక్షవాతంతో బాధపడుతున్న దేవ్ రామ్ కొలేకు ప్రార్థన ద్వారా స్వస్థతను బట్టి. ఎటువంటి వ్యతిరేకతలు ఎదురవ్వకుండా మూడు గ్రామాలలో సువార్త పరిచర్య చేయుటలో దైవ కృపను బట్టి.

ప్రార్థన: తీవ్రమైన తల గాయానికి గురైన వినోద్ మోరే స్వస్థతకై. దురాత్మ కబంధహస్తాల నుండి అంజన భాయ్, శారదా భాయ్ విడుదల కొరకు. మన పరిచర్యకు నగద్, ముకేత్, బహోతి లలో ఎదురవుతున్న అవరోధాలన్నీ తొలగిపోవుటకు. క్రైస్తవ వ్యతిరేకులందరి మారుమనస్సు కొరకు.

## మోల్గి

### రూబెన్ తుడు & రుక్మణి హేంబ్రోమ్

స్తుతి: తీవ్ర కడుపునొప్పి నుండి బిజుభాయ్ కు, శ్వాస సమస్య నుండి సమరియా దాదా కు స్వస్థతలను బట్టి; క్రీస్తు మందలో చేరిన 8 మందిని బట్టి. నిర్వహించిన మెడికల్ క్యాంపును అనేకుల వినియోగించుకున్నారు. నిర్వహించిన ఆత్మీయ కూడికలన్నీ అవాంతరాలు లేకుండా జరిగిపోయాయి.

ప్రార్థన: మంగీ బాయ్ మానసికరుగ్మత కారణంగా, ఆయన కుటుంబం కోల్పోయిన శాంతి సమాధానాలను దేవుడు పునరుద్ధరించుటకు. జ్ఞాపక శక్తి కోల్పోయిన ఈషా అద్భుత స్వస్థత కొరకు. సిగ్లి గ్రామంలో పరిచర్య చేయుటకై నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికుని నియామకం కొరకు.

## తలోదా

### భరణీధరణ్ & సెల్వరాణి

స్తుతి: నాలుగు కుటుంబాలు క్రీస్తును అంగీకరించినందుకు. మూడు గ్రామాలలో నిర్వహించిన సువార్త పరిచర్యకు అవరోధాలేవీ ఎదురవ్వలేదు. ప్రమాదవశాత్తు నదిలో పడిపోయిన అంకుష్ కు దైవకాపుదలను బట్టి. తీవ్ర ప్రమాదానికి గురై ఐసీయూలో ఉన్న దేరుబాయి కు సంపూర్ణ స్వస్థత కలిగింది.

ప్రార్థన: సువార్తకు స్పందిస్తున్న తొమ్మిది మంది రక్షణార్థం. కడుపు ఉబ్బరంతో బాధపడుతున్న సమ్మ దాదా స్వస్థతకై. ఎడమ చేయి నొప్పి, గొంతు నొప్పితో బాధపడుతున్న సాయి సింగ్ స్వస్థతకై. షాహిద్ పవార్, అనిల్ దాస్ లో ఆత్మీయాభివృద్ధి కొరకు. విశ్వాసంలో జారిపోయిన యోగి ప్రవీరి, సాజే భాయ్ లక్ష్మణ్ భాయ్, లీలా భాయ్ ల పునరుజ్జీవం కొరకు.

## మే 28
### గురువారం

Happy Birthday

శ్రీమతి జయసెల్వి మణిమారన్

## ఖండ్‌బరా / నవాపూర్

### తిమ్మన్న & మమత

స్తుతి: నాలుగు ప్రదేశాల్లో నిర్వహించిన విశ్వాసుల శిక్షణా శిబిరం విజయవంతమైంది. క్రీస్తును అంగీకరించిన ముగ్గురును బట్టి. రెండు గ్రామాలలో సువార్త పరిచర్య చేయుటలో దైవ కృపను బట్టి. నెమ్ము వ్యాధి నుండి శివకు స్వస్థతను బట్టి. శస్త్ర చికిత్స తర్వాత ఎదురైన అనేక ఇబ్బందుల నుండి అశోక్ కు స్వస్థతను బట్టి. మౌళిపాద, బీజాదేవి ఆరాధనలకు క్రమం తప్పకుండా హాజరవుతున్న నలుగురు కొత్త వ్యక్తుల ను బట్టి.

ప్రార్థన: నవగావ్ గ్రామంలో చర్చిని నిర్మించడానికి తగిన స్థలాన్ని దేవుడనుగ్రహించుటకు. వివిధ రోగాలతో బాధపడుతున్న సుమాబాయి స్వస్థతకై. కుష్టు వ్యాధితో బాధపడుతున్న పడి బాయి కు, నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న లతా బాయి కు, పొట్ట క్యాన్సర్ తో బాధపడుతున్న మీరాబాయి కు, పక్షవాతం మరియు సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న కట్టబాబా లకు స్వస్థతలు కలుగుటకు. మానసికరుగ్మతతో బాధపడుతున్న రోహిణి, జాగృతి స్వస్థతకై. మద్యపాన బానిసత్వం నుండి రాజు స్వస్థత కై. దేవుడు- ఆశిష్, ప్రవీణ్, ఫిలిప్ లకు బిడ్డలను అనుగ్రహించుటకు.

## ఈతపల్లి

### బాబుజి ముర్ము & వైలెట్ హన్స్‌డ

స్తుతి: అనేక మందులు వాడినా తగ్గని ఆయుష్ ధర్మా కడుపునొప్పి ప్రార్థన ద్వారా ఉపశమించింది. దురాత్మ కబంధహస్తాల నుండి పోచూ నరోతీ, రాణు నరోతి లకు విడుదల. మానసికరుగ్మత నుండి అనిల్‌కు స్వస్థతను బట్టి. మూర్ఛవ్యాధి నుండి నీలేష్ కు ప్రార్థన ద్వారా స్వస్థతను బట్టి. దేవుని ఆశీర్వాదకర జీవితంలోకి ప్రవేశించిన 9 మందిని బట్టి.

ప్రార్థన: రాణు కుటుంబంలో క్రొత్తగా క్రీస్తుని అంగీకరించిన 9 మంది శాంతి సమాధానాలతో జీవించుటకు. 10వ తరగతి చదువుతున్న కుమారుడ్ని కోల్పోయిన అబ్రహం ఆదరణ కొరకు. తీవ్ర దగ్గుతో బాధపడుతున్న సిగ్లీ బాయి స్వస్థతకై. పక్షవాతంతో బాధపడుతున్న దేవ్ కొత్తా స్వస్థతకై. మన సంఘాల్లో ఉన్న విశ్వాసులందరికీ దేవుడు తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు.

## మే 29
శుక్రవారం

### Happy Birthday
శ్రీమతి షెకెనా కృపా రక్షణ బర్రె, ఎస్. ఇమ్మానుయేల్

# కర్ణాటక

## సీపూర్

### మీనుగ ఆదెప్ప & రాంపురం పెద్దక్క

స్తుతి: క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. పరిచర్యా సంబంధిత కార్యక్రమాలన్నీ సజావుగా కొనసాగుతున్నాయి. గత కాలమంతా దేవుడు మన మిషనరీలను, సువార్తికులను కాపాడుతూ వచ్చినందుకు. పైనహాళ్లి, కర్నామంగళం గ్రామాలలో కొత్తగా ఆరాధనా బృందాలను ప్రారంభించుటలో దైవ కృపను బట్టి.

ప్రార్థన: కిడ్నీ సమస్య నుండి బబ్లు మరియు పార్వతమ్మ లకు; మానసిక రుగ్మత నుండి వెంకటప్ప కు స్వస్థతలు కలుగుటకు. విషాలాక్షి సుఖప్రసవానికై. దేవుడు- అశ్విని-పురుషోత్తం కుటుంబాన్ని బిడ్డతో ఆశీర్వదించుటకు. దేవుడు అఖిలేష్ కు తగిన జీవిత భాగస్వామిని అనుగ్రహించుటకు. నాగినిపల్లి ప్రాంత మన పరిచర్య విస్తరణలో భాగంగా కొత్తగా ఏర్పడిన పరిచయాల ద్వారా కొత్త ఆరాధన బృందాన్ని ప్రారంభించగలుగుటకు.

# ఆంధ్రప్రదేశ్

## నల్లమడ

### దినేష్ & మేరీ ముర్ము

స్తుతి: కోటాలపల్లి, తండా, సామ కత్తపల్లి లలో ప్రభావపూర్వక సువార్త పరిచర్య జరిగింది. దేవుని కృపతో మానసిక రుగ్మతలతో ఇల్లు విడిచి వెళ్లిన వనిత క్షేమంగా కుటుంబ సభ్యులను చేరింది. గోపి పల్లి చర్చి విశ్వాసులు, ప్రతీ బుధవారం ఒక్కొక్కరి ఇంటి వద్ద ఆరాధన ప్రార్థనలను నిర్వహించుకుంటున్నారు.

ప్రార్థన: అప్పుల బాధ నుండి- శివమ్మ, శ్రీరామ్, తిమ్మక్క, ఎస్తేరు, జోసఫ్ కుటుంబాల విడుదలకై. సాంఘిక కట్టుబాట్ల వలన క్రీస్తును బహిరంగంగా అంగీకరించలేకపోతున్న కొత్త విశ్వాసులకు దేవుడు ధైర్యాన్ని అనుగ్రహించుటకు. బలహీన చేతులు కలిగి ఉన్న సరోజ స్వస్థతకై. కావేరి పల్లి, రేతపల్లి, ధోనీకొత్త గ్రామాలలో కొత్త ప్రార్థన బృందాలు స్థాపించగలుగుటకు.

మే
30
శనివారం

## Happy Birthday

శ్రీమతి మెర్లిన్ జనెత్ ఫ్రాంక్లిన్, ఎం. రూబెన్ రవి, ఎస్. ఇశ్రాయేల్ నతానియేల్ ఎడ్వర్డ్, శ్రీమతి గ్లాడి బ్యూలా శామ్యుల్ జెబకుమార్, ఎం.పి. వచన్, శ్రీమతి ఉషా యేసుబాబు, శ్రీమతి అంజలి దేవి బంటుమిల్లి అగ్గిబడ

## దామాలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞాన శేఖరి

స్తుతి: పాతూరు చర్చి మరమ్మత్తు పనులు చక్కగా జరుగుతున్నాయి. కేరేన హేమ కు క్రమం తప్పకుండా జరుగుతున్న గర్భస్రావాల నుండి పూర్తి స్వస్థత కలిగి ఇప్పుడామె గర్భవతిగా ఉన్నందుకు. హృద్రోగ సమస్యతో బాధపడుతున్న మేరీ రమణమ్మకు శస్త్ర చికిత్స అవసరంలేని అద్భుత స్వస్థతను బట్టి. ప్రార్థన ద్వారా కీళ్ల వాపు నొప్పుల నుండి ఏంజెల్ అశ్విని తండ్రికి కి దైవ స్వస్థతను బట్టి. ప్రార్థన ద్వారా విడిపోయిన కురుబయ్య, సుహాస్ ల కుటుంబాలు ఐక్యమయ్యాయి.

ప్రార్థన: దృష్టి మాన్యంతో బాధపడుతున్న అరుణ్ బాబు అనే మన యవ్వన విశ్వాసికి తగిన జీవిత భాగస్వామి లభించుటకు. రెండు కిడ్నీలూ విఫల మైన విక్టర్ వీరాస్వామి గారికి అద్భుత స్వస్థత కలుగుటకు. వెన్నెముక సమస్యతో బాధపడుతున్న చిలుకమ్మ అనే వృద్ధురాలి స్వస్థత కొరకు. క్రీస్తును అంగీకరించిన వారందరూ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు, కొత్త విశ్వాసులందరూ విశ్వాసంలో వేళ్లూనుటకు. దేవుడు- జాషువ, రంగరాజు సత్య లకు బిడ్డల ను అనుగ్రహించుటకు, తద్వారా కొత్తపెట్టాయ్ ప్రాంతంలో చర్చిని నిర్మించడానికి వారు తీసుకున్న నిబద్ధత నెరవేరుటకు.

## శాంతిపురం

### బాలాజీ నేతలం &జగదీశ్వరి

స్తుతి: కొత్తగా ఆరాధనకు హాజరవుతున్న ఐదుగురును బట్టి. కొండ తిమ్మనపల్లి, కొత్తూరు, ఓడుమాది, శాంతిపురం లలో ఒకరోజు ఉపవాస ప్రార్థనలు నిర్వహించుటలో దైవ కృపను బట్టి. విశ్వాసంలో జారిపోయిన ఐదుగురు తిరిగి క్రీస్తు చెంతకు చేరారు. పిల్లలకై నిర్వహించబడుతున్న తరగతులన్నీ ఎటువంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతున్నాయి.

ప్రార్థన: మల్లూరు, సంతూరు లలో కొత్త ఆరాధనా బృందాలు ఆరంభించగలుగుటకు. విశ్వాసంలో పడిపోయిన వారందరి పునరుజ్జీవం కొరకు. ఛాతి నొప్పితో బాధపడుతున్న మణి స్వస్థతకై. సురేష్ దేవరాజు మునుస్వామి ఆది రక్షణార్థం. పక్షవాతంతో బాధపడుతున్న- మోహన్, చలపతి, వెంకటమ్మ, లక్ష్మమ్మ, వెంకట్రాం స్వస్థతలకై. షుగరు వ్యాధితో బాధపడుతున్న జనని, తేజీ ల స్వస్థతలకై. సింగసముద్రంలో ఆగిపోయిన ఆరాధన తిరిగి ప్రారంభించబడుటకు, అందుకు శ్రీను కుటుంబ సహకారం అందించుటకు.

మే
31
ఆదివారం

## Happy Birthday

టి. విజయన్, డి. అరుల్ అసిర్,
శ్రీమతి సంతని బర్ధన్ మనోజ్ కుమార్ పాణి,
శ్రీమతి స్వాతి శర్మ జగ్మోహన్ సింగ్

# తమిళనాడు

## నాయకత్వ శిక్షణా కేంద్రం- పెరియామల్లై

### బాబు రాజ్ & మాబెల్

స్తుతి: స్త్రీల ప్రార్థనా కూడిక మరియు మూడు రోజుల ఉపవాస కుడికలు ఆశీర్వాదకరమయ్యాయి. పెట్టకుగిలాలం చర్చి మరమ్మత్తుల పనులు చక్కగా కొనసాగుతున్నాయి. కలికత్తం, పూల క్కోల్లై, కనికరపురం, సీతాపురం చుక్కలపేడు లలో నిర్వహించబడుతున్న చిన్నారుల కూడికలు ఆశీర్వాదకరమవుతున్నాయి.

ప్రార్థన: పెట్టకుగిలాలం చర్చి మరమ్మత్తు పనులు త్వరగా పూర్తవుటకు. పక్షవాతం నుండి మురుగన్ స్వస్థతకై. విశ్వాసుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలు తొలగిపోవుటకు, వారందరూ కలిసి క్రీస్తులో ఎదుగుటకు. నాయకత్వ శిక్షణా కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తుల పనులు త్వరగా పూర్తవుటకు.

## చాంద్రపెట్టి

### అర్చన ఎం

స్తుతి: రెండు సంవత్సరాలుగా దురాత్మబారిన పడి బాధపడుతున్న అందెవాని పల్లి గ్రామ మునిరత్నంకు దైవిక విడుదలను బట్టి. అనేక ప్రార్థనలు, దైవ కృప ఫలితంగా సుమన్ కు మంచి ఉద్యోగం లభించింది. రక్త వాంతులతో బాధపడుతున్న పెరుమాళ్ కు అద్భుత దైవ స్వస్థతను బట్టి. దైవ కృపతో ఇల్లు నిర్మించుకోగలిగిన మురళి, తంగరాజన్ లు విశ్వాస్యతకు అద్భుత సాక్ష్యాలుగా నిలిచారు.

ప్రార్థన: ఆర్తి, బాగమ్మళ్, మునిరత్తిన మరియు ఆమె భర్త మునిరాజులు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచగలుగుటకు. శివకుమార్ మరియు అతని కుటుంబ సభ్యులందరూ క్రీస్తు ప్రేమను తెలుసుకొనుటకు. జెబరాజ్, రాజ్ కుమార్, భాస్కరన్, మెర్విన్ లకు దేవుడు బిడ్డలను అనుగ్రహించుటకు. మదకల్, అరుళాలం, శివనపల్లి గ్రామాల పరిచర్యకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ అణచివేయబడుటకు

## శూలగిరి

### కరుణాకరన్ & ఎలిజబెత్

స్తుతి: గత దినాలలో 18 కుటుంబాలను కలిసి బైబిల్ తరగతులు నిర్వహించుటలో దేవుని కృపన బట్టి. ప్రణాళికరించిన కార్యక్రమాలన్నీ సజావుగా కొనసాగాయి. విరిగిన కాలితో బాధపడిన మారి ముత్తు ప్రార్థన ద్వారా కోలుకొని ఆరాధనకు హాజరవుతున్నాడు.

ప్రార్థన: మన విశ్వాసులైన డేవిడ్, ఆశీష్ లకు దేవుడు తగిన జీవిత భాగస్వాములను అనుగ్రహించుటకు. పరిస్థితుల ప్రభావంగా ఉద్యోగాన్ని కోల్పోయిన బాబు దినకరన్ కు దేవుడు మంచి ఉద్యోగాన్ని ఇచ్చుటకు. విశ్వాసంలో జారి పోయిన గణేష్ కొరకు. మద్యపాన బానిసత్వం నుండి- రాజప్ప, సుబ్రహ్మణియం, తిమ్మరాజు, రంగస్వామి విడుదల కొరకు. దేవుడు మన విశ్వాసులందరి కుటుంబాలలో శాంతి సమాధానాలు స్థాపించుటకు. లింగ మార్పిడి కై ఇల్లు వదిలి వెళ్ళిన మన విశ్వాసి మరియమ్మ మనవడి కై.

# 418 మిషనరీ ఆల్బం



## యస్. దిహే- చరణి కుటుంబం

సహో. దిహే గారు, 1985 మార్చి 1వ తారీఖున క్రైస్తవ కుటుంబంలో పుట్టి, పెద్దవారయ్యారు. విశ్వాసం, ఆత్మీయత వంటి అనేక విషయాలలో ఆయనపై వారి అమ్మమ్మ గారి ప్రభావం ఎంతో ఉంది. అయితే యవ్వన ప్రాయంలో ప్రవేశించే నాటికి ఆయనపై ప్రాపంచిక ఆకర్షణల ప్రభావం ఎంతో పడింది, దానితో ఆయన శాంతి సమాధానాలు కోల్పోయారు. 1998 ఫిబ్రవరి 20వ తారీఖున నిర్వహించబడిన మావో బాప్టిస్ట్ సంఘ క్రూసేడుల వారి ప్రార్థనా కూడికల కారణంగా ఆయన తిరిగి తన ప్రార్థనా జీవితాన్ని స్థిరంగా కొనసాగించగలిగారు.

2002లో ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన, బేతేల్ బైబిల్ ఇన్స్టిట్యూట్‌లో చేరి, బైబిల్ శిక్షణా విద్యను అభ్యసించడం ప్రారంభించారు. ఆ సమయంలో యేహెజ్కేలు 22:30 వచనం ఆయన పై ఎంతో ప్రభావాన్ని చూపింది. తద్వారా ఆయన భారతదేశంలో సువార్త అందని భారతీయులకు సువార్త అందించేందుకు తన సంపూర్ణ జీవితాన్ని ప్రభువు పరిచర్య కు సమర్పించుకున్నారు.

ఆ తర్వాత ఆయన ఇండియా బైబిల్ కాలేజ్ అండ్ సెమినరీలో ఎం.డివ్ విద్యలో 2008 జనవరి 10వ తారీఖున పట్టా అందుకున్నారు. జూన్ నెలలో ఆయన మిషనరీగా తన జీవితాన్ని ప్రారంభించారు. మిషనరీ శిక్షణా కేంద్రంలో ఒక సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్న ఆయన, రెండు సంవత్సరాలు పాటు మన కేంద్ర కార్యాలయంలోని ఆర్థిక విభాగంలో పరిచర్య చేశారు.

తదనంతరం, 2012 సంవత్సరంలో పశ్చిమ బెంగాల్ మరియు జార్ఖండ్ రాష్ట్రాలలో నివసించే మాల్టో ప్రజల పరిచర్యకై ఆయన్ను పంపడం జరిగింది. అక్కడ, సంసి మిషను ఫీల్డ్ ఏర్పాటులో ఆయనెంతో కీలక పాత్ర పోషించారు.

సహో. దిహే గారు, సహోదరి చరణి ని 2013 మే 17 తారీఖున వివాహం చేసుకున్నారు. దంపతులుగా వీరిద్దరూ పశ్చిమ బెంగాల్‌లో ఎంతో విశ్వసనీయ పరిచర్య చేశారు.

సహోదరి చరణి క్రైస్తవ వాతావరణంలో పెరిగి పెద్దవారై, చిన్ననాటి నుండే సండే స్కూలు, అన్ని సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండేది. సంఘానికి హాజరవ్వటం, పాటలు పాడటం, ప్రార్థించడం, పలు కార్యక్రమాలలో పాల్గొనడం క్రైస్తవ జీవితానికి సరిపోతాయని భావిస్తూ ఉండే ఆమె, వ్యక్తిగత రక్షణ అనుభవం కలిగి ఉండేవారు కాదు. ఆమె హాజరయ్యే స్థానిక సంఘానికి తరచుగా థియాలజీ (బైబిల్ వేదాంత) విద్యార్థులు తరచుగా సందర్శిస్తూ ఉండే వాళ్లు. వారు అక్కడ ఆదివార ఆరాధనలో పాల్గొంటూ, సువార్తను ప్రచురిస్తూ, పాటలు పాడుతూ, స్కిట్స్ ప్రదర్శిస్తూ ఉండేవారు. దానితో చరణి బైబిల్ వేదాంత విద్యపై ఆసక్తి పెరిగింది.

డిటిహెచ్ మొదటి సంవత్సరం చదువుతున్న సందర్భంలో, ఆమెకు యేసుక్రీస్తు వారితో వ్యక్తిగత సంబంధం ఏర్పడడంతో, యేసు తన పాపాల కోసమే మృతి చెందారనే గ్రహింపు ఆమెకు కలిగింది. ఈ అనుభవంతో ఆమె తన జీవితాన్ని సంపూర్ణంగా క్రీస్తు పరిచర్యకు సమర్పించుకుంది. ఆ సమయంలో ఆమె తనకు రాబోయే జీవిత భాగస్వామి తన సమాజం, తమ గ్రామం నుండే రావాలని, అతను సైతం తనలాంటి మిషనరీ కావాలని ప్రార్థిస్తూ ఉండేది.

2012 సంవత్సరంలో ఆమెకు సహో. దిహే నుండి వివాహ ప్రతిపాదన రావడంతో ఆమె సైతం ఎఫ్ఎంపిబిలో చేరింది. మిషనరీ శిక్షణ అనంతరం, వీరిద్దరి వివాహం 2013లో జరిగింది. కుటుంబంగా వీరు పశ్చిమ బెంగాల్‌లోని పకువాహత్ లో మిషనరీ పరిచర్య చేశారు. దేవుడు ఈ దంపతులను అజ్జీపియో అనే కుమారునితో ఆశీర్వదించగా ఇప్పుడు అతను ఎల్‌కెజి చదువుతున్నాడు.

ప్రభువు పరిచర్య చేస్తూ విశ్వాసంతో ముందుకు కొనసాగుతున్న ఈ మిషనరీ కుటుంబానికై ప్రార్థించడాన్ని కొనసాగిద్దాం

friends missionary prayer band

Whom shall I send? Who will go for us?

ARE YOU WILLING TO INVEST YOUR YOUTHFUL DAYS FOR CHRIST?

**Come & join the family of FMPB**



# MISSIONARIES WANTED

A time to explore God's call!

**Eligibility Criteria:**

- Have you completed higher secondary (+2) or are you a graduate?
- Are you a bachelor or spinster who has completed 18 years of age and are below 30 years?
- Are you a married person aged 35 years or below?




*If yes, you are eligible!* **The opportunity before you:**

- Pioneer missionary
- Church Planter
- Medical Missionary
- Bible Translator
- Missionary Teacher
- Media Missionary

**Friends Missionary Prayer Band (FMPB)**
*Human Resource Department (HRD)*
29, High School Road, Ambattur, Chennai - 53
Email: hrd@fmpb.org / www.fmpb.co.in
044 2657 0404 / 2657 4343


***Published by:*** Vijay Prasanna Isaac on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: Vijay Prasanna Isaac***